స్వాతంత్ర్య సమరానికి ఆక్షరాయుధాలు అందించిన ఆంగ్రేజీ దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం
• • •

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ గురువారం 23-11-89 సంపుటం:76 సంచిక:232 పుటలు:8 వెల:రు.1.30పైసలు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

'దేశా'నికి ఓటు వేయని ఎన్టీఆర్

హైదరాబాద్, నవంబరు 22: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ రామారావు నేడు జరిగిన పోలింగ్‌లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదు. ఇది వాస్తవం. అబిడ్స్ దగ్గరలోని అల్లావుద్దీన్ టెక్నికల్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో శ్రీ రామారావు ఉదయం 6 గంటలకు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎంతో ఉల్లాసంగా హుషారుగా పోలింగ్ కేంద్రంలోకి అడుగుపెట్టిన శ్రీ రామారావు, ఆ తర్వాత పత్రికల ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీస్తుండగా బ్యాలెట్ బాక్సులో తన ఓట్లను వేశారు. అటు లోక్‌సభకు గానీ, ఇటు శాసనసభకుగానీ ఆయన తె.దే. పార్టీకి వోటు వేయలేదు. ఇదే విధంగా రాజ్యసభ సభ్యుడు, తె.దే. పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ పి. ఉపేంద్ర సైతం తె.దే. పార్టీకి వోటు వేయలేదు. అయితే శ్రీ చంద్రబాబునాయుడు శాసనసభకు ఓటు వేసినప్పటికీ లోక్‌సభకు మాత్రం తె.దే. పార్టీకి ఓటు వేయలేదు. వీరంతా కాంగ్రెస్‌కే ఓటు వేశారా అని మాత్రం అర్థంకావడంలేదు. అసలు సంగతేమంటే శ్రీ రామారావు మహారాష్ట్ర గంజ్ నియోజకవర్గం వోటరు. ఓట్ల సర్దుబాటు వ్యవహారంలో వి.జె.పి.కి ఆ నియోజకవర్గం కేటాయించారు. కనుక శ్రీ ఎన్. టి.ఆర్. శ్రీ బండారు దత్తాత్రేయకు ఓటు వేశారు. అదేవిధంగా మహారాజ్‌గంజ్ నియోజకవర్గం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఆ స్థానాన్ని మిత్రపక్షమైన జనతాదళ్‌కు కేటాయించటం వల్ల శ్రీ ఎన్.టి.ఆర్. శ్రీ బాబులీ రెడ్డికి వేశారు. అంటే... మరేమీ కాదు, ఇదేవిధంగా శ్రీ ఉపేంద్ర జనతాదళ్ అభ్యర్థులు శ్రీ బాబులీ రెడ్డి, శ్రీ నాయని నరసింహారెడ్డింకు, శ్రీ చంద్రబాబు శ్రీ బాబులీ రెడ్డికి, ఖైరతాబాద్‌లో తె.దే. అభ్యర్థి శ్రీ నారాయణస్వామికి ఓటువేశారు.

విజయవాడలో 18-21 వయస్సులు, ముస్లిం మహిళలు, క్రైస్తవ సోదరీమణులు ఓటుహక్కు వినియోగించుకొన్నారు

దేశంలోనే పార్లమెంట్ ప్రథమస్థానం

దేశంలో భారీ పోలింగ్

కొట్లాటల్లో 18 మందిమృతి

న్యూఢిల్లీ, నవంబరు 22: దేశంలోని 15 రాష్ట్రాలలోను దౌర్జన్య సంఘటల మధ్య నేడు పోలింగ్ జరిగింది. నేటి మధ్యాహ్నం వరకు 30 శాతం ఓట్లు పోలైనట్లు సమాచారం చేరింది.

వివిధ ప్రాంతాల్లో జరిగిన కొట్లాటల్లో 18 మంది మరణించారు. పెద్ద సంఖ్యలో గాయపడినవారున్నారు. ఆంధ్రప్రదేశ్, హర్యానా, త్రిపుర, ఉత్తరప్రదేశ్‌లలో పోలింగ్ భారీయెత్తున జరిగింది. హింసాత్మక సంఘటనలు కూడా పెద్దయెత్తునే జరిగాయి.

హర్యానాలో నలుగురు, త్రిపురలో ముగ్గురు, ఆంధ్రలో 9 మంది, యు.పి.లో ఇద్దరు మరణించారు.

ఆంధ్రప్రదేశ్, హర్యానాలలో అనేక చోట్ల పోలింగ్ నిలిపివేయబడింది.

15 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలలో నేడు పోలింగ్ జరిగింది. మొత్తంమీద దాదాపు అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు వార్తలందాయి. హర్యానా, ఆంధ్రప్రదేశ్, త్రిపురలలో చెదురుమదురు సంఘటనలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్, గోవా, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో మొత్తం 588 అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా లోక్‌సభ ఎన్నికలతోపాటు పోలింగ్ జరిగింది.

పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. ప్రొద్దెక్కే కొద్దీ పోలింగ్ పుంజుకుంది.

భివానీ లోక్‌సభ నియోజకవర్గంలోని ఆదంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిలిపివేయటం జరిగింది.

ఈశాన్య ప్రాంతంలో ఉదయం 7గంటలకు తక్కిన చోట్ల 8గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

రాజధానిలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తమ నివాసానికి సమీపంలోని పోలింగ్ కేంద్రంలో మొట్టమొదటగా వోటు వేశారు.

లోక్‌సభకు, అసెంబ్లీకి పార్టీరహితంగా పోలింగ్ జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లో పోలింగ్ కేంద్రాలు తెరచి తెరవగానే చాలా మంది వోట్లు వేయడానికి వచ్చారు.

ఇతర ఉత్తరాది రాష్ట్రాలలోను, త్రిపురలోని పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది.

దేశంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు జరిగాయి. నేడు బుధవారం 2010 ఆక్షల మంది తమ వోటు హక్కును వినియోగించుకుంటారని భావించబడుతోంది.

బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు పెద్దగా అల్లర్లు జరిగిన వార్తలేమీ అందలేదు. అయితే రాజ్‌కోట్ సమీపంలో ఒక ఎన్నికల సభలో కత్తిపోట్లకు గురైన గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వల్లభభాయ్‌పటేల్ ఇవాళ ఉదయం అస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో చనిపోయారు.

శ్రీ పటేల్ సభలో ప్రసంగించిన తరువాత తన కారులోకి ఎక్కుతూ వుండగా ఒక మనిషి ఆయనను పొడిచారు.

భివానీలో మంగళవారం రాత్రి కాంగ్రెసు (ఐ) కార్యకర్తను ఎవరో కాల్చి చంపారు. అక్కడ మాజీ కేంద్ర మంత్రి శ్రీ బన్సీలాల్ హర్యానా మంత్రి శ్రీ దరమ్‌వీర్‌పై పోటీ చేస్తున్నారు. శ్రీ బన్సీలాల్, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బి. డి. గుప్త ఇళ్ల దగ్గర ఈ కాల్పుల సంఘటన జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో 42 లోక్‌సభ, 294 అసెంబ్లీ సీట్లకు పోలింగ్ జరిగింది. రాష్ట్ర రాజధానిలో కొన్ని పోలింగ్ కేంద్రాల ముందు వోటర్లు బారులు తీరి నిల్చున్నారు.

దేశమంతటా దాదాపు 6 ఆక్షల పోలింగ్ కేంద్రాల నిర్వహణకు 37 ఆక్షల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని నియమించారు.

హానాజీ (గోవా)లో పోలింగ్ కేంద్రాలు తెరవకముందే వాటి ముందు వోటర్లు బారులు తీరి నిల్చున్నారు.

రాజధాని పానాజీలోను, దాని పొరుగున వున్న ఐదు నియోజకవర్గాలలోను పోలింగ్ ప్రారంభమైన మొదటి కొద్ది గంటలలోనే దాదాపు 15-20 శాతం వోట్లు పోలయ్యాయి. కొన్ని పోలింగ్ కేంద్రాలకు స్వంత

(మిగతా 2వ పేజీలో)

రాజ్‌మోహన్ గాంధీ ధర్నా

న్యూఢిల్లీ, నవంబరు 22: తమ నియోజకవర్గంలోని జగదీష్‌పూర్ సెగ్మెంట్‌లో పోలీసులు రిగ్గింగ్ జరిపారని ఆరోపిస్తూ అమేఠీలో దళ్ అభ్యర్థి శ్రీ రాజ్‌మోహన్ ధర్నా చేశారు. బుధవారం ఈ విషయం నేషనల్ ఫ్రంట్ ప్రతినిధి శ్రీ దినేష్ గోస్వామి తెలిపారు. దీనిపై ఫ్రంటు చర్య తీసుకోవాలని కోరుతూ తాను ఎన్నికల సంఘానికి ఈ రోజు ఒక లేఖ రాశానని ఆయన తెలిపారు.

ప్రధాని నియోజకవర్గంలో కార్యనిర్వాహక యంత్రాంగం ఉపేక్ష వలన రిగ్గింగ్ జరిగిందని శ్రీ గోస్వామి తన లేఖలో ఆరోపించారు. ఆలాంటప్పుడు దేశంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా ఎలా జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. శ్రీ రాజ్‌మోహన్‌గాంధీ అక్కడ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేస్తే, ఆయన పట్టించుకోలేదని ఆయన చెప్పారు.

భారతదేశం రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైనదిగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిన పొద్దున లోక్‌సభ పోలింగ్ చెదురుమదురు హింసాయుత ఘటనల మధ్య లాంఛనంగా జరిగినట్లు వివిధ ప్రాంతాల నుండి అందిన వార్తలు తెలియచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి చాలా పెద్దయెత్తున జరిగిన హింసాయుత ఘటనలలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా అనేకమంది గాయపడ్డారు.

తొలి ఘట్టంగా జరిగిన లోక్‌సభ నియోజకవర్గాలు, ఆంధ్రప్రదేశ్, గోవా, ఉత్తరప్రదేశ్‌లలోని 568 శాసనసభ నియోజకవర్గాలలో జరిగిన ఈ ఎన్నికలలో స్త్రీలు, యువకులు చాలా పెద్ద సంఖ్యలో జిల్లాపొడవునా పలు ప్రదేశాలలో చెదురుమదురు హింసాయుత ఘటనలలో [illegible] గుజరాత్‌లో వైద్యశాఖ మంత్రి కత్తిపోట్లకు బలయ్యారు. ఈ స్వల్పకాల హింసాయుత ఘటనలలో మొత్తం 13 మంది మరణించారు.

రాష్ట్రంలో ఘర్షణలు:

9 మంది దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22: ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కనివినీ ఎరుగని రీతిలో చెలరేగిన హింసాకాండలో ఈ మధ్యాహ్నం వరకు అందిన సమాచారాన్ని బట్టి 9 మంది మరణించారు. దాదాపు 25 మంది గాయపడ్డారు.

రాయలసీమలోని కర్నూల్, కడప, అనంతపురం, కోస్తాలోని ప్రకాశం జిల్లాలో హింసాకాండ చెప్పుకోదగింది. ప్రత్యర్థి వర్గాలవారు విచ్చలవిడిగా బాంబుల వర్షం కురిపించుకున్నారు.

చనిపోయిన వారిలో ఆరుమంది ప్రత్యర్థి వర్గాల మధ్య జరిగిన ఘర్షణల కారణంగానే మరణించారు. మరికొన్ని చోట్ల ఘర్షణలు ఆపేందుకు పోలీసులు గాలిలోకి కాల్పులు కూడా జరిపారు. రాయదోటలో కొందరు పోలింగ్ అధికారి చేతిని నరికివేశారు. జంటనగరాలలో చెదురుముదురు సంఘటనలు జరిగాయి.

రాయదోటలో కాంగ్రెస్ అభ్యర్థి జరిపిన కాల్పుల్లో ఒకరు, కడప ఎం.పి. సీటుకు పోటీ చేస్తున్న వై.ఎస్. రాజశేఖరరెడ్డి తండ్రి శ్రీ వై.ఎస్. రాజారెడ్డి జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించారు. డా. రాజశేఖర్ రెడ్డి కారు డ్రైవర్‌ను తె.దే. కార్యకర్తలు చంపేసందుకు ప్రతీకారంగా శ్రీ రెడ్డి కాల్పులు జరిపారని పోలీస్ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలిసింది.

వరంగల్ జిల్లా శ్యాంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్త ఒకరు మరణించారు. గుంటూరు జిల్లాలో ముగ్గురు, చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒకరు మరణించారు. కోడూరులో పోలింగ్ ఏజెంట్‌గా వున్న శ్రీ మస్తాన్‌రెడ్డి, జమ్మలమడుగులో కాసు రాయపరెడ్డి అనే వ్యక్తి మరణించారు.

రాజంపేట మండలంలో ఉంగరావిపల్లి, వాయుడు వారిపల్లి, మండపంపల్లి గ్రామాల్లో తె. దే. కాంగ్రెస్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది గాయపడ్డారు. రైల్వే కోడూరు మండలం టి. కమ్మపల్లిలో జరిగిన కాల్పుల్లో తెలుగుదేశం కార్యకర్త వెంకటేశ్వర్ గాయపడ్డారు. నందలూరులో ఒక శ్రీవుపై దాడి చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో ఎరదాయపల్లి పోలీస్ స్టేషన్ మధ్య ఇరుపార్టీలు ఘర్షణకు దిగగా ఘర్షణ నివారించేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. కృష్ణాజిల్లా బందరులో హోరా పోలీసులు కాల్పులు జరిపారు.

తాడిపత్రి నియోజకవర్గంలోని మహిళల పోలింగ్ కేంద్రం వద్ద కొందరు బ్యాలెట్ పత్రాలు దొంచారు. ఎర్రగుంటపల్లెలో ఇరువర్గాలు బాంబులు విసురుకున్నారు.

రాయలచెరువు, చిన్న వందల, వెంకటరెడ్డిపల్లె, నరసాపురం గ్రామాల్లో కూడా చిన్నపాటి అల్లర్లు జరిగినా పరిస్థితి అదుపులో వుంది.

ఇవేకాక వుండగా పోలింగ్ కేంద్రం తమ గ్రామానికి ఆరు కి.మీ. దూరంలో వుండటం వల్ల ఆగ్రహించిన కొండేపల్లి గ్రామంలోని 320 మంది ఓటర్లు పోలింగ్‌ను బహిష్కరించారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో తెలుగుదేశం, కాంగ్రెస్ వర్గాల వరుసగా జరిగిన ఘర్షణల వల్ల కొంతసేపు పోలింగ్

(మిగతా 6వ పేజీలో)

నక్సల్స్‌చే బ్యాలెట్ పెట్టెల అపహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 22: అదిలాబాద్ జిల్లా భానాపూర్ నియోజకవర్గం పరిధిలో పీపుల్స్ వార్ గ్రూపుకు చెందిన నక్సలైట్లు ప్రజలను, అధికారులను బెదిరించి బ్యాలెట్ బాక్సులను ఎత్తుకొని పారిపోయారు.

కొత్తపల్లి గ్రామంలోని ఆరవ నెంబరు పోలింగ్ కేంద్రంలో వోటువేయటానికి వచ్చిన ప్రజలను నక్సలైట్లు "ఓటు వేసారో జాగ్రత్త" అని తుపాకులతో బెదిరించారు. ఆ తర్వాత అధికారులను బెదిరించి, కాల్పులు జరిపి రెండు బ్యాలెట్ బాక్సులు ఎత్తుకుపోయారు.

ఇదిలావుండగా కర్నూల్ జిల్లా పెండికల్‌లో జరిగిన ఘర్షణ కారణంగా సి.పి. ఐ. కార్యకర్తలు బ్యాలెట్ పేపర్‌ను ఎత్తుకుపోవడంతో పోలింగ్ ఆపివేశారు.

గుంటూరుజిల్లాలో ముగ్గురిహత్య

గుంటూరు, నవంబరు 22 (నవవార్త): గుంటూరుజిల్లాలో నేడు పోలింగ్ సందర్భంగా జరిగిన హింసాయుత సంఘటనల్లో ముగ్గురు మరణించారు.

నరసరావుపేట డివిజన్, మరికొన్ని ప్రాంతాల్లో చెదురు మదురు సంఘటనలు జరిగాయి మిగతా జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది.

నరసరావుపేట డివిజన్‌లో పలు అవాంఛనీయ సంఘటనలు జరగడంతో అదనపు పోలీస్ బలగాలు పంపిస్తున్నారు.

మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లాలో 35 నుంచి 50 శాతం వరకు భారీ పోలింగ్ జరిగింది. ఇంకా పోలింగ్ నుమ్మరంగా కొనసాగుతూనే ఉంది.

మధ్యాహ్నంవరకు అందినవార్తలను బట్టి నేటి ఉదయం మూడు హత్యలు జరగ్గా, మరో రెండు ప్రాంతాల్లో గాలిలోకి కాల్పులు జరిపారు. మరికొన్ని ప్రాంతాల్లో పోలింగ్ నిలిపివేయబడింది.

మాజీ హోం మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు ఇంటిపై దాడి జరిగినట్టు తెలిసింది.

చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం తూనాడ గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన కాకు రాయపరెడ్డి ఇంటిలో వుండగానే హత్య చేయబడ్డాడు.

వినుకొండనియోజకవర్గం ఈపూరు మండలం ఒలిచెర్ల గ్రామంలో ఇద్దరు హత్య చేయబడ్డారు. వీరిలో ఒకరు తెలుగుదేశంకు చెందిన కొచ్చెర్ల వెంకటేశ్వరరెడ్డికాగా, మరొక వ్యక్తి పేరు తెలియలేదు. అతను అనుపత్రిలో చనిపోయాడు.

నరసరావుపేటనియోజకవర్గం లింగంగుంట్ల, ఉప్పలపాడులో ఘర్షణ నివారించేందుకు పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు.

లింగంగుంట్లలో రాళ్ళు దెబ్బకు సబ్ ఇన్‌స్పెక్టరు తీవ్రంగా గాయపడ్డాడు.

ఉప్పలపాడులో తెలుగుదేశం ఏజంటును కాంగ్రెస్‌వారు కిడ్నాప్‌చేసి, ఎన్. ఐ. రివాల్వర్‌ను లాక్కోడానికి ప్రయత్నించి ఎన్. ఐ.పై దాడి జరపడంతో ఎన్. ఐ. గాయాలతో అనుపత్రిలో చెర్రుబడ్డారు.

గుడిమెళ్ళ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు బాలెట్ పత్రాలను దించి వేశారు.

వేమూరునియోజకవర్గంలో గోవాడ గ్రామంలో కాంగ్రెస్ ఏజంటును తెలుగుదేశంవారు పోలింగ్ బూత్‌లోకి రాకుండా అడ్డుకొనడంతో దానికి ప్రతీకారంగా ఇంటూరు గ్రామంలో కాంగ్రెస్ వారు తెలుగుదేశం ఏజంట్లను పోలింగ్ బూత్‌లలోకి రానివ్వలేదు.

గుంటూరు అరండల్‌పేట నాల్గవ లైనులో నేటి ఉదయం ఒక వర్గం వారు కారుతో వచ్చి సోడాలు విసరడంతో

(మిగతా 6వ పేజీలో)

రద్దు కాకుండానే కొత్త లోక్‌సభ ఏర్పడవచ్చు

న్యూఢిల్లీ, నవంబరు 22: ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయకుండానే చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా తొమ్మిదవ లోక్‌సభను ఏర్పాటు చేయవచ్చని బుధవారం ఎన్నికల సంఘం పేర్కొంది.

అయితే ఇలా ఇంతకుముందెప్పుడు జరగలేదు. ఉదాహరణకు 1984 లో రద్దు చేసి ముందు ఎన్నికలు నిర్వహించి తర్వాత ఎనిమిదవ లోక్‌సభను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ ఎన్నికల కమిషనరు శ్రీ ఆర్.వి. భల్లా చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సాధారణ ఎన్నికలు డిసెంబరు 4 లోపల పూర్తవ్వాలి. ప్రస్తుత లోక్‌సభ కాలం 1990 జనవరి 14వరకు ఉంది.

మంత్రివర్గం సలహామేరకు రాష్ట్రపతి ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి.

కొత్తసభ ఏర్పాటు చేయడానికి అన్ని స్థానాలు పరిశీలనకోసం ఎన్నికల సంఘం వేచి వుండనక్కరలేదు. దీనిని ఎన్నికల తొలి ఘట్టం తర్వాతనైనా చేయవచ్చునని ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత సభలో ఉన్న సభ్యులు తమ పదవీకాలం పూర్తి కాగానే సెన్సస్‌కు అర్హులని ఆ వర్గాలు చెప్పాయి.

రాష్ట్రమంతటా ముమ్మరంగా పోలింగ్

హైదరాబాద్, నవంబరు 22: రాష్ట్రంలోని 293 శాసనసభ, 42 లోక్‌సభ నియోజక వర్గాలలో పోలింగ్ ఒక మాదిరినుండి ముమ్మరంగా జరిగినట్లు ప్రాథమిక సమాచారం తెలియచేస్తున్నది.

మొత్తం 4.2 కోట్ల మంది ఓటర్లలో మొదటి మూడు గంటలలో 20 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కడపజిల్లా రాయచోటి శాసనసభ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిని నిన్నరాత్రి హత్య చేసినందున పోలింగ్‌ను వాయిదా వేశారు. ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు శ్రీ యం. నాగిరెడ్డి తోసహా మొత్తం 12 మంది రంగంలో వున్నారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ఉదయంనుండే పోలింగ్ ముమ్మరంగా ప్రారంభమయింది. పోలింగ్ ప్రారంభానికి ముందునుండే పెద్దసంఖ్యలో స్త్రీలు, పురుషులు వరుసలలో నిలుచొని వున్నారు.

చాంద్రాయణగుట్టనియోజకవర్గంలో భాగమైన వార్మినార్‌వద్దగల పోలింగ్ కేంద్రంలో మూడు గంటలకే 50 శాతం ఓట్లు పోలయినట్లు ప్రిసైడింగ్ అధికారి తెలియచేశారు.

ఉత్సాహంగా ఎస్తున్న ఓటర్లను అదుపు చేసేందుకు కొంతసేపు పోలింగ్‌ను నిలుపు చేశారు. పోలింగ్ కేంద్రం తలుపులు వేశారు. మలక్‌పేట, మహాత్మాపూరా నియోజక వర్గాలలో చాలా చోట్ల పోలింగ్ ముమ్మరంగా జరిగింది. ఈ నియోజక వర్గాలలో మొదటి మూడు గంటలలోనే 35 శాతం పోలింగ్ జరిగింది. ఈ నియోజకవర్గాలలో స్త్రీలు, పురుషులు గణనీయ సంఖ్యలో పోలింగ్‌కు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి ఓటు

ఈరోజు ఉదయమే ఓటు వేసిన వారిలో ముఖ్యమంత్రి, నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ యన్. టి. రామారావు వున్నారు. నగరంలోని లొయోలాకుంట నియోజకవర్గంలో ఆయన ఓటు వేశారు.

కాగా రాజమండ్రిలో మినహా తూర్పుగోదావరి జిల్లాలోని ఇతర కేంద్రాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనట్లు కాకినాడ నుండి అందిన సమాచారం తెలియచేస్తున్నది. శంఖవరం మండలంలోని పి. మల్లవరం, పేలంగి గ్రామ ప్రజలు నక్సలైట్ల పిలుపు మేరకు పోలింగ్‌ను బహిష్కరించారు. నెల్లంగి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు ఓటు వేశారు.

అనపర్తి శాసనసభ నియోజకవర్గంలోని కుత్తులూరు గ్రామంలో రెండు పార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగడంతో కొంతసేపు పోలింగ్‌ను నిలుపు చేశారు.

ఉత్తరాంధ్రలో

విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలోని 25 శాసన సభ, నాలుగు లోక్‌సభ

(మిగతా 6వ పేజీలో)

నెల్లూరు జిల్లాలో దౌర్జన్య సంఘటనలు

నెల్లూరు, నవంబరు 22 (నవవార్త): సర్వేపల్లి నియోజకవర్గంలోని ఇరుమేనిపల్లి, కావలి నియోజకవర్గంలోని అనమడుగు, సర్వాయపాలెం, ఆత్మకూరు నియోజకవర్గంలోని వాసిలి, వెంకటగిరి నియోజకవర్గంలోని మోవూర్ గ్రామంలో వివాదాస్పద పరిస్థితి ఏర్పడటంలో పోలింగ్‌ను కొంతసేపు నిలిపివేశారు. తర్వాత తిరిగి పోలింగ్ జరిపారు.

కావలి నియోజకవర్గంలోని మద్దుపాడులో 3.45 గంటల సమయంలో బ్యాలెట్ పెట్టెను ఎత్తుకుపోయారు. తెలుగుదేశం వారు బాంబులు వేస్తామని బెదిరించి ఎత్తుకుపోయారని తెలిసింది. 24న తిరిగి పోలింగ్ జరుగుతుంది.

ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరులో ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. తామంతా హైదరాబాద్ వారిమని చెప్పారని, కానీ కడపకు చెందిన వారై ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో విలకమర్రి గ్రామంలో బ్యాలెట్ పెట్టెలను చెరువులో పడవేశారు. ఓ.జె.పి. వారు

(మిగతా 2వ పేజీలో)

లోక్‌సభను తక్షణం రద్దుచేయండి

న్యూఢిల్లీ, నవంబరి 22: తక్షణం 8వ లోక్‌సభను రద్దు చెయువలసిందిగా జాతీయ ప్రంటు, భారతీయ జనతా పార్టీ రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్‌కు మంగళవారం నాడు విజ్ఞప్తి చేసారు.

బుధవారంనాడు 9వ లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ ప్రారంభమవుతుండగా ప్రస్తుత లోక్‌సభ ఎందుకు కొనసాగాలో కారణం కనపించటల్లేదని ప్రంటు ప్రతినిధి శ్రీ దినేష్‌గోస్వామి, బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వాని వేరు వేరు పత్రికా గోష్ఠులలో అన్నారు.

నవంబరు 26న ఎన్నికల ఫలితాలు వెలువడటం ప్రారంభించడానికి ముందుగానే లోక్‌సభను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి తాము లేఖ వ్రాస్తున్నామని వారన్నారు. గత సభ రద్దు కాకుండా 1952,1957లలో రెండుసార్లు మాత్రమే ఎన్నికలు జరిగాయని, అయితే 1985లో ఫిరాయింపు వ్యతిరేకచట్టం ఆమోదించిన దృష్ట్యా ప్రస్తుత పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నదని శ్రీ అద్వాని అన్నారు.

సాధారణంగా రాష్ట్రపతికి మంత్రివర్గం సలహా ఇస్తుండాలని, కానీ తన ఉద్దేశ్యంలో కాంగ్రెస్ (ఐ) తిరిగి అధికారంలోకి రాకపోతున్నందున తనకి సలహా ఇవ్వటానికి రాష్ట్రపతి 'మైనారిటీ ప్రభుత్వం' కోసం వేచి ఉండనక్కర్లేదని శ్రీ అద్వాని పేర్కొన్నారు. పైగా సభను రద్దు చేయడానికి రాజ్యాంగంలోని 85వ అధికరణంతో పాటు 83వ అధికరణం క్రింద రాష్ట్రపతి తన అధికారాన్ని ఉపయోగించాలని ఆయన అన్నారు.

ఎన్నికల తరువాత పాలకపార్టీ అభ్యర్థుల కొనుగోళ్ళకు పాల్పడుతుందన్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజల తీర్పును తారుమారు చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రపతికి ఉన్నదని అని ఆయన అన్నారు.

రాజ్యాంగం ప్రకారం ఓటమి పొందిన ప్రధాన మంత్రిప్రజాతీర్పును కోల్పోయిన మరుక్షణం రాజీనామా సమర్పించాలని శ్రీ గోస్వామి చెప్పారు.

ఆళ్లగడ్డలో బాంబుదాడి

(ఆంధ్రపత్రిక రాజకీయప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22

కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బుధవారం పోలింగ్ సందర్భంగా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వ్యక్తులు బాంబులు విసురుకోగా తాత్కాలికంగా పోలింగ్‌ను నిలిపివేశారు. ఇక్కడ ప్రశాంత వాతావరణం నెలకొన్న తర్వాత పోలింగ్ మొదలవుతుందని పోలీస్ వర్గాలు తెలిపాయి.

ఇంకా జిల్లాలో చెదురుమదురు సంఘటనలు జరిగాయి. పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర మండలానికి చెందిన పెండేకల్ ఆర్. ఎన్. గ్రామంలో సి. పి. ఐ. కార్యకర్తలు 600 బ్యాలెట్ పత్రాలు ఎత్తుకు పోయారు. వర్నిచర్‌ను కూడా వాళ్లు ధ్వంసం చేశారు. టి. డి. పి. అభ్యర్థికి మద్దతుగా వీరు ప్రచారంలో పాల్గొన్నారు. అదే నియోజకవర్గానికి చెందిన రాంపల్లి గ్రామంలో ఇరుపార్టీలు ఘర్షణకు దిగటంతో పోలింగ్ తాత్కాలికంగా నిలిపివేశారు. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారని ఎన్. పి. శ్రీ వి. దినేష్‌రెడ్డి చెప్పారు. ఈ జిల్లాకు చెందిన ఆలూరు (ఎస్.సి.) నియోజకవర్గానికి చెందిన పాల్‌పార్తిలో కాంగ్రెస్ మద్దతుదారులు రిగ్గింగ్ చేశారని, అక్కడ పోలింగ్ నిలిపివేయాలని టి. డి. పి. వారు ఫిర్యాదు చేయడంతో అక్కడ పోలింగ్ నిలిపివేశారు.

పోలింగ్ ప్రారంభం కాగానే పత్తికొండ నియోజకవర్గంలోని పెదనాంపేట్లు గ్రామంలో ఇరువర్గాలకు ఘర్షణలు ప్రారంభం కాగానే పోలింగ్‌ను కొంతసేపు నిలిపివేశారు.

భద్రాచలంలో 70 శాతం పోలింగ్

భద్రాచలం, నవంబర్ 22 (నవవార్త) : భద్రాచలం అసెంబ్లీ స్థానంలో 70 శాతం పోలింగ్ జరిగింది. వివిధ గ్రామాల్లోను, మారుమూల గిరిజన గ్రామాల్లోను ఎండను కూడా లెక్కచేయకుండా ఓటు చేశారు. మహిళలు, యువకులు ఎక్కువ ఓట చేశారు. 18-21 ఏళ్ల వయసుగల కొత్త ఓటర్లు 90 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జాయింట్ కలెక్టర్ శ్రీ శ్యామ్‌ప్రసాద్ చెప్పారు.

భద్రాచలం పార్లమెంటు స్థానంలోని ఎల్లవరంలో (తూ.గో.జిల్లా) 55 శాతం ఓటర్లు ఓటు చేశారు. గత ఏడాది 45 శాతం ఓట్లు పోలయ్యాయి.

విజయవాడ పశ్చిమంలో బాపయ్య (90) ఏళ్ల వృద్ధుడు ఓటుహక్కు వినియోగించుకొన్నాడు.

18 మంది మృతి.....

(1 వ పేజీ తరువాయి)

వాహనాలలో కుటుంబాలు కుటుంబాలే తరలి వచ్చాయి. పట్టణ ప్రాంతాలలో ఉదయం పూట ఇళ్లలో వంట వనుల కారణంగా మహిళలు అంత ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు రాలేదు. తెలిగాపోలో గొడకుంం వారైన వ్యవసాయకూలీలు ఉదయమే తమ వోట్లు వేశారు. మురికి వాడల వాసులు కూడా ప్రొద్దునే వోటు వేశారు.

అభ్యర్థుల తరపు వలంటీర్లు వోటర్ల ఇళ్ళకు వచ్చి తాము కల్పించిన రవాణా సౌకర్యమును వినియోగించుకోవలసిందిగా కోరడం కనిపించింది.

కేరళ

మొత్తం 20 లోక్‌సభ నియోజకవర్గాలలోను పోలింగ్ మరుకుగా ప్రారంభమైంది. వోటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 40 శాతం వోట్లు పోలైనట్లు తెలిసింది. మొత్తం వోటర్ల సంఖ్య 189 లక్షలు.

త్రివేంద్రంలోను, శివారు ప్రాంతాలలో స్త్రీలు, యువకులు పోలింగ్ కేంద్రాల ముందు పెద్దక్యూలుగా నిల్చున్నారు.

అల్లెప్పీ నియోజకవర్గంలోని కైనాకారిలో రెండు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9-45 గంటల నుండి పోలింగ్ నిలిపివేయబడింది. ఇందుకు కారణం ఎల్.డి.ఎఫ్. కార్యకర్తలు,' యు.డి.ఎఫ్.

(మిగతా 6వ పేజీలో)

విజయవాడ తూర్పులో 90 ఏళ్ల రాజమ్మ ఓటుహక్కు వినియోగించుకొన్నది.

వెంకటగిరి ప్రాంతంలో 55 శాతం పోలింగ్

వెంకటగిరి, నవంబరు 22 (నవవార్త) : వెంకటగిరి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలవరకు 55 శాతం పోలింగ్ జరిగింది.

ఇల్లెందులో 60 శాతం

ఇల్లెందు, నవంబరు 22 (నవవార్త) : ఖమ్మం జిల్లా ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం ఆరు మండలాల్లో ఈ సాయంత్రం నాలుగు గంటల వరకు సుమారు 60 శాతంకి పైగా పోలింగ్ జరిగింది. గ్రామాలలో 70 శాతం పోలింగ్ జరిగింది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో జలగం వర్గానికి చెందిన లక్కినేని సురేంద్ర మురావారు కాంగ్రెస్ (ఐ) అనమ్మతి వర్గం నాయకుడు శ్రీ గోనెల నారాయణ ఇంటిపై ఈ ఉదయం 10 గంటల ప్రాంతంలో బాంబులతో దాడి చేయగా నారాయణ తల్లి కాంతమ్మ (70) కాలికి గాయమవడంతో ఇల్లెందు ఆసుపత్రిలో చేర్చారు. దాడి సమయంలో శ్రీ గోనెల నారాయణ సుజాతనగర్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అంతేకాక 21న రాత్రి నారాయణ వర్గానికి చెందిన ఒక ట్రాక్టర్ డ్రైవర్‌ను సురేంద్ర మురావారు తీవ్రంగా గాయపరిచారు. దాంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తర్వాత పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. కానీ శనివారం రాత్రి సమయంలో గొడవలు జరిగే అవకాశాలున్నాయి.

టేకులపల్లిలో క్రాస్ ఓటింగ్?

టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ ఓటర్లు చాలా మంది క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ఈ మధ్యలో శ్రీ జలగం టేకులపల్లి బహిరంగసభలో ఒక కులం గురించి, శ్రీ గోనెల నారాయణను విమర్శించటంపై అసంతృప్తి ఏర్పడడం వల్ల జరిగినట్లు తెలిసింది.

దుగ్గిరాలలో గ్రంథాలయవారోత్సవాలు

దుగ్గిరాల, నవంబరు 22 (నవవార్త) : ప్రజలను చైతన్యవంతులను చేసి, జ్ఞానం అందించేవి గ్రంథాలయాలే అని డా. కె. ఎల్. ఎల్. కళాశాల లెక్చరర్, జర్నలిస్ట్ శ్రీ జి. సుధాకర్ పేర్కొన్నారు. శ్రీ జంపాల లక్ష్మీనీ డు అధ్యక్షతన జరిగిన గ్రంథాలయ వారోత్సవాల సభలో ఆయన ప్రసంగించారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సిద్ధప్పనాయుడు, విజ్ఞానదాయకమైన దేవాలయాలు గ్రంథాలయాలేనని పేర్కొన్నారు.

ముఖ్య అతిథిగా రిటైర్డ్ సబ్‌జడ్జి శ్రీ జంపాల పార్థసారథి పాల్గొంటూ, ప్రతి గ్రామంలోను గ్రంథాలయాలు నెలకొల్పాలని కోరారు.

తమిళనాడులో ప్రచారం పరిసమాప్తి

మద్రాస్, నవంబరు 22 : తమిళనాడులో శుక్రవారంనాడు జరిగే ఎన్నికలలో ప్రచార ఘట్టం నేటి సాయంత్రంతో ముగిసింది.

గత మూడు వారాలుగా సాగుతున్న ప్రచార కార్యక్రమం రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు పడడం వల్ల మందకొడిగా జరిగింది. జనవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ఉధృతంగా సాగగా ఈ సారి పలు నియోజకవర్గాలలో ప్రచారం మందకొడిగా జరిగింది.

38 లోక్‌సభ స్థానాలకు మొత్తం 455 మంది పోటీ చేస్తున్నారు. పలని నియోజకవర్గంలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి చనిపోవడంవల్ల అక్కడ ఎన్నిక వాయిదా వేశారు.

కాంగ్రెస్ (ఐ), ఏ. ఐ. ఎ. డి. ఎం. కె, డి. ఎం. కె. నాయకత్వంలోని జనతాదళ్, సి. పి. ఐ, సి. పి. ఎం, ఐ. యు. ఎం. ఎల్. (లిబ్) పార్టీలకు చెందిన అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు.

కేంద్ర మంత్రులు శ్రీ పి. చిదంబరం (శివగంగ), శ్రీ ఎం. అరుణాచలం (సెంకసి), శ్రీ ఆర్. ప్రభు (నీలగిరి), ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. రామమూర్తి (కృష్ణగిరి), కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు సభ్యురాలు శ్రీమతి మరగతం చంద్రశేఖర్, లోక్‌సభ డెప్యూటీ స్పీకర్ శ్రీ ఎం. తంబిదురై (కరూర్), సినీనటి వైజయంతిమాల శుక్రవారం నాడు తమ జయాపజయాలను తేల్చుకోనున్నారు.

ధరంపురి నుండి కరూర్ నియోజకవర్గానికి మారిన శ్రీ తంబిదురై మినహా మిగిలిన వారంతా తమ సొంత నియోజకవర్గాలనుండి పోటీ చేస్తున్నారు. 25 మంది అభిమానంలో ఉన్న సభ్యులు ఈ పోటీలో ఉన్నారు. వీరిలో 21 మంది కాంగ్రెస్ (ఐ)కి చెందినవారు కాగా ఒకరు డి. ఎం. కె.కి, మరొకరు ఎ. ఐ. ఎ. డి. ఎం. కె.కి చెందినవారు.

డి. ఎం. కె.కి చెందిన రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. గోపాలస్వామి కూడా పోటీలు ఉన్నారు.

ఐ. యు. ఎం. ఎల్.కు చెందిన శాసన సభ్యుడు శ్రీ ఎం. ఎ. లతీఫ్ వెల్లూరు నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు.

విజయవాడలోముమ్మరంగాపోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 22 : విజయవాడ లోక్‌సభ, శాసనసభ స్థానాల్లో బుధవారం పోలింగ్ ముమ్మరంగా జరిగింది. మధ్యాహ్నం 2 గం.కి. 50 నుంచి 55 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు.

ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరిగిన సమాచారం లేదు.

అన్నిచోట్ల మహిళలు, పురుషులుకూడా ఉదయం ఇంకా పోలింగ్ సమయం ప్రారంభించకముందే పెద్ద సంఖ్యలో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొనడం ప్రారంభించారు.

18 - 21 ఏండ్ల వయస్కులైన యువతి యువకులు మొదటిసారి పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు చేసారు. 18 నుంచి 90 ఏళ్ల వరకు మధ్యగల అన్ని వయస్సులవారు, అనారోగ్యంగా వున్నవారు, వయోవృద్ధులు, అంగవికలురు కూడా తమ ఓటుహక్కు వినియోగించుకొన్నారు.

ఉదయం నుంచే ఓటర్లలో అమితోత్సాహం కానవచ్చింది.

ముఖ్యంగా యువతి యువకులు అన్నిచోట్ల హుషారుగా కన్పించారు.

విజయవాడ రెండు నియోజకవర్గాల్లో, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, మైలవరం ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని మధ్యాహ్నం పోలీసు కమీషనరు శ్రీ కె. అరవిందరావు తెలియచేశారు.

అక్కడక్కడ వాళ్లు, వీళ్లు తోసుకోవడాలు, పోలీసులు సరిచేయడం మినహా మరేవిధమైనవి జరిగిన జాడ లేదు.

ఎన్నికలు ప్రకటింపబడినప్పటినుంచీ విజయవాడ ప్రాంతపు పరిస్థితి ఎట్లా వుంటుందో అని భయపడినవారు ఊపిరి పీల్చుకొన్నారు.

విజయవాడ లోక్‌సభ స్థానానికి 10 మంది, విజయవాడ తూర్పు నియోజకవర్గానికి 6 గురు, పశ్చిమ నియోజకవర్గంలో 12 మంది, కంకిపాడులో ఆరుగురు పోటీ పడ్డారు.

ప్రధాన అభ్యర్థులు ఉదయం 8 గంటలకే తమ ఓటుహక్కు వినియోగించుకొని, ఆ తరువాత తమ తమ ప్రాంతాల్లో ఇతరచోట్ల పోలింగ్ తీరును పరిశీలించేందుకు ఆయా పోలింగ్ స్టేషన్‌లన్నింటా తిరుగుతూ కన్పించారు.

ఓటు వేరేవారు వేస్తారనే అనుమానమో, మధ్యాహ్నం వాతావరణం ఎలావుంటుందోననే అనుమానమో తెలియదుకాని, అత్యధిక సంఖ్యాకులు మధ్యాహ్నం భోజన సమయానికి ముందే ఓటుహక్కు వినియోగించుకొనడానికి ఉత్సాహం ప్రదర్శించటం ఈసారి విశేషం.

విజయవాడ నగరంలోను, ఇతర త్రాకూడాను ఓట్ల జాబితాల్లో పలువురు తమ పేర్లు తొలగింపబడివుండటంపట్ల.

(మిగతా 3వ పేజీలో)

తణుకులో ఓటుకు రు. 50

తణుకు, నవంబర్ 22 (నవవార్త) : తెలుగుదేశం వారు చివరి అస్త్రంగా డబ్బు ఆయుధాన్ని వినియోగించారు. నిన్న అర్ధరాత్రి వరకు సారా ప్రవాహం మినహా డబ్బు కనబడలేదు.

అనంతరం ఓటుకు తణుకులో రు. 50 లు, గ్రామాల్లో రు. 40 చొప్పున పంపిణీ చేశారు. కాంగ్రెస్‌వారు డబ్బు పంపిణీ చేయకుండా మౌనంగా ఉండిపోయారు. తణుకు నియోజకవర్గంలో 70 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీ ఎం. అప్పారావు చెప్పారు. మహిళలు, యువకులు ఎక్కువగా ఓటు చేశారు.

విశాఖలో భారీ పోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్టణం, నవంబరు 22 : విశాఖ జిల్లాలో 2 గంటలవరకు 55 శాతం ఓట్లు పోలయ్యాయి. విశాఖ-1, విశాఖ-2, పెందుర్తి, భీమునిపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలలో పత్రికా విలేకరుల బృందం పర్యటించింది. ప్రతి కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు కనబడ్డారు. క్రమశిక్షణతో, ప్రశాంతంగా స్త్రీపురుషులు ఓటు చేస్తున్నారు. పోలయిన ఓట్లలో కొత్తగా ఓటర్లు అయిన యువకులు అయిదు శాతం ఉన్నారని, రిటర్నింగ్ అధికారి చెప్పారు.

భీమునిపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని మిండివారిపాలెంలో ఉన్న ఒక పోలింగ్ బూత్‌కుచెందిన 561 ఓటర్లు ఎన్నికల అధికారికి ఒక ఫిర్యాదు పత్రం పంపుతూ లోగడ తమకు ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌ను ఈ సారి మార్చడం వలన ఎక్కువదూరం తాము రావలసి ఉందని ఈ కారణంగా తామంతా ఓటింగ్‌లో పాల్గొనడంలేదని తెలియజేసారు. తాము ఓటింగ్‌లో పాల్గొనని కారణంగా 561 ఓట్లు రిగ్గింగ్ జరిగే ప్రమాదం ఉందని జాగ్రత్త పడవలసిందిగా ఓటర్లు ఎన్నికల అధికారిని కోరారు.

నిన్న రాత్రి ఓటర్లకి చీటీలు ఇవ్వడానికి ఏర్పాటుచేసిన ఒక పార్టీ టెంటును మరో పార్టీ వారు తగులపెట్టిన కారణంగా రెండవ పార్టీవారు మొదటిపార్టీవారి టెంటును తగలబెట్టారు. ఈ సంఘటనలు విశాఖలో, మొవ్వ లవానిపాలెంలో జరిగాయి.

పోలీస్‌ల వేష భాషతో మోసం

పొన్నూరు, నవంబర్ 22: (నవవార్త) : కాకుమాను గ్రామానికి చెందిన కొరిటాల సుబ్బారావు గేదెలు కొనుగోలు చేయుటకు పొన్నూరు వస్తూ దారిలోగల పాండ్రపాడు నుంచి ఒక గేదెల బ్రోకరును వెంటతీసుకొని వచ్చాడు. గేదెల బేరం చేసి కుదరక తిరిగి వెడుతుండగా, నిరుద్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి పోలీసు భాషలో సుబ్బారావుని దబాయించి, అయ్యగారు (ఎస్.ఐ.) పిలుస్తున్నాడని తీసుకెళ్లాడుట. ఆయన సుబ్బారావుని రెండుతన్నులు తన్ని వెదిరించి గేదె కొనుగోలు చేయుటకు తీసుకొచ్చిన పైకం సుబ్బారావు నుండి లాక్కొని ఇద్దరు కాళ్లకు బుద్ధి చెప్పారు. దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్.ఐ. శ్రీ ఎస్.సైదులు తెలిపారు.

మంగళగిరిలో గ్రంథాలయ వారోత్సవాలు

మంగళగిరి, నవంబర్ 22: (నవవార్త): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, నెహ్రూ శతజయంత్యోత్సవ సందర్భంగా ఇక్కడ వివిధ స్థాయిలో వ్యాసరచన పోటీలు, వక్తృత్వము, క్విజ్, కవితలు, పాటలు పోటీలు నిర్వహించబడ్డాయి. జిల్లా స్థాయిలో నిర్వహింపబడిన ఈ పోటీలు స్థానిక, స్థానికేతర విద్యాసంస్థలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

క్విజ్ పోటీలలో ఏడవ బహుమతి జిల్లా ప్రభావితిత ఉన్నత పాఠశాల (రూరల్),ద్వితీయ బాలభారతి విద్యానికేతన్, వక్తృత్వపు పోటీలలో సిహెచ్. శారద (నిర్మల కాన్వెంట్, మంగళగిరి), కె. రవిబాబు (బాలభారతి విద్యా నికేతన్, మంగళగిరి); ఎస్. సరీర (నిర్మల కాన్వెంటు)కు వరసగ ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు లభించాయి. కాలేజీస్థాయి వక్తృత్వ పోటీలలో ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, (జె.కె.సి. కాలేజీ, గుంటూరు) ప్రథమ కె. ప్రసన్న (ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ) ద్వితీయ, ఖలీన్, (టి.జె.పి.ఎస్. కాలేజీ, గుంటూరు)కు తృతీయ బహుమతులు లభించాయి.

కవితల పోటీలో వై.పి. కళ్యాణ మాధవి, జి. లక్ష్మీనారాయణ, సిహెచ్. అజయ్‌కుమార్, ఎస్. భూపతి బహుమతులు పొందారు. పాటల పోటీ పురుషుల విభాగంలో కోట యూరిగగారిన్ ప్రథమ, టి. రాంబాబు ద్వితీయ స్థానాలు పొందారు. స్త్రీల విభాగంలో కళ్యాణ మాధవి ప్రథమ, కె.వి. శివనాగలక్ష్మారి ద్వితీయ స్థానాలు పొందారు.

14 నుండి 20 వరకు జరిగిన ఈ కార్యక్రమాలలో ప్రముఖులు ప్రసంగించారు.

కోటలోన్యాయవాదుల కోర్టు బహిష్కరణ

వెంకటగిరి, నవంబరు 22 (నవవార్త) : నెల్లూరు జిల్లా కోట న్యాయవాదులు సోమ, మంగళవారం కోర్టులను బహిష్కరించారు. న్యాయవరిషత్ బిల్లుకు నిరసనగా వీరీ చర్యకు పాల్పడ్డారు.

చిత్తూరులో ఘర్షణలు

తిరుపతి, నవంబర్ 22 : చిత్తూరు జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఘర్షణలు, తగాదాలు చెలరేగడంతో జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలు, 15 శాసన సభా నియోజకవర్గాలకు జరుగుతున్న ఎన్నికలకు అవాంతరం ఏర్పడింది.

పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలోని కనీసం అరడజను పోలింగ్ బూత్‌లలో సాయుధులైన కొంతమంది గూండాలు ఓటర్లను భయభ్రాంతులను చేయడంతో కనీసం అరగంటసేపు పోలింగ్ నిలిచిపోయింది. కొన్ని పోలింగ్ బూత్‌లలో దౌర్జన్యకారులు ఎన్నిక సిబ్బంది, ఏజంట్లపై అఘాయిత్యానికి పాల్పడ్డారు.

ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభం అయింది. అయితే మధ్యాహ్నానికి వేగం పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల వరకు సుమారుగా 65 శాతం మంది తమ ఓటింగ్ హక్కును వినియోగించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు చేశారు.

మార్కాపురంలోఘర్షణలు

మార్కాపురం, నవంబరు 22 (నవవార్త): మార్కాపురం నియోజకవర్గంలో 65 శాతం పోలింగ్ జరిగింది. పలు ప్రాంతాల్లో బాంబు ప్రేలుళ్లు, కొట్లాటలు, ఘర్షణలు, దౌర్జన్య సంఘటనలు జరిగాయి. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

మార్కాపురంలో రెండుచోట్ల ఘర్షణలు జరిగాయి. ఎ.బి.ఎం. పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో కొందరు బ్యాలెట్ పేపరులను చింపివేశారు. ఎర్రగొండపాలెం మండలం దవలమడుగు పోలింగ్ బూత్‌లోకి 150 మంది దొరబడి బ్యాలెట్ బాక్స్‌లను బావిలో పడవేశారు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామంలో రెండు పోలింగ్ బూత్‌ల్లోని బ్యాలెట్లను ఇరువర్గాల వారు చించివేసారు. ఈ ప్రాంతంలో ఓటింగ్‌ను నిలిపివేశారు. మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై మరొకరు బాంబులేసుకున్నారు. ఎవరూ గాయపడలేదు.

ఎర్రగొండపాలెం మండలం గురిజేల్లిలో 40 నిమిషాలు పోలింగ్ నిలిపి తిరిగి పోలింగ్ నిర్వహించారు. మార్కాపురం మండలం శివరామపురంలో ఇరువర్గాల ఘర్షణవల్ల ఆవుల నాలయ్య తీవ్రంగా గాయపడ్డాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మార్కాపురంలోని విజయా టాకీస్ సమీపంలో పోలింగ్ బూత్‌లో ఘర్షణలు జరిగి జాఫర్ బాషా గాయపడ్డారు. పుచ్చకాయలపల్లి పోలింగ్ స్టేషన్‌లో టి.డి.పి. ఏజంటును బయటకు లాగి అతని కుమారుడైన శ్రీనివాసును గాయపరిచారని దేశం వారు ఆరోపించారు.

మార్కాపురం మండలం పంతగుంట, కొండేపల్లి, రామచంద్రపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీల ఏజంట్లను బయటకునెట్టి కాంగ్రెస్ వారు రిగ్గింగ్ జరిపారని తెలుగుదేశం అభ్యర్థి శ్రీ జంకే వెంకటరెడ్డి ఆరోపించారు. అయన ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసారు.

ఓటువేసిన రాజీవ్

న్యూఢిల్లీ, నవంబరు 22: ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ న్యూఢిల్లీ నియోజకవర్గంలోని రేస్‌కోర్స్ పోలింగ్‌బూత్‌లో నేటి ఉదయం 8-45 గంటలకు ఓటు చేశారు. ఈ పోలింగ్‌బూత్‌లో ఓటు వేసిన వారిలో అరుసే ప్రథములు. ప్రధానిరాక సందర్భంగా పోలింగ్‌బూత్ వద్ద విస్తృతమైన బందోబస్తు నేర్పాటుచేశారు. శ్రీ రాజీవ్‌గాంధీ వెంట ఆయన సతీమణి శ్రీమతి సోనియాగాంధీ, కుమారుడు రాహుల్‌కూడా విచ్చేశారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీమతి మోహినగిరి శ్రీ రాజీవ్ దంపతులకు ఎదురేగి స్వాగతం పలికారు. ఆమె ప్రధాని నుదుట తిలకం దిద్దారు. 68-ఎ బూత్‌లో శ్రీ రాజీవ్ ఓటు వేసినపుడు పత్రికా ఫొటోగ్రాఫర్ల కెమెరాలు 'క్లిక్' మన్నాయి. శ్రీమతి సోనియాగాంధీ, శ్రీరాహుల్‌కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నెల్లూరుజిల్లాలో దౌర్జన్యాలు

(1 వ పేజీ తరువాయి)

చేసి ఉంటారని అంతా భావిస్తున్నారు. 24న తిరిగి ఎన్నిక జరుగుతుంది. రాపూరు నియోజకవర్గం మంగళగుంట గ్రామంలో బ్యాలెట్ పేపర్లను చించివేశారు. టి.డి.పి. వారు చంపివేశారని తెలుస్తోంది. ఉదయగిరి నియోజకవర్గంలోని దోరణాల గ్రామంలో రిగ్గింగ్ జరిగిందని దేశం నాయకులు ఆరోపించారు. ఎన్నిక వాయిదా వేయమని కోరారు.

అల్లూరు నియోజకవర్గంలోని ఇసకపల్లి దగ్గర పట్టపు ప్రాలాల్లో ఉద్రిక్తత నెలకొంది. జాయింట్ కలెక్టరు అక్కడే ఉన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని మోపూరు గ్రామం వద్ద దేశం ఏజంట్ లేరు. మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ సాయికృష్ణా యాచేంద్ర పోలింగ్ ఏజంటుగా పెట్టారు. పోలింగ్ మళ్లీ జరపాలని కోరారు.

గుంటూరులో ఇందిరా జయంతి

గుంటూరు, నవంబరి 22: (నవవార్త): గుంటూరు పట్టణంలో ఆదివారం శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు పలుప్రాంతాల్లో నిటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిపారు.

కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభల్లో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ మహమ్మద్ జానీ, శ్రీ జయరాంబాబు, జిల్లా పరిషత్ వైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ప్రభృతులు మరియు లింగంశెట్టి వెంకన్న పాల్గొన్నారు.

బ్రాడీపేట 14వ అడ్డరోడ్డులో శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చదలవాడ జయరాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాయచోటిలోఅభ్యర్థి సహాముగ్గురిహత్య

హైదరాబాద్, నవంబరు 22 : ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న ఒక స్వతంత్ర అభ్యర్థిని హత్యచేయటంతో ఆ నియోజకవర్గంలో ఎన్నిక వాయిదా వేశారు.

శ్రీ ఎ. సుబ్బారెడ్డి అనే స్వతంత్ర అభ్యర్థిని గుర్తు తెలియని కొందరు దుండగులు హత్యచేసారని, అతని మృతదేహం నేటి తెల్లవారుజామున రాయచోటి పట్టణం పొలిమేర్లలో దొరికిందని అధికార వర్గాలు తెలిపాయి.

అయితే అక్కడ పార్లమెంటుకు మాత్రం పోలింగ్ జరిగింది.

కోడూరు శాసనసభ నియోజకవర్గం పరిధిలోని ఓబులవారి మండలానికి చెందిన రాళ్లచెరువువల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పోలింగ్ ఏజంటు శ్రీ మస్తాన్‌రెడ్డిని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పోలింగ్‌బూత్‌లో హత్యచేశారని పోలీసులు తెలిపారు.

ఇది ఇలా ఉండగా రాయచోటి శాసనసభా స్థానానికి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి తన అనుచరులతో రాయచోటికి వస్తుండగా కొందరు తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేయడంతో శ్రీ రెడ్డి గాలిలోకి కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో ప్ర

విజయవాడ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి వంగవీటి రత్నకుమారి, లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి చెన్నుపాటి విద్య, తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు తమ ఓటుహక్కు వినియోగించుకొన్నారు.

కర్నాటకలో ముగిసిన ప్రచారఘట్టం

బెంగుళూరు, నవంబరు 22 కర్నాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాలలో, 222 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నేటి సాయంత్రంతో ముగిసింది.

ఈనెల 24 న జరిగే ఈ ఎన్నికలలో 2 కోట్ల 80 లక్షలమంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు.

శాసనసభకు 2,010 మంది పోటీ చేస్తుండగా, లోక్‌సభకు 240 మంది పోటీచేస్తున్నారు.

ముందర్గి నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి రోడ్డు ప్రమాదంలో మృతిచెందటం వల్ల అక్కడ ఎన్నికను నాయిదా వేశారు. బెంగుళూరులోని జయనగర్ నుండి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి మంగళ వారం వాడు పాత్యచేయటంతో అక్కడ కూడా ఎన్నిక వాయిదా పడింది.

మొదట మందకొడిగా ప్రారంభమైన ప్రచార కార్యక్రమం గిరవి వారంలో ఉధృతమైంది.

హాస్సన్ జిల్లాలో కాంగ్రెస్ (ఐ), జనతాదల్ కార్యకర్తల మధ్య జరిగిన కొట్లాటలో ఒక పోలీసు అధికారి చనిపోవటం, గుల్బర్గా జిల్లాలోన రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వీరేంద్రపాటిల్ కారుపై రాళ్లు విసరటం వంటి చెదురుమదురు సంఘటనలు తప్ప ప్రచార కార్యక్రమం ప్రశాంతంగానే జరిగింది.

పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేస్తున్న ప్రముఖ నాయకులలో కేంద్ర మంత్రులు శ్రీ బి. శంకరానంద్ (చికోడి), శ్రీ సి. కె. జాఫర్‌షరీఫ్ (బెంగుళూరు ఉత్తరం), శ్రీ జనార్దన్ పూజారి (మంగుళూరు) అఖిలభారత కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ అస్కార్ ఫెర్నాండెజ్ (ఉడిపి), మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావు (బెంగుళూరు దక్షిణం), జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ షాహబుద్దీన్ ఉన్నారు.

అసెంబ్లీకి పోటీచేస్తున్న ప్రముఖులలో జనతాదల్ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే (బసవనగుడి), జనతా పార్టీ నాయకుడు శ్రీ దేవగౌడ (హొళె నర్సీపూర్, కనకపుర), మాజీ ముఖ్యమంత్రి శ్రీ బొమ్మయ్ (హాన్గల్), కె. పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ వీరేంద్రపాటిల్, మాజీ కాంగ్రెస్ (ఐ) మంత్రులు శ్రీ బంగారప్ప (సోరబ్), శ్రీ ఎం. వీరప్పమొయ్ (కర్కల), రద్దయిన అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్. నాగరత్నమ్మ (గుండ్లుపేట) ఉన్నారు.

కాంగ్రెస్ (ఐ), జనతాదల్ మొత్తం 28 లోక్‌సభ స్థానాలనుండి పోటీ చేస్తుండగా జనతాపార్టీ 27 స్థానాల నుండి, ఎం. కె. పి. ఒకటి స్థానాల నుండి పోటీ చేస్తోంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) రు 28 స్థానాలలో 24 స్థానాలను కైవసం చేసుకున్నది. మిగతా స్థానాలను జనతాపార్టీ గెలుచుకుంది.

అసెంబ్లీకి ఒక స్థానం నుండి తప్ప మిగతా అన్ని స్థానాల నుండి కాంగ్రెస్ (ఐ) పోటీచేస్తోంది. జనతాదల్ 215 స్థానాల నుండి పోటీచేస్తూ మిగతా ఆరు స్థానాలను తన మిత్రపక్షమైన సి. పి. ఎం. కు ఇచ్చింది. జనతాపార్టీ 216 స్థానాల నుండి, ఎం. కె. పి. 119 స్థానాల నుండి, సి. పి. ఐ. 18 స్థానాల నుండి పోటీ చేస్తోంది.

శంకర్ (30) వికలాంగుడు పశ్చిమ నియోజకవర్గంలో కె.బి.ఎన్. కాలేజిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ఉత్సాహంగా వెళుతున్న దృశ్యం.

బీహార్‌లో తొలివిడత పోలింగ్‌కు రంగంసిద్ధం

పాట్నా, నవంబరు 22 : బీహార్‌లోని 54 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను 31 నియోజకవర్గాలలో నేటి సాయంత్రం ప్రచారముట్టాపికి తెరపడింది. ఈ నియోజకవర్గాలలో పోలింగ్ 24 న జరుగుతుంది.

బీహార్‌లో తొలివిడతగా ఎన్నికలు జరిగే నియోజకవర్గాలలో మొత్తం 417 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఈ నియోజకవర్గాలలో మొత్తం 2 కోట్ల 94 లక్షల 46 వేల, 276 మంది ఓటర్లు వున్నారు.

జనతాదల్ సీనియర్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ (మహారాష్ట్రగంజ్), ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ విలాస్ పాస్వాన్ (హాజిపూర్) కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ అక్బర్ (కిషన్‌గంజ్), కేంద్ర నౌకాయానశాఖ మంత్రి శ్రీమతి కృష్ణ సాహి (బెగుసరాయ్), మాజీ కేంద్ర మంత్రులు శ్రీ బలిరామ్ భగత్ (ఆరా), అబ్దుల్ గఫూర్ (సివాన్), శ్రీ డి. వి. యాదవ్ (ముంగెర్) తదితరులు రంగంలో ఉన్న ప్రముఖులు.

మిగిలిన 23 నియోజకవర్గాలలో రెండవ విడతగా నవంబర్ 26 న ఎన్నికలు జరుగుతాయి.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రులు ప్రధానంగా జనతాదల్ అభ్యర్థులతో దుమారాలు పోటీలను ఎదుర్కొంటున్నారు.

ఈ ఎన్నికలలో మొత్తం 28 మంది శాసనసభ్యులు లోక్‌సభకు పోటీ చేస్తున్నారు.

జనతాదల్ 14 మంది శాసన సభ్యులను, కాంగ్రెస్ (ఐ) ఆరుగురు శాసనసభ్యులను రంగంలోకి దింపాయి.

వచ్చేఏడే 'పృథ్వి' తయారీ

బెంగుళూరు, నవంబర్ 22: సంతృప్తికరమైన ప్రయోగాలు సాగిన తరువాతనే 'పృథ్వి' ఉపరితల క్షిపణిని రక్షణావసరాలకోసం తయారుచేయడాన్ని వచ్చేసంవత్సరం ప్రారంభిస్తారని హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బి.డి.ఎల్) తెలిపింది.

బెంగుళూరులో విడుదలైన పత్రికా ప్రకటనలో ఈ క్షిపణిని పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మిస్తారని బి.డి.ఎల్ తెలిపింది. మెదక్‌లోని తమ కర్మాగారంలో బాంబ్ విద్యుదాత్మక క్షిపణుల తయారీ ప్రారంభమైనట్లు కూడా ఈ ప్రకటనలో వెల్లడించారు.

విజయవాడ పోలింగ్

(2 వ పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తంచేసారు.

నగరంలో రైల్వే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పేర్లుకూడా జాబితాల్లో లేకపోవడం ఆశ్చర్యంగా వుంది.

కొన్ని పోలింగ్ బూత్‌లవద్ద బందోబస్తు తగినంతగా లేదని కొందరు ఫిర్యాదుచేసారు.

ఆ పార్టీ వాళ్లు రిగ్గింగ్ చేసారని ఈ పార్టీ వారు, ఈ పార్టీ వారు చేసారని ఆ పార్టీ వారు కొన్ని చోట్ల ఫిర్యాదు చేసారు.

ముఖ్యంగా యువతరాన్ని గుర్తించడం కష్టం కనుక అతి కొద్దిమంది మాత్రం అటువంటి పనులను పాల్పడి వుండవచ్చునన, ఒక ప్రభుత్వోద్యోగి వ్యాఖ్యానించారు.

ఆర్. అండ్ బి. క్వార్టర్లో పోలీసు సిబ్బంది, రైల్వే సిబ్బంది కాంనీల్లోను, కృష్ణలంక వంటి చోట్ల కొందరి పేర్లు జాబితాల్లో లేకుండా పోయాయి.

జిల్లా కలెక్టరు వద్ద పనిచేసే ఉద్యోగి కూడా తన పేరు జాబితాలో లేదని తెలియజేసారు.

పార్టీల వారి వద్ద స్లిప్‌లు తీసుకొని వెళ్లిన ఓటర్లు కూడా, తీరా లోపలకు వెళ్ళేసరికి అసలు జాబితాలో ఆ పేర్లు కొట్టి వేయబడివుండటంతో నిరుత్సాహంగా వెనుదిరిగి వెళ్లవలసిన వైనం వారి ఉదంతాలు కూడా తెలియవచ్చాయి.

పోలింగ్ సందర్భంగా సెలవు ప్రకటించబడి, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, విద్యా సంస్థలు, ప్రయివేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలు అన్నీ మూయబడివున్న ప్రశాంత వాతావరణంలో ఉదయం 8-00 గం.కి. పోలింగ్ ప్రారంభమైంది.

సిటీ బస్సులు, రూట్ బస్సులు కొద్దిగా తిరిగినా అట్టే జనంలేదు.

జాతీయ రహదారిపై వుండే ట్రాఫిక్ కూడా అతి పలుచగా కన్పించింది.

పార్టీల జండాలతో వాహనాలు పోలింగ్ కేంద్రాలకు తిరుగాడటం వంటివి ఎక్కువగా కానరాలేదు. మామూలుగా తిరిగే రిక్షాలు కూడా ఈతవడ అతి కొద్దిగా కన్పించాయి. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు వాహనాలపై చేరవేయటం చట్టవిరుద్ధం అన్న అంశం బాగా అమలు జరిగిందన్న భావన కలిగింది.

అత్యధిక సంఖ్యాకులు నడిచి, స్వంత వాహనాలమీద పోలింగ్ కేంద్రాలకువెళ్ళి తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

రెండు బ్యాలెట్ పత్రాలు తీసుకోవడం, సంతకాలు లేక వేలిముద్రలు వేయడం, ముద్రలు వేయడం, మడత పెట్టడం వంటి తతంగానికి మొదట ఆలస్యం జరిగి, మందకొడిగా పోలింగ్ కన్పించినా క్రమంగా పుంజుకొన్నది.

రాధి కృష్ణలంకలో కొందరు కాకి దుస్తుల్లో వచ్చి డబ్బు పంచుతున్నారని తెలిసి వారిని పట్టుకొని అక్కడ వారు పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

ఒకే రెండు చోట్ల చిన్న చిన్న ఘర్షణలకు దిగిన వారిని పోలీసులు అదుపులోనికి తీసుకొన్నారు.

కంకిపాడు: నియోజకవర్గంలోని రంగు పుగల్లు గ్రామం హైస్కూలులో బాగా నడుం వంగిపోయిన దిగుపాటి అన్న పూర్ణమ్మ అనే వృద్ధురాలు చేతికర్రతో నెమ్మదిగా నడుచుకొని వచ్చి, తన ఓటు హక్కు వినియోగించుకొన్నది.

కొన్ని పోలింగ్ బూత్‌లవద్ద పురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధిక సంఖ్యలో కానవచ్చారు.

గన్నవరం నియోజకవర్గంలోని ఉంగుటూరు గ్రామానికి చెందిన పాటూరి శ్రీ రంగనాయకులు, శ్రీమతి ప్రమీలాంబ దంపతులు తమ ఓట్లు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు.

ఇన్నేళ్లుగా అన్ని ఎన్నికలలో పాల్గొంటూ వచ్చామని వారు చెప్పారు.

గుణదలలో ఒడ్డె వెంకటేశ్వరరావు అనే అందుడు తన ఓటు హక్కు వినియోగించుకొన్నారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిమ్ మైనారిటీలు ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారు.

ఒక్కొక్క నియోజకవర్గంలో రెండు మూడు పోలింగ్ స్టేషనులలో మాత్రం అసలు ఓటరుకు బదులు వేరే వాళ్ళు ఓటు వేసిన ఘటనలు తెలియవచ్చాయి.



ఈ ఎన్నికలన్నా, తన బతుకులో ఇంత వసంతంగురిపిస్తాయని ఆశతో ఓటేస్తున్న 87 ఏళ్ల అచ్చమ్మ.

బాంబుప్రేలుడులో 'నెహ్రూ' విగ్రహం ధ్వంసం

తిరువిరావల్లి, నవంబరు 22 : మంగళవారం జరిగిన ఒక ప్రేలుడు సంఘటనలో ఒక పాఠశాలలోవున్న నెహ్రూ విగ్రహం ముక్కలు ముక్కలుగా మారింది.

ఇదిలావుండగా, కొద్ది దూరంలో

రాజీవ్ పలుకులపై శాస్త్రి ములుకులు

హైదరాబాద్, నవంబర్ 22: ప్రధాని శ్రీ రాజీవ్ హైదరాబాద్ బహిరంగసభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిలాద్-ఉన్-నబి పండుగకి శెలవు ప్రకటించకపోవడం శోచనీయమని విమర్శించారని, అయితే వాస్తవానికి రాష్ట్రప్రభుత్వం ఆ పండుగకి ప్రతి ఏటా శెలవుయిస్తున్నదని రాష్ట్ర వాస్తవిక శాల సంస్థ అధ్యక్షుడు శ్రీ టి.వి.ఆర్.కె. శాస్త్రి పేర్కొన్నారు.

అదేసభలో ప్రధాని నగరంలో మూడు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరుగుతోందని అసత్యాలోపగా చేశారని కూడా శ్రీ శాస్త్రి విమర్శించారు.

ఈ విధమైన తప్పుడు విమర్శలు చేయటం ప్రధాని హోదాకు తగినపని కాదని శ్రీ శాస్త్రి హితవు చెప్పారు.

విశ్వధర్మ పరిషత్

గుంటూరు, నవంబర్ 22:(నవ వార్త): దార్శనిక చైతన్యం, జాతీయ సమైక్యత తన ప్రధాన ఆశయాలుగా శ్రీ గోపరాజు వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో స్థానిక శ్రీ రామనామ క్షేత్రంలో కార్తీక పౌర్ణమి రోజున విశ్వధర్మ పరిషత్ ఆవిర్భవించినది.

శ్రీ విశ్వయోగి విశ్వంజి మాట్లాడుతూ, మానవుడు సత్యం, శీలం, జ్ఞానం, ఐక్యత అనే గుణాలు పెంపొందించుకోవాలని, విశ్వము, విభుడు, వెలుగుల మైత్రి శాశ్వతమని, వాటిని సమన్వయపర్చాలన్నారు. ఈ పరిషత్ వ్యవస్థలో గ్రామ ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

డాక్టర్ ప్రసాదరావు కులపతి, జాతీయ సంస్కృతి, చరిత్ర వివరించి, సమాజ అభివృద్ధికి వ్యక్తిగత ధర్మంకంటే ఎక్కువ విలువ ఇవ్వాలన్నారు.

శ్రీమతి నాగళ్ల హనుమాయమ్మ, శ్రీ గోగినేని కనకయ్య, పొన్నూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రభాకర శ్రీకృష్ణ భగవాన్ ప్రసంగించారు. హిందూ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పొన్నెకంటి హనుమంతరావు అధ్యక్షత వహించిన ఈ సభలో పంచ కమిటీలు శ్రీ జనార్దన్‌శర్మ, శ్రీ రామానాథశర్మ, ఉద్దండస్వామిజి, శ్రీ నూరం శ్రీనివాసులు ప్రసంగించారు. సభకు వివిధ గ్రామాలనుండి దాదాపు 300 మంది కార్యకర్తలు హాజరైనారు. శ్రీ ఎం. శ్రీహరిశాస్త్రి వందనసమర్పణ చేశారు.

మాడుగులలో ఘర్షణలు

మాడుగుల, నవంబరు 22 (నవ వార్త): ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకొడిగా సాగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు 35 శాతం పోలింగ్ జరిగింది. వాహనాలు రద్దు చేయులంవలన గ్రామంలో రద్దీ కనపడలేదు. ఓటర్లు స్వచ్ఛందంగానే వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

పోలింగ్ సమయంలో రావిచెట్టు సెంటర్‌లో 'దేశం', కాంగ్రెస్ వర్గాల మధ్య స్వల్పఘర్షణలు తలెత్తటంతో ఎస్. ఐ. శ్రీ వందర్‌రావు తన సిబ్బందితో కలసి పరిస్థితిని చక్కదిద్దారు.

పోలింగ్ సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. రామానాయుడు, 'దేశం' అభ్యర్థి శ్రీ రెడ్డి సత్యనారాయణ ఓటర్లను, సిబ్బందిని పరామర్శించారు.

భీమవరం

భీమవరం, నవంబరు 22 : భీమవరంలో అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గాలకు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతానికి 40 శాతం ఓట్లు పోలయినట్లు తెలియవచ్చింది. ఉదయంనుంచి స్త్రీలు కూడా బారులు తీర్చి వారివారి బూతులకు వచ్చారు. వ్యవసాయ కార్మికులు తమ పనులు మానుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రత్తిపాడు

కాకినాడ, నవంబరు 22 (నవ వార్త): తూర్పుగోదావరి జిల్లాలో ఈరోజు ఉదయం 11 గంటలకు 25 నుండి 35 శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 11 గంటలకే 45 శాతం ఓట్లు పోలయ్యాయి. యువకులు పోలింగ్ కేంద్రాలవద్ద ఎక్కువగా కనిపించారు.

పెద్దాపురంలో మధ్యాహ్నానికి 35 శాతం ఓట్లు జగ్గంపేటలో 30 శాతం ఓట్లు పోలయ్యాయి.

నగరంలో విశేషాలు

విజయవాడ, నవంబరు 22 (నవ వార్త): నగరంలో పోలింగ్ ముమ్మరంగా సాగింది. పోలింగ్ కేంద్రాల దగ్గర పురుషులకంటే స్త్రీలు ఎక్కువగా కనిపించారు. అనేక పోలింగ్ కేంద్రాల్లో ఎండనుకూడా లెక్క చేయక స్త్రీలు బారులు తీరి నిల్చుని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

విజయవాడ తూర్పు పశ్చిమ నియోజకవర్గాల్లో పోలింగ్ మధ్యాహ్నం 3గంటల వరకు భారీగా జరిగింది. వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రారంభ సమయానికి ముందే ఓటర్లు 'క్యూ'లో నిల్చోడం గమనించవలసిన విషయం.

కొత్తగా ఓటు హక్కు లభించిన 18ఏళ్ల యువతీయువకులు మొదటిసారిగా తమ ఓటు వినియోగించుకోడంలో ఉత్సాహం కనబరిచారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అధికంగా వున్న ముస్లిం వనితలు బురఖాలు ధరించి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

పోలింగ్ భారీగా జరుగుతూండడంవల్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో ఇంత ముమ్మరంగా, వేగంగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొనడం ఎప్పుడూ జరగలేదని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అనేకమంది మహిళలు పార్టీలు, అభ్యర్థులు ఏర్పాటు చేసిన వాహనాలను ఉపయోగించుకోకుండా నడిచివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుణదల సెంటర్‌లో ఉదయం నుంచి పోలింగ్ మందకొడిగా ప్రారంభమయి క్రమక్రమంగా ఊపునందుకుంది.

కాళ్లు, చేతులు లేని ఒక యువ వికలాంగుడు పిన్నం శంకర్ (30) తోపుడుబండి సహాయంతో పాతబస్తీలోని కె.బి.ఎన్. కళాశాలలో ఓటింగ్‌లో పాల్గొన్నారు.

87 సంవత్సరాల వృద్ధ మహిళ అచ్చమ్మ పక్కింటి యువతి సహాయంతో తన ఓటు హక్కు వినియోగించుకుంది.

82 సంవత్సరాల వయోవృద్ధుడు గుడివాడ దుర్గయ్య తన మనవడి సాయంతో పోలింగ్ కేంద్రం వరకూ వచ్చింది.

పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం.కె. లేగ్ మమ్మాదాలిపురం స్కూలులో తన ఓటు హక్కు వేశారు.

సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ శేఖర్‌బాబు ఉదయం 10.30కు 9వ వార్డులో తన ఓటు వేశారు.

నగరంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. సత్యనారాయణపురంలో తెలుగుదేశం, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది.

కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక వాహనంలో సత్యనారాయణపురం పరిసర ప్రాంతంలో ఆయుధాలు కలిగివున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

నగరంలో పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

సంచార భద్రతా దళాలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్దకూ వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వున్నారు.

'దేవీలాల్'కు తప్పిన విమాన ప్రమాదం

న్యూఢిల్లీ, నవంబర్ 22 : జనతాదళ్ పార్లమెంటరీ బోర్డ్ చైర్మన్, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ విమాన ప్రమాదంనుండి తప్పించుకున్నారు.

లక్నోనుండి జైపూర్‌కు శ్రీ దేవీలాల్ ఈ విమానంలో వస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బులందేశ్వర్‌వద్ద, మానానికి ప్రమాదం పేరుకూరుతుందని బలవంతంగా దింపివేశారు. విమానం దిగిన వెంటనే రెండు ఇంజిన్లు చెడిపోయాయని బి.జె.పి.వర్గాలు తెలిపాయి.

ఘర్షణ అణచడానికి గాలిలోకి కాల్పులు

బెంగుళూరు, నవంబరు 22: దొడ్డ బల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజీమట్టు గ్రామంలో ఘర్షణ పడుతున్న కాంగ్రెస్ (ఐ), జనతాదళ్ కార్యకర్తలను చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి పది రౌండ్లు కాల్పులు జరిపారు.

ఎన్నికల పందిర్లను ఏర్పరచుకోవడంలో వచ్చిన తగాదా ఘర్షణకుదారి తీసిందని వార్తలందాయి.

గుంపును చెదరగొట్టడానికి పోలీసులు మొదట లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగించారు. అక్కడికి ఘర్షణ తగ్గకపోవడంతో పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు.

ఘర్షణలో ఒక పోలీస్ గాయపడ్డారు. ఈ నియోజకవర్గంలో మాజీ హోంమంత్రి శ్రీ ఆర్. ఎల్. జాలప్ప జనతాదళ్ అభ్యర్థిగా, శ్రీ వి. కృష్ణప్ప కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోవున్నారు.

సుబ్బారావు మృతి

ఉయ్యూరు, నవంబరు 22 : కె. సి. పి. కె. ఐ. పి. స్వతంత్ర యూనియన్ కార్మిక సంఘ అధ్యక్షులు, ఐ. ఎన్. టి. యు. పి. నాయకులు శ్రీ చొప్పరపు సుబ్బారావు (యాకమూరు) ఇటీవల మృతి చెందారు. ఈయన వయస్సు 67. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు.

రేపల్లెలోనెహ్రూజయంతి

రేపల్లె, నవంబర్ 22: (నవవార్త) : నెహ్రూ శత జయంత్యుత్సవముల సందర్భంగా పట్టణంలోని నెహ్రూచౌక్ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తూనుగుంట్ల పాండురంగారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నెహ్రూ శిలా విగ్రహానికి శ్రీ తూనుగుంట్ల, రేపల్లె అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అంబటి రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీ కనుకుర్తి సంగీతరావు, శ్రీ చిక్కాల వెంకటేశ్వర్లు, శ్రీ ముట్టమనేని మల్లికార్జునరావు, శ్రీ సూర్యదేవర బాబూరావు, మాజీ కౌన్సిలర్ శ్రీ మల్లెల రామచంద్రరావు, శ్రీ కన్నెర్ల సుబ్బారావు తదితరులు పుష్పమాలలు వేశారు.

ఈ కార్యక్రమానికి ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా విగ్రహం వద్దకు పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు.

విజయవాడ పశ్చిమంలో లంబాడీ మహిళలు ఓటుహక్కు వినియోగించుకొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్,

వర్క్స్ బ్రాంచి, విజయవాడ

Open Tender Notice No. DEN/II/BZA/32/89/dt.17-11-89

ఈ దిగువ వివరించిన పనులకు 29-12-89 సా. 3-45ని.ల వరకు వేర్వేరుగా సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

వ. నెం.	టెండరు నెం.	పని వివరము	సుమారు విలువ రూ.	ధరావతు డిపాజిటు రూ.
1.	71/DEN/II/89	అత్తిలి స్టేషను వద్ద సిబ్బంది క్వార్టర్సులో కురుస్తున్న పైకప్పులకు మరమతులు.	76500	2000
2.	72/DEN/II/89	పెంట్రప్రగడ, గుడివాడ, మచిలీపట్నం స్టేషన్ల వద్ద సిబ్బంది క్వార్టర్సులో కురుస్తున్న పైకప్పులకు మరమతులు.	57500	1500
3.	73/DEN/II/89	పొనకొండ స్టేషనువద్ద సిబ్బంది గృహాలలో, కురుస్తున్న పెంకుటి కప్పులకు, ఆర్.సి.సి. స్లాబులతో మరమతులు.	353400	8900
4.	74/DEN/II/89	మండవల్లి, కైకలూరు, ఆకివీడు, పాలకొల్లు, లంకలకోడూరు, వీరవాసరం, తణుకు మరియు భీమవరం టౌన్ స్టేషన్ల వద్ద సిబ్బంది క్వార్టర్సులో కురుస్తున్న మంగుళూరు పెంకుల పైకప్పులను ఏ.సి. రేకులతో మరమతులు.	194720	4900
5.	75/DEN/II/89	పెంట్రప్రగడ మరియు గుడివాడ స్టేషన్ల వద్ద కురుస్తున్న స్టేషను భవనాల ఎదరపు పైకప్పులకు మరమతులు. (ఎదు ఎలములు మాత్రం)	52700	1400

నిర్ణీత టెండరు ఫారాలు కావలసినవారు, వాటిని స్వయంగా తీసుకొనదలిస్తే సెట్టు 1కి రు. 31-85లను పోస్టు ద్వారా పొందదలిస్తే రు. 41.85లను జమచేసి రసీదులను దాఖలు పర్చుకొని డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, ద.మ. రైల్వే, విజయవాడవారి ఆఫీసు నుంచి టెండరు ఫారాలు పొందవలెను. టెండరు ఫారం ఖరీదును డివిజనల్ క్యాషియర్, సే., ద.మ.రైల్వే, విజయవాడ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేలో ఏ స్టేషను మాస్టరునైనా చెల్లించి సదరు రసీదును లిఖితపూర్వకమైన అభ్యర్థనతో జత చేసి, టెండరు ఫారం కోసం ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసులో దాఖలు చేసుకొనవలెను. డిమాండ్ డ్రాఫ్టులు, మని ఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు, టెండరుఫారం ఖరీదును అంగీకరించబడదు. 29-12-89 తేదీ శెలవు దినమైన మరునటి పని దినమున టెండర్లు తెరువబడును. టెండరు ఫారాలు ఒకరివి మరొకరికి చెల్లవు. టెండరు ఫారం ఖరీదు వాపసు యివ్వబడదు. ఈ ఆఫీసులో సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు.

పోస్టు ద్వారా టెండరు ఫారాలు జారీకి ఆఖరు తేదీ: 18-12-1989.
ఖుద్దున టెండరు ఫారాలు జారీకి ఆఖరు తేదీ: 27-12-1989.
ధరావతు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేదీ: 28-12-1989.
టెండరు ఫారాలు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ: 29-12-1989 సా. 3.45ని.
టెండరు తెరచు తేదీ, సమయం: 29-12-1989 సా. 4.00 గం.
గమనిక:

1)కంట్రాక్టర్లందరూ సాల్వెన్సీ, ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, అనుభవం తెలిపే సర్టిఫికేట్ ఇతర యోగ్యతా వివరాలు (పాస్‌పోర్టు కాపీలు) ధరావతు మొత్తాన్ని టెండరులో దాఖలు చేసుకొనాలి. ఆ విధంగా పైవిరాలు టెండరుకు జతపర్చనియెడల టెండర్లు నిరాకరించబడును.

No.B/W/496/I/4/Tn/T.4/Open.

డివిజనల్ రైల్వే మేనేజర్,
దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ.

శైలకుమార్ డైలీ సీరియల్

కథానాయకి

66



క్రమక్రమంగా వెలుగు పారిపోతోంది అడవి నుంచి.

ఉస్సురంటూ నిరాశగా కూర్చున్నారు ఇద్దరూ ఓ చెట్టు క్రింద!

ఎండవల్ల వగలంతా నడిచిన శ్రమవల్ల మరాళ ముఖం లాగా మాడిపోయింది!

కళ్ళు లోతుకుపోయినట్లు అనిపిస్తున్నాయి. బైరాగిది కూడా అదే పరిస్థితి.

"ఈ అడవిలోంచి బయటపడగలనా బైరాగీ!"

నిరాశగా అడిగింది మరాళ.

"తప్పకుండా మరాళా. తెల్లవారి అయినా ఏదో ఒకదారి కనిపించకపోదు!"

చెప్పాడే కాని అతడికీ అనుమానంగానే వుంది. నిరాశగానే వుంది- అసలీ కీకారణ్యానికి దరివున్నదా?

"అంతవరకు మనం బ్రతికి వుంటామా?"

"నిరాశ వద్దు మరాళ, ఏదో ఒకదారి వెతుకుదాం!"

ఇద్దరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

ఇద్దరికీ బాధగాను భయంగాను వుంది. చీకటి మరింత చిక్కబడుతోంది.

చుక్కలుకనిపిస్తున్నాయి ఆకాశంలో!

అంతలోనే దూరంగా వారికేదో హారను వినిపించింది!

చటుక్కున ఆవైపు తిరిగాడు బైరాగి.

ఈసారి చాలా సమీపంలో వినిపించింది హారను. ఏదో వాహనం వెళ్తున్న శబ్దం.

"మరాళా!" పిలిచాడు ఆనందంగా.

"ఊ ?"

"ఆ శబ్దం విన్నావా?"

"ఏ శబ్దం?"

అయోమయంగా చూసింది మరాళ అతనివేపు.

"ఆ వైపు నుంచి ఏదో వాహనం వెళ్ళిన శబ్దం వచ్చింది"

ఆశగా, సంబరంగా చెప్పాడు- బైరాగి.

"అయితే?"

"ఈ వైపు మనకు దగ్గరలో ఏదో రోడ్డు వున్నట్లుంది. అక్కడికి చేరుకుంటే మనం బయటపడినట్లే!"

"నిజంగా?"

ఆశగా ఆనందంగా చివ్వున లేస్తూ అడిగింది.

"అవును. పదా"

తనూ పైకి లేస్తూ అన్నాడు బైరాగి. ఆమె చేయి అందుకుని ముందుకు దారితీశాడు.

ఇద్దరూ హారన్ శబ్దం వచ్చిన వైపు నడకసాగించారు.

దాదాపు పావుగంట నడిచారు అతికష్టంగా.

అప్పుడు కనిపించింది వారికి రోడ్డు.

అడవి మధ్యగావున్న ఘాట్‌రోడ్డు!

"వచ్చేశాం మరాళా వచ్చేశాం! ఇక మనకు ఎవరో ఒకరు లిఫ్ట్ ఇవ్వకపోరు!"

ఆనందంగా చెప్పాడు బైరాగి.

ఇద్దరూ రోడ్డు ప్రక్కగా నిలబడ్డారు.

చుట్టూ చీకటి. కీచురాళ్ళ ధ్వని.

రోడ్డుప్రక్క అనాథల్లా ఆ ఇద్దరూ!

అరగంట వ్యవధిలో రెండు వాహనాలు వెళ్ళాయి. వాటిని ఆపాలని ప్రయత్నించాడు బైరాగి. రోడ్డు మీదకు వచ్చి చెయ్యి అడ్డంగా ఊపాడు.

అయితే ఆ వాహనాలు ఆగలేదు!

"అవుతారంటావా?"

అనుమానంగా అడిగింది మరాళ.

"ప్రయత్నిద్దాం ఎవడో ఒకడు. ఆపకపోడు!"

"రాత్రి అయ్యే కొద్దీ ట్రాఫిక్ మరీ తగ్గిపోతుంది కదా...."

"అవును చూద్దాం!"

వాహనం మరింత దగ్గరకు వచ్చింది.

బైరాగి ప్రక్క నుంచే వెళ్ళబోయింది అది.

అప్పుడు కనిపించింది ఆ జీపులోని వ్యక్తికి మరాళ!

బైరాగి అలా అంటూ వుండగానే ఏదో వాహనం హెడ్‌లైట్లు కనిపించాయి వాళ్ళకి.

ఎలాగైనా దాన్ని ఆపాలని రోడ్డు మధ్యకు వచ్చి చెయ్యి ఊపాడు బైరాగి.

రోడ్డుమీద వున్న బైరాగిని చూసి హారను కొట్టాడు. ఆ వాహనంలోని వ్యక్తి. బైరాగి కదల్లేదు. చెయ్యి ఊపాడు.

మరాళ కనిపిస్తూనే సడెన్‌బ్రేక్ వేశాడు అతను జీపుకు. కీచుమంటూ ఆగింది జీపు.

"సార్ లిఫ్ట్ కావాలి! ప్లీస్. అనుకోకుండా అడవిలో చిక్కుకున్నాం.

వినయంగా అడిగాడు బైరాగి జీపు నడుపుతున్న వ్యక్తిని .

జీపులో అతను తప్ప మరెవ్వరూ లేరు.

అంతలో మరాళ అతనికి దగ్గరగా వచ్చింది.

"ప్లీస్ మమ్మల్ని కాస్త టౌనులో డ్రాప్ చేయండి!"

అడిగింది అభ్యర్థనగా.

"మీరు సినీతార మరాళ కదూ?"

అడిగాడు జీపులోని వ్యక్తి ఆమెనే పరిశీలనగా చూస్తూ.

"అవును!" మెల్లగా అంది.

"అరె. ఈ అడవిలో ఎలా ఇరుక్కుపోయారు?"

ఆశ్చర్యంగా అడిగాడతను.

"అంతా తర్వాత చెబుతాను. ప్లీస్ మమ్మల్ని డ్రాప్ చెయ్యండి."

మరాళ అతని అంగీకారం కోసం ఆతృతగా చూస్తూ అడిగింది.

"ష్యూర్. రండి మీలాంటి తార అడిగితే కాదంటామా!"

ఆహ్వానించాడు జీపులోని వ్యక్తి.

ఆనందపడుతూ జీపు ఎక్కారు మరాళ, బైరాగి.

జీపు నడుపుతున్న వ్యక్తి ప్రక్కన బైరాగి, అతని ప్రక్కనే మరాళ కూర్చున్నారు.

జీపు ముందుకు కదిలింది.

చల్లగాలి రివ్వున కొట్టింది మరాళను. ఎందుకో హాయిగా వుంది ఆ గాలి!

చీకటిని చీల్చుకుంటూ జీపుముందుకు దూసుకుపోతోంది. మౌనంగా వున్నారు ముగ్గురూ!

చాలా ఆనందంగా వున్నాడు బైరాగి.

అతని గుండెల నిండా మరాళే నిండి వుంది ఆక్షణం!

రెక్కలు కట్టుకు మదరాసులో వాలిపోవాలని ఆలోచిస్తోంది మరాళ!

వెళ్ళగానే ఏం చెయ్యాలి. అందరికీ ఏమని సమాధానం చెప్పాలి అని ఆలోచించుకుంటోంది ఆమె!

మరో రెండు కిలోమీటర్లు ప్రయాణం సాగితే అడవిదాటేస్తారు.

ఘాట్ సెక్షన్ అయిపోతుంది అక్కడితో!

రోడ్డుకు ప్రక్కగా వచ్చి ఆగింది జీపు.

ఇదే ఎందుకు ఆపాడు? అనుకుంటూ వుండగానే బైరాగి మెడకు చల్లగా తగిలింది ఏదో

ఉలిక్కిపడి తల తిప్పాడు బైరాగి.

రివాల్వరు అతని చేతిలో మెరుస్తోంది!

"రేయ్ జీపుదిగు!"

కర్కశంగా అంటూ జీపు దిగాడు ఆ వ్యక్తి.

అనుకోని ఈ సంఘటనకు నిర్ఘాంతపోయాడు బైరాగి.

(ఇంకావుంది)

అనవసర తప్పులు వెతికేవారి ఉత్తరాలు...

ఇప్పుడు వస్తున్న సీరియల్స్ చాలమట్టుకు ఇంగ్లీష్ నవలలకు ఇన్‌స్పిరేషన్సే. ప్రత్యేకంగా 'కథానాయకి' ఇన్‌స్పిరేషన్‌లాగ కనిపించిందా?

శృంగారం గురించి చెప్పడం ఒకటీ, శృంగారం ఒకటేనా? ఇందులో కన్పిస్తున్న తప్పు ఇంతకు ముందు 'టాప్‌స్టార్'లో కనబడకపోవటం శోచనీయం. ఆ సీరియల్ మొదటి నుండి చివరి వరకు చదివితే ఎన్నో శృంగారాలు జలపాతంలాగ జాలువారుతాయి! అది ఒప్పు అయితే ఇది తప్పు ఎలా అయింది?

బుద్ధి చెప్పే పాత్రలు పెట్టడానికి ఇది ఒక సీరియల్. కాని రామాయణం, భారతం, భాగవతం కాదు అనుకుంటాను. కథానుగుణముగా రచయిత ఆయా పదాలను వాడాల్సి వస్తోంది అంతే తప్ప కావాలని అనవసరముగా పాఠక మహాశయులను ఆకట్టుకోవడానికి కాదు. 'కథానాయకి' ఒక సినిమా తార జీవిత కథ. ఆవిడ ఎవరైనా కావచ్చు. కాకపోవచ్చు. అది తెలుసుకోవాలని రచయితను గీకడం పాఠకులకు సరియైన పద్ధతి కాదు. ఈ కథానాయకి ఎందరో కథానాయకుల యదార్థ జీవితగాథల ప్రతిరూపం. ఆమె ఎవ్వరైతే ఏమి? ఆమె రచయిత ఊహానాయకి. అంతే.

-ఎమ్. సుదర్శన, ఎమ్.ఎ.,
మదనపల్లి

మరాళతో ముఖాముఖి...!?

రచయిత శైలకుమార్‌తో ముఖాముఖి ఏర్పాటు చేశారు. మా మనసులు దోచుకున్న మరాళతో కూడా సీరియల్ ముగిసేలోగా ముఖాముఖి ఏర్పాటు చేయగోర్తాము. ఒక్క రోజే అయినా పరవాలేదు.

మరాళ నిజంగా మనిషి కాకపోయినా పరే, ప్లీజ్ తప్పక అట్టి ఏర్పాటు చేయగోరుతాము. మరాళ పాత్రను అణువణువు ఆకళించుకుని, మరాళ కావ్యాత్మను నిజాయితీగా తమ మీదికి ఆవహించుకుని ఆ మానసిక స్థితి అనుభూతులను ఫీల్‌కాగలిగిన మరో నటి, శేష రచయిత మరాళ తరపున ఈ ముఖాముఖి నిర్వహించవచ్చును. ప్లీజ్, వెంటనే!?

-సి.రామచంద్ర గణపతి
మూడులాంతర్ల వద్ద, విజయనగరం.

విశాఖ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

భారతదేశంలో అధికభాగము, పల్లె, ప్రాంతములు, సుమారు 80 శాతం పల్లె ప్రజలు వ్యవసాయమే వృత్తిగా ఆధారపడి జీవించుచున్నారు. వ్యవసాయమే భారతీయ ఆర్థిక జీవన ప్రవంతికి జీవనాడి, వ్యవసాయ పంటల ఇతోధిక ఉత్పత్తికి రైతువారి కవసరమగు ఆర్థిక వనరులు, నీటి పారుదల సౌకర్యములు, మేలురకపు విత్తనములు, రసాయనిక ఎరువులు పురుగు మందులు సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపై యున్నది. ఆహార పంటల ఉత్పత్తిలో భారతదేశములో మనరాష్ట్రము 'అన్నపూర్ణ'గా పేరు గాంచిన విషయము జగద్విదితము. వ్యవసాయాభివృద్ధికి ఇతోధిక సేవలందించే ఏకైక సాధనము సహకార రంగమని చెప్పక తప్పదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వ్యవసాయాభివృద్ధికి గాను గ్రామీణ రైతాంగమునకు ఇతోధిక సేవలందించే లక్ష్యముతో ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుగారు సహకార రంగంలో ప్రవేశపెట్టిన 'ఏకగవాక్ష విధానం' అతి సమర్థవంతముగా పనిచేయుచు రైతులకు అవసరమగు దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక ఋణములు మంజూరు ముమ్మరముగా సాగుచున్నది.

విశాఖపట్టణం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రమారమి కోస్తాన్ధ్ర దిక్కున గల తీర ప్రాంత జిల్లాలో ఒకటి. ఈ జిల్లాను ఏజెన్సీ ప్రాంతములో 11 రెవిన్యూ మండలములుగాను, పల్లపు ప్రాంతములో 31 రెవిన్యూ మండలములుగను విభజించి 42 రెవిన్యూ మండలములు నెలకొల్పబడినవి. ఈ జిల్లా భూవిస్తీర్ణము 11,16100 హెక్టారులో సాగుభూమి విస్తీర్ణము 2,86,235 హెక్టార్లు, మిగతా విస్తీర్ణములో 4,70,835 హెక్టార్లు అడవులు, 80,140 హెక్టార్లు వ్యవసాయేతర భూములు కాగా, మిగతా విస్తీర్ణము బీడు భూములు, వళుగ్రామము వండించు భూములు, చెట్లు నాటిన విస్తీర్ణముతో నిండియున్నది.

ఈ జిల్లాలో జీవనదులు లేని కారణమున భారీ నీటిపారుదల సౌకర్యములుగాని, కాలువలుగాని లేవు. ప్రభుత్వము వారిచే రూపకల్పన గావింపబడిన గంభీరం గెడ్డ జలాశయము, కల్యాణపులోపు జలాశయము, కోణాల జలాశయము, రైవాడ జలాశయము, మరియు తాండవ జలాశయముల ద్వారా 30409 హెక్టార్ల భూమి సాగుచేయబడుచున్నది. జిల్లాలో గల మొత్తం పంట విస్తీర్ణములో 31 శాతం మాత్రమే నీటిపారుదల క్రిందయున్నది.

వ్యవసాయరంగమునకు సేవచేయు ఉద్దేశ్యముతో జిల్లాలో 111 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు పని చేయుచున్నవి. అందు మన్య ప్రాంతములో 11 సంఘములు పనిచేయుచున్నవి. ఈ సంఘముల ద్వారా గ్రామీణ, రైతాంగమునకు ఎరువతి సౌకర్యములను కలుగచేయుటకుగాను విశాఖపట్టణం కేంద్ర స్థానముగా కేంద్ర సహకార బ్యాంకు తే. 9-11-1981ది నుండి ప్రారంభించబడి పనిచేయుచున్నది. గ్రామీణ ప్రాంతములో గల వ్యవసాయ కుటుంబములు, వ్యవసాయ కూలీల కుటుంబములలో సుమారు 65 శాతం మేరకు ఈ ప్రాథమిక సహకార సంఘములలో సభ్యులుగా నమోదు కాబడి వారి కవసరమగు ఋణసౌకర్యములు పొందుచున్నారు. ముఖ్యముగా మన్య ప్రాంతములో బంగారు దుంప వ్యవసాయమునకు, పెట్టుబడుల నిమిత్తం ఋణములు యివ్వటలకు కేంద్ర సహకార బ్యాంకు ఒక నిర్ణయమును తీసుకొనియున్నది.

కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ విశాఖపట్టణంవారి ద్వారా ఏకగవాక్ష విధానము ప్రవేశపెట్టిననాటి నుండి నేటి వరకు దీర్ఘకాలికశాఖ ద్వారా, విన్నతరపు నీటిపారుదల భూమి అభివృద్ధి, ట్రాక్టర్లు, బండి, ఎడ్లు, పాడిపశువులు కొనుగోలుతోపాటు, జీడితోటలు, నీలగిరి తోటలు, మామిడి, కొబ్బరి తోటలు పెంపకం మరియు యితర కార్యములకుగాను రు. 310.65 లక్షలు బట్వాడా చేయుట జరిగినది.

పాడిపశువులు, బండి ఎడ్లు, గొర్రెల పెంపకం, దుక్కిటెడ్లు కొనుగోలు, బయోగ్యాస్ ప్లాంటు నిర్మాణము, పట్టు పరిశ్రమాభివృద్ధికి, యితర కార్యక్రమములకు సుమారు 280.00 లక్షల మధ్యకాలిక వాయిదా ఋణములు బట్వాడా చేయడమైనది. (చూ. పట్టిక.)

1989 ఖరీఫ్ సీజనులో పంట ఋణములు బట్వాడాకుగాను ప్రభుత్వము వారు నిర్దేశించిన లక్ష్యము రు. 1200 లక్షలు కాగా తే 15-9-1989 నర్కి యీ బ్యాంకు ద్వారా రూ. 1100 లక్షలు బట్వాడా చేయుట జరిగినది. ఈ నెలాఖరుకు లక్ష్యము చేరగలదు. సదరు ఋణములలో 1640 మంది గిరిజనులకు రు. 13.04, లక్షలు, 5400 మంది నిమ్నజాతుల వారికి రు. 41.23 లక్షలు పంట ఋణములు బట్వాడా జరిగినది. పంట ఋణములలో రు. 400.00 లక్షల మేరకు చెఱకు వండించు రైతులకు సహకార చక్కెర కర్మాగారముల సిఫార్సుపై బట్వాడా చేయుట జరిగినది. వ్యవసాయ పంట ఋణముల బట్వాడా బ్యాంకులను అధిగమించినది.

బ్యాంకు ప్రవేశపెట్టిన నూతన పథకాలు

గ్రామీణ ప్రాంతములలో చెఱకు నుండి బెల్లం ఉత్పత్తి రైతాంగమునకు అవసరమగు ఆర్థిక సహాయమును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల ద్వారా కలుగచేసి, సదరు మొత్తములు సభ్యులు ఉత్పత్తి చేయు బెల్లం విశాఖ జిల్లా సహకార మార్కెటింగు సంఘము ద్వారా అమ్మకము గావించి, వసూలు సరళ విధానమును ప్రస్తుత ఖరీఫ్ సీజనులో అమలు పరచడమైనది.

పాడి పరిశ్రమ

విశాఖ డైరీ ద్వారా సంకరజాతి ఆవుల కొనుగోలుకు రు. 25.00 లక్షల మేరకు ఆవుల బట్వాడా నిర్ణయించడమైనది.

కొత్త బ్రాంచీలను తెరచుట

పరిపాలనా సౌలభ్యమునకై ప్రస్తుతమున్న 23 శాఖలు గాక ఏటికొప్పాకలో ఒక శాఖను, పద్మనాభం గ్రామంలో ఒక శాఖను తెరచుటకుగాను అవసరమగు ప్రతిపాదనలు రాష్ట్ర సహకార సంఘముల కమీషనరుగారి అనుమతి కొరకు పంపించడమైనది.

బంగారు, వెండి, నగల హామీపై ఋణముల పంపిణీ

పట్టణ, గ్రామీణ ప్రజల సౌకర్యార్థము బంగారు, వెండి నగల హామీపై అప్పులు బట్వాడా చేయు పద్ధతి ప్రవేశపెట్టుటకు అవసరమగు చర్యలు గైకొనబడుచున్నవి.

సహకార సంఘముల భవన నిర్మాణము

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములకు చేతన కార్యదర్శి నివాసము-ఆఫీసు మరియు గోదాము సంఘములకు ప్రపంచ బ్యాంకువారి ఆర్థిక సహాయముతో యిప్పటికే నిర్మించుట జరిగినది. ప్రస్తావన, సంవత్సరములో మరి 18 సంఘములకు అట్టి సదుపాయము కలుగచేయుటకు ప్రతిపాదించగా రెండు సంఘముల ప్రతిపాదనలకు అనుమతి లభించినది.

సిబ్బంది సౌకర్యములు

బ్యాంకు పరిధిలో పనిచేయుచున్న సిబ్బంది పదవీ విరమణ చేసియున్న నాటికి, వారికి బ్యాంకు నుండి రావలసిన ప్రావిడెంటు ఫండు గ్రాట్యూటీ మొత్తములను ఆయా ఉద్యోగులు రిటైరు అయిన రోజునే చెల్లించు ఆచారము అమలు చేయుట జరిగినది.

బ్యాంకు సిబ్బంది సౌభాగ్యమును కాంక్షించి వారికి గృహవసతి సౌకర్యములు కలుగచేయుటకుగాను సరసమైన వడ్డీ రేట్లకు దీర్ఘకాలిక ఋణములు మంజూరు చేయుటకవసరమగు చర్యలు గైకొనబడుచున్నవి.

ప్రభుత్వ సదుపాయములు

సన్నకారు, చిన్నకారు, రైతుల సంక్షేమమే రాష్ట్ర సౌభాగ్యమని-అదే తమ ప్రభుత్వ లక్ష్యముగా నెంచిన మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టరు నందమూరి తారకరామారావుగారు ప్రవేశముగా కొన్ని రాయితీలు కల్పించినారు.

1) సహకార సంఘములలో తే 30-6-87కి ముందు వాయిదా మీరి పేరుకొనిపోయిన సభ్యులపై నిలచియున్న ఋణములు వారు తే 30-6-87ది లోగా అసలు మొత్తములు పూర్తిగా చెల్లించిన షక్షమున వారు ఆయా సంఘములకు చెల్లించవలసిన వడ్డీ మొత్తమును పూర్తిగా మాఫీ చేయుట, సదరు వడ్డీ మాఫీ మొత్తము ప్రభుత్వము వారు ఆయా సంఘములకు సబ్సిడీ రూపములో మంజూరు చేయుట జరిగినది.

2) సహకార సంఘము ద్వారా సభ్యుడు తాను తీసుకున్న పంట ఋణమును వాయిదా తేదీలోపుగా పూర్తిగా తీర్మానము అతనికి వడ్డీలో 5వ్వర శాతము రాయితీ ప్రకటించి సదరు మొత్తమును ప్రభుత్వము ఆయా సంఘములకు చెల్లించుచున్నారు.

వడ్డీ రాయితీ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము తీసుకొన్న వారిత్రాత్మక నిర్ణయము. భారతీయ జీవన స్రవంతిలో వెన్నెముక రైతన్న రైతన్నకు సడలిన వెన్నుపూసను సరిచేసి చేయూతనిచ్చుచున్న గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ తారక రామారావుగారి నిర్ణయములకు తత్సంబంధిత ఆర్థిక పెట్టుబడి సంస్థలు పూర్తి సహకారము అందించినచో వ్యవసాయరంగంలో నూతనాధ్యాయము ప్రారంభం అగుటకు, కొనసాగుటకు ఏవిధమైన సందేహములేదు.

శ్రీ వేచలపు పాలవెల్లి
బి.ఏ.బి.యల్.
అధ్యక్షులు
విశాఖజిల్లా కేంద్ర సహకారబ్యాంక్

వరుస నెంబరు	కార్యము	లబ్ధిదారులు	బట్వాడా మొత్తం	లక్షలు
1)	పాడిపశువులు	2719	84.19	,,
2)	బండి ఎడ్లు	906	43.81	,,
3)	గొర్రెల పెంపకం	1201	59.21	,,
4)	దుక్కిటెడ్లు కొనుగోలు	131	3.94	,,
5)	పందుల పెంపకం	11	0.70	,,
6)	విన్నతరపు నీటిపారుదల	219	19.92	,,
7)	బయోగ్యాస్	21	1.50	,,
8)	పట్టుపరిశ్రమ	80	2.73	,,
9)	భూమిఅభివృద్ధియితరములు	452	7.52	,,
10)	చిల్లరవ్యాపారులకు	875	57.68	,,
	మొత్తం :	6615	280.00	,,

ఓటింగ్ తర్వాత గుండెపోటుతో మృతి

తిరువనంతపురం, నవంబర్ 22 : ఇడిక్కి నియోజకవర్గంలో భాగమైన పాథనం దిట్ట పట్టణంలోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటుచేసిన వెంటనే ఒక యువకుడు గుండెపోటుతో మరణించాడు.

స్థానిక సి.పి.ఎ. శాఖ మాజీ కార్యదర్శి శ్రీ సి. ఆర్, సోమన్ (35) ఓటుచేసి బయటకు వచ్చిన తర్వాత ఛాతి నొప్పిగా వుందని ఫిర్యాదుచేశారు. ఆ తర్వాత పోలింగ్ కేంద్రంలో కుప్పకూలిపోయాడు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించినప్పటికే ఫలితం లేకపోయింది.

కాగా పాథనం దిట్టకు 30 కిలోమీటర్ల దూరంలోని శానంముడివద్ద యు.డి.యఫ్. ఎల్.డి. ఎఫ్. కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలో పార్టీ శిబిరాలను ఏర్పాటుచేయటంలో ఇరు పక్షాలు ఘర్షణకు దిగారు.

జంషెడ్‌పూర్‌లో జనతా అభ్యర్థి ఉపసంహరణ

జంషెడ్‌పూర్, నవంబరు 22 : జంషెడ్‌పూర్ నియోజకవర్గంలో పోటీలోవున్న జనతాపార్టీ అభ్యర్థి శ్రీ శశికుమార్ శుక్లా బి. జె.పి. అభ్యర్థి శ్రీ రుద్రప్రతాప్ సారంగికి అనుకూలంగా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లు నిన్న ప్రకటించారు.

వేస్ట్ ఈజ్ వెల్త్

"ఓల్డ్ ఈజ్ గోల్డ్" అన్నా రొకప్పుడు.

"వేస్ట్ ఈజ్ వెల్త్" అనక తప్పదు మరిప్పుడు. మురుగు నీరు, చెత్తా, చెదారం మూలంగా తలనొప్పి, వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్, శ్వాసకోశ జబ్బులు, చర్మవ్యాధులు ఇంకా అనేక జబ్బులు వస్తున్నాయి. అయితే ఈ మురుగునీటి విషయమై కొన్ని పద్ధతుల నవలంబించి దీనిని మరొక రూపంలోకి మార్చి సద్వినియోగం చేసుకుంటే ఇటు ఆరోగ్యం, అటు సంపద రెండూ చేకూరుతాయి. చాలా దేశాల్లో మురుగునీటిని శుద్ధిచేసి పరిశ్రమలు, వ్యవసాయం, గృహోపయోగాలకు వినియోగిస్తుండగా మనదేశంలో వ్యవసాయం, చేపల పరిశ్రమలకు వినియోగిస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికీ నాగపూర్‌లోని ఎన్.ఇ.ఇ.ఆర్.ఐ. (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) వారు అనేక పరిశోధనలను చేస్తున్నారు. మురికి నీటిని మార్పులు చేసి పండ్ల తోటలను పెంచుతోంది సంస్థ. గంగానదిలోకి పొదలబడుతున్న కాలువ్యకారకాలను కట్టియున్న కలుషిత నీటిని రీసైక్లింగ్ పద్ధతి ద్వారా మిథేన్ వాయువు నుత్పత్తి చేసి దీన్నుంచి విద్యుత్‌ను తయారు చేసి పరిశ్రమలు, గృహాలకు, వ్యవసాయానికి వినియోగించుకోవచ్చును. మురుగునీటిని శుద్ధిచేయగా వచ్చే మిగిలిన అవశేషాలు మంచి ఎరువులుగా పనికి వస్తాయి.

రసాయనిక, జీవజన్య, జీవావరణ, మూడంచెల ప్రక్రియల ద్వారా మురుగును శుద్ధి చేయవచ్చును. మొదటి పద్ధతిలో జల్లెడ తెరల శ్రేణి ద్వారా మురికినీటి నుంచి పెద్ద వస్తువులను తొలగిస్తారు. జల్లెడు ద్వారా మిగిలిన చిన్న అవశేషాలను పాడిచేస్తారు. అనేక శుద్ధిచేసే గదుల ద్వారా ఇసుక, తదితర భారమైన అవశేషాలనుతొలగిస్తారు. ఈ నీటిలో రోగాన్ని కల్గించే సూక్ష్మాంగ జీవులు , రోగాల్ని కల్గించని సూక్ష్మాంగ జీవులు అనేకం వుంటాయి. ఈ సూక్ష్మాంగ జీవులను జీవ రసాయన పద్ధతులకు గురిచేసి విడదీస్తారు. ఈ ప్రక్రియలో అధిక గాఢత ఉంటే రసాయనాలు అల్ప గాఢతలకు చేరుకుంటాయి. ద్వితీయావస్థ తర్వాత వచ్చే నీరు త్రాగేందుకు పనికి రాదు. ఇక్కడ వుండే సూక్ష్మాంగ జీవులను చంపివేయ్యాలి, రసాయనాలను పోనిలేకుండా ఉండేట్లు చెయ్యాలి.

ఈ మురుగు నీటిలో పోషక పదార్థాలు, ఖనిజ పదార్థాలు, ప్రొటీన్లు, యూరియా, నైట్రేట్లు, నత్రేట్లు ఉంటాయి. ఈ మురుగునీటి గుంటల్లో ఉండే సైటో ప్లాంక్టన్ అను సైటోసిండటిక్ సూక్ష్మాంగ జీవులకు తగినంత ప్రాణవాయువును సరఫరా చేసి ఈ మురుగును సూక్ష్మాంగ జీవులచేత జీర్ణం చేసి చివరకు సేంద్రియ పదార్థాలు, నత్రేట్‌లు, నైట్రోట్‌లు లాంటి జీవర హిత పదార్థాలను పొందవచ్చును. ఇవి వ్యవయాయానికెంతగానో ఉపయోగపడతాయి. తగు పరిమాణంలో ఉంటే (నీటిలో) చేపలకు పనికివచ్చే ఆల్గే పారిత (నాచు) మొక్కలు చక్కగా పెరుగుతాయి.

రష్యా, ఇండోనేషియా, పోలెండ్, చైనా, ఇజ్రాయిల్, హంగేరీ మొదలైన దేశాల్లో ఇళ్లనుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసి ఇందులో ఉండే పోషక పదార్థాలు, తదితర సూక్ష్మాంగ జీవుల సాయంతో చేపలను పెంచుతున్నారు. మన దేశంలో కూడా ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో వెయ్యి హెక్టార్లలో చేపలను ఈ నీటిలో పెంచుతున్నారు. మన దేశంలోని పిల్లలకు పోషకాహారం లోపం వల్లను, విటమిన్ల లోపం వల్లను అనేక జబ్బులొస్తున్నాయి. విటమిన్ 'ఎ' లోపంవలన కంటి జబ్బులు, విటమిన్ 'డి' లోపం వలన ఎముకలకు సంబంధించిన (రికెట్స్) జబ్బులొస్తున్నాయి. ఇలా బాధపడేవారికి ఆహారంలో చేపల నిచ్చి ఈ జబ్బులను నయం చేసి వారిని రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చును.

చేపల పెంపకానికి వినియోగించగా మిగిలిన శుద్ధి చేయబడిన నీటితో కేబేజీ, మొక్కజొన్న, టమాటో, వంగ, అరటి, చెరకులాంటి అనేక పంటలను పుష్కలంగా పండించి అధిక లాభాలు కూడా గడించవచ్చును. వీటిని పెద్ద పెద్ద మున్సిపాలిటీలు, కార్పొరేషన్లూ, చేస్తే చాలా ఆదాయం వస్తుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లూ ఇలా చేస్తే పట్టణవాసులపై అధిక పన్నులు వేయాల్సిన పని లేదు. ప్రభుత్వాలను నిధులకోసం చేతులు చాచనక్కరలేదు.

ఇళ్లనుంచి వెలువడే మురుగునీటిలో నట్టు, ఖనిజపదార్థాలు, కొన్ని రకాల ఆహారపదార్థాలు, పేపరు, మురికి ఎక్కువగా కలుస్తుంటాయి. వీటిలో సగానికి పైగా ఉండేది కర్బన సంబంధమైన రసాయనాలే! ఇంకా వాటిలో అనేక రకాల పోషక పదార్థాలుంటాయి. వీటిని వేరు చేయగా మిగిలే బురద మడ్డితో భూమిని సారవంతంచేసి పంటలను బాగా పండించ వచ్చును. మన దేశంలో సుమారు 150 పట్టణాలు, నగరాలు మురికినీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్నాయి. కాగా అనేక పట్టణాలు మురుగునీటిని నదులు, కాలువలలోకి పంపి వృధా చేస్తున్నారు.

మహా నదులు శుద్ధి చేస్తామనే కంటే పాలాలకు అధిక మొత్తంలో ఎరువులు వాడి నేలను కలుషితం చేసేకంటే ఈ పద్ధతి చాలా మేలు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ బిల్లులతోగొల్లమనేకంటే ఈ పద్ధతి ఆదాయాన్ని తెచ్చి పట్టణాలను సర్వ స్వతంత్రులు చేసి పట్టణ స్వరాజ్యాన్ని నమకూర్చుకోవచ్చును.

ఇప్పటికే ఈ మురుగు నీటిని నిరపాయకరంచేసి దొరంగాబాద్ (మహారాష్ట్ర)కు చెందిన రైతులు వేరుశనగ, టమాటో, కంది పంటలు పండించి అధిక లాభాలుగడిస్తున్నందులకు వారినెంతైనా అభినందించాలిసిందే ! ఇక్కడి నీటిలో సెల్యులోజ్, కార్బోహైడ్రేట్లు, క్రొవ్వులుంటున్నాయి. ఈ మురుగును శుద్ధి చేసేందుకు మురుగు నివారణ యంత్రాల నుపయోగించి బాక్టీరియా, మొక్కలు, పంగై, జూప్లాంక్టన్ నాచు మొక్కలను నైట్రోజన్, పొటాషియం, ఫాస్పరస్‌లుగా మార్చవచ్చును.

మూడవరకం ప్రక్రియలో అధిక శ్రమ, అధిక డబ్బు ఖర్చవుతాయి. అయితే గుర్రపు డెక్క ఆకు ఇండ్ల నుంచి, పరిశ్రమలనుంచి వచ్చే కలుషిత పదార్థాలను ఇట్టే స్వాహా చేసి నీటిని 75 శాతం నుంచి 90 శాతం వరకు శుద్ధి చేస్తుంది. ఇంకా నైట్రోజన్, ఫాస్ఫర్స్‌లనే కాకుండా వాటికి సంబంధించిన రసాయనా (కలుషిత)లను కూడా పీల్చుకొంటుంది. రేడియో ధార్మికత ఉండే కలుషితాలను సైతం తీసుకుంటుంది గుర్రపుడెక్క ఆకు. అందుకే దీనిని ఎరువుగా, బయోగ్యాస్‌గా చక్కగా వాడుకోవచ్చును.

అయితే మురుగునీరు అత్యంత ప్రమాదకరము. ఇది నీటిని కలుషితం చేయుటే కాదు, అనేక రోగాలకు దారితీస్తుంది. మురుగును నివారించే యంత్ర సముదాయాల్లో రెండు పద్ధతుల ద్వారా అంటే మైక్రో బయల్ (జీవరసాయన) విధానం ద్వారా పాథోజనిక్ పొల్యూషన్‌ను, రసాయనిక విధానం ద్వారా పాథోజన్స్ (రోగాన్ని కల్గించే సూక్ష్మాంగ జీవులు) ను తొలగించవచ్చు. బట్టల నట్టుల నీరు, ఆవనూనె, మిర్చి, ఉల్లిపాయలు, డి.డి.టి, మూలంగా మరుగునీటిలో ఉండే అనేక సూక్ష్మాంగ జీవులు చనిపోతున్నాయి. దొరంగాబాద్ పరిశోధకుల ప్రకారం మురుగు నీటిని శుద్ధి చేశాక లభించే నీటిలో ఉండే సూక్ష్మాంగ జీవులు నైట్రోజన్ ఫిక్సర్లను వృద్ధి చేస్తున్నాయి. ఇవి అటు వ్యవసాయ రంగానికి, మత్స్య పరిశ్రమకు ఎంతో ఉపయోగకరం. "కాదేదీ కవిత కనర్హం" అన్నట్లుగానే, "కాద

ఒరులేయవి యొనరించిన నపకార మప్రియము తన మనంబునకు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

కూలిన కుడ్యం

ఉభయ జర్మనీల ఉదంతం ఉత్కంఠ కలిగిస్తున్నది.

వేరుకుంపట్లు పెట్టుకొన్న అన్నదమ్ముల కుటుంబాలు తిరిగి నమస్తే కుటుంబంగా మారిన సందర్భాలు అరుదు. కాని, ఇప్పుడు మన ఎట్టఎదుట రెండు దాయాది దేశాలు తమ మధ్య ఉన్న అడ్డుగోడను కూల్చివేసుకున్న ఒక చారిత్రిక సన్నివేశం రూపుదిద్దుకొన్నది.

బెర్లిన్ మహానగరాన్ని పశ్చిమ, తూర్పు జర్మనీల మధ్య విభజిస్తూ ఇరవై ఎనిమిది సంవత్సరాలక్రితం నిర్మితమైన బెర్లిన్ గోడ ధ్వంసమై పోయిన దృశ్యం మానవాళి ఎన్నటికీ మరచిపోలేనిది. ఇది రెండుదేశాలమధ్య కూలిన గోడకారు, రెండు వ్యవస్థలమధ్య కృంగిన అడ్డుగోడ అని అనడం తొందరపాటే అవుతుందేమోకాని, పెట్టుబడిదారీ, సోషలిస్టు వ్యవస్థలమధ్య తగ్గుతున్న దూరానికి, చెరుగుతున్న సరిహద్దుకు ఈ కూలిన బెర్లిన్‌గోడ ఒక సంకేతమని చెప్పవచ్చు.

పోలెండ్, హంగరీ, బల్గేరియా, తూర్పు జర్మనీ - సోవియట్ అగ్రనేతృత్వంలోని సోషలిస్టు బ్లాక్‌లో కమ్యూనిస్టు పార్టీల నిరంకుశ పాలనపైన, వైవిధ్యరహితమైన, రసహీనమైన జీవనశైలిపైన వెల్లుబికిన ప్రజాకోటి నిరసనకు ఈ నాలుగు దేశాలలో పరిణామాలు ప్రబల నిదర్శనాలని చెప్పవచ్చు. ప్రపంచంలోని సగం జనాలాను, అర్థభూగోళాన్ని శాసిస్తున్న సోషలిస్టు వ్యవస్థలో కల్లోల తరంగాలు ఉత్పన్నమైనాయన దానికి ఇవి తిరుగులేని ఉదాహరణలు. అయితే దీనిని సోషలిస్టు వ్యవస్థ ఆత్మాహననంగా పరిగణించడానికి వీలులేదు. కమ్యూనిస్టు సిద్ధాంతం, సోషలిస్టు ఆర్థిక సూత్రం పరాజయమార్గం పట్టాయని ఒకనాటికి పెట్టుబడిదారీ వ్యవస్థదే గెలుపుఅెండా కాగలదనే ఒక పాక్షికమైన అభిప్రాయానికి రావడానికి వీలులేదు. సోషలిస్టు కూటమిలోని దేశాల పాలకులు ఇంతకాలం అవలంబిస్తూవచ్చిన స్టాలినిస్టు నిర్బంధ విధానాల వోటమిగానే దీనిని పరిగణించవలసి ఉంది. తూర్పు జర్మనీని అప్రతిహతంగా పాలించిన ఎరిక్‌హోనేకర్ నిర్బంధపాలనా శైలికి నిరసనగానే అక్కడి ప్రజానీకం పశ్చిమంవైపు పరుగులు తీశారని భావించవలసి వుంది. ఈవిధంగా సోషలిస్టు ప్రపంచంలో నిర్బంధానికి, దిగ్బంధానికి స్వస్తి చెప్పించి, బిగి పిడికిలిని సడలింపజేసే స్వేచ్ఛావాయువులను ప్రసరింపజేసిన మనత నిస్సందేహంగా సోవియట్ అధ్యక్షులు మిఖాయిల్ గోర్బచెవ్‌కే చెందుతుంది. కూడు, గూడు, గుడ్డకంటే మనిషి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకే అధిక ప్రాధాన్యం ఇస్తాడనే సంగతి తూర్పు యూరపు దేశాలలో నేటి పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

హన్నా వానికి పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఏమంత మనంగా లేదు. వెల్లువకట్టి వస్తున్న తూర్పు జర్మనులకు తగిన ఆశ్రయాన్ని, ఉపాధిని కల్పించగల శక్తిసామర్థ్యాలు పశ్చిమ జర్మనీకి లేవు. ఆరుకోట్లదాకా వున్న పశ్చిమ జర్మనీ జనాభాలో ఇరవై లక్షలమంది నిరుద్యోగంతో బాధపడుతున్నారు. తమ ప్రజలకే తగినంత ఉపాధి కల్పించలేకపోతున్న పశ్చిమ జర్మనీ తూర్పు జర్మనీ నుంచి వస్తున్న శరణార్థులకు ఏవిధంగా బతుకుదారి చూపించగలుగుతుంది? తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీలోనికి తరలివస్తున్న ప్రజలు క్షుద్బాధతో, అన్నార్తులై వస్తున్నవారు కాదు. తూర్పుజర్మనీలో తిండికి, తలదాచుకోను నీడకే కోరాలేదని, జీవనభద్రతకు కొరతలేదని అలా వస్తున్న శరణార్థులే చెప్పుకొంటున్నారు. వీరు స్వంత కార్లలో తూర్పునుంచి పశ్చిమానికి తరలిపోతున్నారు. పొట్ట చేతపట్టుకొని పోతున్నవారు కాదు. మానసిక స్వేచ్ఛకోసం వెతుక్కొంటూ వెళుతున్నవారే. కాకపోతే పోటీ వాణిజ్య వ్యవస్థలో కోటీశ్వర్లుకావాలని కలలు కంటున్నవారు కావచ్చు.

తూర్పు జర్మనీ జనసంఖ్య ఒక కోటీ డెబ్బయి లక్షలు. ఇందులో ఏడినుంచి ఇరవై లక్షల మంది వలస రావచ్చని పశ్చిమాధీశులు ఆశిస్తున్నారు. అయితే తూర్పు నుంచి పశ్చిమానికి వస్తున్న వారంతా పశ్చిమంలో స్థిరనివాసం ఏర్పరుచుకోరని, వారిలో పెక్కుమంది పశ్చిమ జర్మనీలో ఉన్న పరిస్థితులను పరిశీలించి, మళ్లీ తూర్పు జర్మనీకి వెళ్లిపోతారని భావించవచ్చు. తూర్పు జర్మన్ కమ్యూనిస్టు పాలకుల కారిన్యం కరిగి, ప్రజాస్వామిక వ్యవస్థ వేళ్లూనుకోవటం ప్రారంభిస్తుందని వారు ఆశిస్తున్నారు. ముఖ్యంగా భావప్రకటనా స్వేచ్ఛ, నైపుణ్యానికి, తెలివితేటలకు ప్రోత్సాహమిచ్చి పెద్దపీట వేయటం వంటి పద్ధతులు చోటు చేసుకోవాలని వీరు కోరుకుంటున్నారు.

ఎరిక్ హోనేకర్ శకం అంతం కావటంతోనే తూర్పు జర్మనీ పాలకులలో వివేకోదయం కలిగిందని రూడీ అయింది. నూతన పాలకుడు ఎగోన్ క్రెంజ్ కూడా హోనేకర్ అనుయాయి అయినప్పటికీ దేశంలో మారిన పరిస్థితులను అవగాహన చేసుకొని ఆయన కమ్యూనిస్టు కారిన్యాన్ని విడనాడుకొంటారని ఆశించవచ్చు.

ప్రజలమీద నిరంతరం ప్రేల్లాడుతూ వచ్చిన నిఘా ఇడ్డాన్ని తొలగించితే తూర్పు జర్మన్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకొంటారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరిపిస్తామని క్రెంజ్ నాయకత్వంలోని కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ఒక ప్రణాళికను ప్రకటించింది. దేశంలో భావ ప్రకటన, సమాచార స్వేచ్ఛకు తావు కల్పిస్తామని కూడా ఈ ప్రణాళిక హామీ ఇచ్చింది. ఇదే జరిగితే పశ్చిమంలో కూడా కానరాని నిజమైన ప్రజాస్వామ్యం తూర్పు జర్మనీలో నెలకొనడానికి ఆస్కారం కలుగుతుంది. కూడు, గూడు, గుడ్డతో బాటు నిర్భీకత, స్వేచ్ఛ దొరికితే అంతకంటే కావలసింది ఏముంటుంది ? అది భూతల స్వర్గమే అవుతుంది. అయితే పరమ నిరంకుశత్వానికి అలవాటువడిపోయిన తూర్పు జర్మనీ పాలకులు అలు వంటి స్వేచ్ఛను తమ ప్రజలకు ప్రసాదించలేరనే భయాలు ఇంకా గాఢంగా వ్రేళ్లూనికొని ఉన్నాయి.

తూర్పు జర్మనీ నుంచి ప్రజల వలస ప్రారంభమయిందో లేదో, బెర్లిన్ గోడ కూలిపోవటం మొదలయిందో లేదో ఉభయ జర్మన్‌ల పునరేకీకరణ గురించి పెద్ద యెత్తున ఊహాగానాలు ఆరంభమయ్యాయి. రెండు జర్మనీలు కలిసిపోయి, జర్మనీ గడ్డపై సోషలిజానికి నూకలు చెల్లిపోతాయని పాశ్చాత్య శక్తులు ఎగిరి గంతులు వేస్తున్నాయి. అదే సమయంలో ఐక్య జర్మనీ పాశ్చాత్య దేశాలన్నింటికంటే బలమైన శక్తిగా అవతరించి అడాల్ఫ్ హిట్లర్ నాటి అపాంకారాన్ని నింపుకొంటుందనే భయం కూడా పాశ్చాత్య దేశాలలో గూడుకట్టుకొన్నది. ప్రత్యర్థి వ్యవస్థమీద అక్కసుతో ఉన్నవళంగా ఉభయ జర్మనీలు ఏకంకావాలని కోరుకోవడంలో ఏమాత్రం ఔచిత్యం లేదు. తూర్పు జర్మనీనుండి బయలువడి వచ్చిన వారు వాణిజ్య పోటీలో తమ స్థానం ఎక్కడో తెలుసుకొన్న తర్వాత తిరిగి స్వదేశంవైపు అరులు చాచవచ్చు. అలాగే తూర్పు జర్మనీలో స్వేచ్ఛాయుతమైన వాతావరణం ఏర్పడిన తర్వాత అక్కడి ప్రజలు ఆ వ్యవస్థనే కలకాలం కోరుకోనూవచ్చు.

అబ్బూరి కమలాదేవి పరిచయం అబ్బురమే!

అక్టోబర్ 24 సాయంత్రం హైదరాబాద్ దూరదర్శన్‌వారు ప్రముఖ రంగస్థల నటి శ్రీమతి అబ్బూరి కమలాదేవిని పరిచయం చేసారు. ఈ కార్యక్రమం మమ్ము బాగా ఆకట్టుకుంది. ఇంత పెద్ద వయసులో కూడా ఆమె పౌరాణిక నాటకాలలోని పద్యాలు ఎంతో మధురంగా పాడారంటే తమ రోజుల్లో ఆమె ఇంతెంత మధురంగా మనోరంజకంగా పాడేవారో!?

ఇటువంటి గొప్ప గొప్ప కళాకారులు నేడు మన రాష్ట్రంలో మారుమూల గ్రామాలలో ఎందరో ఉన్నారు. వారినందరిని కూడా హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రంవారు పరిచయం చేయాలని మనవి చేసుకుంటున్నాము.

న్యాయపతి రమేష్‌బాబు
హైదరాబాద్

జనఘోష

ఈ సంవత్సరపు గొప్ప జోక్

ఇటీవల నొక బహిరంగసభలో సినీ నటుడు మురళీమోహన్ మీ ఓటు 2 రూ.ల. కియ్యమన్నపుడు అన్నకో, సారా పోసే రాజీవ్‌కో ఆలోచించండనటం ఈ సంవత్సరపు గొప్ప జోక్.

వారుణి వాహిని ప్రవేశపెట్టింది, పేద పిడికి విస్కీ కొట్లకు లైసెన్సు లిచ్చింది, ఎన్నికి ఆదాయం వందలు కోట్లు పెంచామని మనంగా చెప్పకున్నది తెలుగుదేశ ప్రభుత్వం కాదా? అది అన్నగారు తాగిస్తున్న సారా కాదా? సారా ఆదాయంతో కుటుంబాలు నాశనంచేస్తూ ప్రభుత్వం నడుపుతున్నది సంక్షేమ రాజ్యమా? సారా రాజ్యమా?

ఎ. కుమార్‌స్వామి,
నిడదవోలు.

54/53 ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీలు!

హైద్రాబాదు టు మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కు జనరల్ బోగీలు ఉన్నవి సరిపడవు. అదనపు బోగీ తగిలించినయెడల ప్రయాణీకులకు ఎంతో మేలు చేసినవాళ్లు అవుతారు.

ఏనాడో నిర్ణయించిన జనరల్ బోగీల సంఖ్య ఈనాటి ప్రయాణీకుల రద్దీకి సరిపోవు! సంబంధించిన అధికారులు దీనిని వాస్తవిక దృష్టితో ఆలోచించాలి. ప్రయాణీకుల అవసరాన్ని పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలి!

షేక్ మస్తాన్,
విజయవాడ.

దేశరాజకీయాలకు కేంద్రస్థానం లోక్‌సభ

లోక్‌సభ దేశ రాజకీయాలకు కేంద్ర స్థానం. లోక్‌సభ రాజకీయ స్వరూపం దేశంలోని రాజకీయ పార్టీల బలా బలాలమీద ఆధారపడి ఉంటుంది. లోక్‌సభ కార్యసాధకత్వం, సమర్థతల మీద దేశ ప్రగతి, స్థిరత్వం ఆధారపడి ఉంటాయి. లోక్‌సభ ప్రజా ప్రతినిధుల సభ కాక ప్రజల సార్వభౌమత్వానికి చిహ్నం. రాజ్యాంగం ప్రకారం మొదటి లోక్‌సభ సంఖ్యాబలం 500 దాటి ఉండేది కాదు. 31వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా లోక్‌సభ సంఖ్యాబలం 545 దాటరాదు. ప్రస్తుతం లోక్‌సభ స్థానాల సంఖ్య 542. రం 542 స్థానాల్లో 525 స్థానాల్లో రాష్ట్రాలకు చెందినవారు కాగా 17స్థానాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారికి కేటాయించారు. మొత్తం స్థానాల్లో 79 స్థానాలు షెడ్యూల్ కులాలవారికి, 40స్థానాలు షెడ్యూల్డ్ తెగల వారికి రిజర్వ్ చేయడం జరిగింది. 42వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 2000 సంవత్సరం వరకు లోక్‌సభ సంఖ్యాబలం 542కి పరిమితమై ఉంటుంది.

లోక్‌సభ సభ్యులు సాధారణ ఎన్నికల ద్వారా వయోజన ఓటింగ్ పద్ధతిపై రాష్ట్రాలనుంచి, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికవుతారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు కేటాయించిన స్థానాల్లో ఆ కులాల తెగలకు చెందిన పౌరులే పోటీ చేస్తారు. అవసరాన్నిబట్టి రాష్ట్రపతి ఆంగ్లో ఇండియన్‌లను ఇద్దరికి మించకుండా లోక్‌సభకు సభ్యులుగా నియమిస్తారు.

లోక్‌సభ సభ్యుడు భారత పౌరుడై, 25సంవత్సరాలు నిండినవాడై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఆదాయాన్నిచ్చే పదవుల్లో లేనివాడై, పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలు కలవాడై ఉండాలి.

రాజ్యాంగం 101(2)వ ప్రకరణం ప్రకారం ఒక వ్యక్తి ఒకే సమయంలో లోక్‌సభలో, రాజ్యసభలో సభ్యుడుగా ఉండరాదు. అట్లాగే పార్లమెంట్ సభ్యుడిగా, రాష్ట్ర శాసనసభ్యుడిగా, ఒకే కాలంలో ఉండరాదు. పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయకపోతే పార్లమెంట్ సభ్యత్వాన్ని కోల్పోతాడు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కింది పరిస్థితులు ఒక వ్యక్తిని లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా చేస్తాయి.

1. ఎన్నికల నేరానికై కోర్టు/ఎలక్షన్ ట్రిబ్యునల్ దోషిగా నిర్ణయించి ఉంటే.
2. ఏ నేరానికైనా రెండు సంవత్సరాలకు పైబడ్డ కాలానికి కోర్టు శిక్షించి ఉంటే.
3. తన ఎన్నికల ఖర్చుల వివరాలు ఎన్నికలైన తర్వాత నిర్ణీత కాలంలో ప్రభుత్వానికి సమర్పించకుండా వుంటే.
4. ప్రభుత్వ సర్వీస్ నుంచి లవసీతి, అవిధేయత, కారణంగా బర్తరఫ్ అయి వుంటే.
5. ప్రభుత్వానికి అధిక ప్రయోజనం ఉన్న కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా, మేనేజింగ్, ఏజెంట్‌గా, లాభసాటి ఉద్యోగిగా వుంటే.
6. ప్రభుత్వ కంట్రాక్టులు, ప్రభుత్వ సేవల నిర్వహణల్లో స్వప్రయోజనాసక్తి వుంటే.

ప్రతి లోక్‌సభకాల పరిమితి మొదటి సమావేశం నుండి 5సంవత్సరాలు. వివిధ లోక్‌సభల మొదటి సమావేశ తేదీలు. 26.1.1950 రాజ్యాంగ నిర్మాణ సభ తాత్కాలిక పార్లమెంట్‌గా మారు.

13.5.1952 మొదటి లోక్‌సభ మొదటి సమావేశం.

10.5.1957 రెండో లోక్‌సభ మొదటి సమావేశం.

16.4.1962 మూడో లోక్‌సభ మొదటి సమావేశం.

16.3.1967 నాలుగో లోక్‌సభ మొదటి సమావేశం.

23.3.1971 ఐదో లోక్‌సభ మొదటి సమావేశం.

25.3.1977 ఆరో లోక్‌సభ మొదటి సమావేశం.

9.1.1980 ఏడో లోక్‌సభ మొదటి సమావేశం.

15.1.1985 ఎనిమిదో లోక్‌సభ మొదటి సమావేశం.

కాలపరిమితికి ముందే ప్రధానమంత్రి సలహా మీద రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేయవచ్చు. రాష్ట్రపతి రద్దు చేసిన విషయాన్ని న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీలులేదు. 1970 డిసెంబర్‌లో, 1979 ఆగస్టులో ఇలా జరిగింది. లోక్‌సభ కాలపరిమితి అత్యవసర పరిస్థితిలో ఒక సంవత్సరం వరకు పొడిగించవచ్చు. అత్యవసర పరిస్థితి ఆరు నెలలకు మించి పొడిగించరాదు.

42వ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ కాలపరిమితిని 5సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల వరకు పొడిగించడం జరిగింది. 43వ రాజ్యాంగ సవరణ తిరిగి 5 సంవత్సరాలకు తగ్గించింది. లోక్‌సభ రద్దయినప్పుడు దాని ముందున్న బిల్లులన్నీ రద్దయినట్లే. రాజ్యసభ ఆమోదం పొంది లోక్‌సభ ఆమోదం కోసం వేచి వుండే బిల్లులు, లోక్‌సభ ఆమోదం పొంది రాజ్యసభ ఆమోదం పొందకుండా రాజ్యసభ ముందున్న బిల్లులు రద్దు కావు. లోక్‌సభ, రాజ్యసభల మధ్య అంగీకారం కుదరకుండా రెండూ సభల సంయుక్త సమావేశంలో చర్చకు పెట్టడానికి రాష్ట్రపతి నిర్ణయించినబిల్లులు కూడా రద్దు కావు. లోక్‌సభ పద్దులు రద్దు కావు. రెండూ సభల ఆమోదం పొంది రాష్ట్రపతి ఆమోదానికి పంపిన బిల్లుల స్థితి లోక్‌సభ రద్దుతో ఏమవుతాయి అనే ప్రశ్నకి జవాబు?

లోక్‌సభ కార్యక్రమాల నిర్వహణకు లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా, మరొకరిని డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకొంటారు. స్పీకర్ పదవీ కాలము 5సంవత్సరాలు. లోక్‌సభ సభ్యత్వం పోగొట్టుకున్న వ్యక్తి స్పీకర్‌గా కొనసాగటానికి వీలు లేదు. పదవికిరాజీనామా చేసే స్వేచ్ఛ ఉంది. 14రోజుల నోటీసుతో ఆయన మీద అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదిస్తే ఆయన పదవి నుంచి తొలగుతాడు. లోక్‌సభలో జరిగే స్పీకర్ ఓటింగ్‌లో ఆయన పాల్గొనడు. కాని సభ్యులు సమంగా చీలినపుడు ఆయన నిర్ణాయకపు ఓటు వేస్తాడు. లోక్‌సభ నాయకునితో సంప్రదించి సభా కార్యక్రమాలు నిర్ణయిస్తాడు.

లోక్‌సభ సంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశం కావాలి. ఒక సమావేశానికి మరో సమావేశానికి మధ్య కాలం ఆరునెలలకు మించకూడదు. సమావేశం కావలసిన సమయానికి లోక్‌సభ రద్దయి వుంటే ఈ నిబంధన వర్తించదు. 352వ ప్రకరణం కింద జారీ చేసినప్రకటనను వ్యతిరేకించే ఉద్దేశ్యంతో లోక్‌సభ సభ్యుల్లో 1/10 వంతు సభ్యులు రాతపూర్వకముగా కోరితే లోక్‌సభ సమావేశం కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. లోక్‌సభ సాధారణంగా సంవత్సరంలో మూడుసార్లు సమావేశమవుతుంది.

1) బడ్జెట్ సమావేశం (ఫిబ్రవరి-మే)
2) వర్షాకాల సమావేశం (జులై-ఆగస్ట్)
3) శీతాకాల సమావేశం(నవంబర్- డిసెంబర్)

రాజ్యసభ బడ్జెట్ సమావేశం రెండు దఫాలుగా ఉంటుంది. అందువల్ల రాజ్యసభసంవత్సరంలో నాలుగుసార్లు సమావేశమవుతుంది.

లోక్‌సభ సమావేశానికి కనీసం 1/10 మంది సభ్యులు కోరం ఉండాలి. 42వ రాజ్యాంగ సవరణ చట్టం కోరంలో మార్పులు చేసింది కాని తిరిగి 44వ రాజ్యాంగ సవరణ చట్టం పూర్వపు స్థితిని నెలకొల్పింది.

సాధారణంగా పార్లమెంట్‌కుండే అధికారాలే పార్లమెంట్ ద్విసభల్లో ఒక సభ అయిన లోక్‌సభకి ఉన్నాయి. లోక్‌సభకు ప్రత్యేక అధికారాలు చాలా తక్కువ. లోక్‌సభ అధికారాలు 3రకాలు.

1) రాజ్యసభతో కలిసి నిర్వహించే అధికారాలు.
2) ప్రత్యేకంగా లోక్‌సభ నిర్వహించే అధికారాలు.
3) రాజ్యసభవలె వేరుగా నిర్వహించే అధికారాలు.

1. కేంద్ర జాబితాలోని అంశాల మీద, ఉమ్మడి జాబితాలోని అంశాల మీద, కేంద్ర ఉమ్మడి, రాష్ట్ర జాబితాల్లో లేని అంశాల మీద చట్ట నిర్మాణంలో రాజ్యసభతో భాగస్వామ్యం.
2. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర జాబితాలోని ఒక అంశంపై రాజ్యసభ 2/3 సభ్యుల మెజారిటీతో పార్లమెంట్ చట్టం చేయాలని నిర్ణయిస్తే, అట్టి చట్ట నిర్మాణంలో భాగస్వామ్యం.
3. రెండు లేక అంతకన్నా ఎక్కువ రాష్ట్రాల శాసనసభలు తమ తరపున రాష్ట్ర జాబితాలో ఒక అంశంపై పార్లమెంట్ చట్టం చేయాలని నిర్ణయించినప్పుడు అలాంటి చట్ట నిర్మాణంలో భాగస్వామ్యం.
4. 352వ ప్రకరణం కింద అత్యవసర పరిస్థితి ప్రకటనలో భాగస్వామ్యం.
5. 356వ ప్రకరణం కింద రాష్ట్రాల్లో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందనే ప్రకటనలో భాగస్వామ్యం.
6. ప్రత్యేకంగా రాజ్యాంగం పేర్కొన్న అంశాలపై చట్ట నిర్మాణంలో భాగస్వామ్యం. సాధారణంగా విభిన్న అంశాలపై చట్టాలు లోక్‌సభ, రాజ్యసభ కలిసి చేస్తాయి. చట్టానికి తుది రూపమైన బిల్లు ఏ సభలోనైనా ప్రారంభం కావచ్చు. ఒక సభ అంగీకారం తర్వాత బిల్లును రెండవ సభ అంగీకరిస్తుంది. రెండు సభల మధ్య అంగీకారం కుదరనప్పుడు రాష్ట్రపతి రెండు సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తాడు. స్పీకర్ అధ్యక్షతన సంయుక్త సమావేశంలో మెజారిటీ ఓటుతో బిల్లు మరి రూపాన్ని పొందుతుంది. 1982 వరకు సంయుక్త సమావేశాలు రెండుసార్లు జరిగాయి.

రాజ్యసభతో కలిసి చట్టాలు చేసే అధికారంతో పాటు, రాజ్యసభ ప్రమేయం లేకుండా కొన్ని అంశాలపై అధికారం లోక్‌సభకు ఉంది. ఒకవేళ రాజ్యసభ ప్రమేయంఉన్నా లేకా అధికారం లోక్‌సభకు ఉంది. ఇలాంటి అంశాలు.

1. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక, తొలగింపు.
2. మంత్రి మండలిపై నియంత్రణ.
3. ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణ
4. లోక్‌సభ స్థానాల్లో ఖాళీల ప్రకటన.
5. 352 ప్రకరణ కింద జారీ అయిన అత్యవసర ప్రకటన అనంగీకారం.
6. లోక్‌సభ నుండి సభ్యుల బహిష్కరణ, బహిష్కరణ రద్దు. ఉదా:- 1978 లో ఇందిరాగాంధీని లోక్‌సభ నుండి బహిష్కరించారు. 1980లో బహిష్కరణ తొలగింపబడింది.
7. లోక్‌సభ హక్కుల ఉల్లంఘనపై జైలు శిక్ష విధింపు.
8. లోక్‌సభ కార్యనిర్వహణకై తగు నియమావళి రూపకల్పన, రద్దు, ఉదా:- అత్యవసర పరిస్థితిలో లోక్‌సభ కార్యనిర్వాహక నియమావళిని మార్చటం జరిగింది.

రాజ్యసభ, లోక్‌సభ విడివడిగా అంగీకరిస్తూ తీర్మానాలు చేసే అంశాలు కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు రాష్ట్రపతి అభిశంసన, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల తొలగింపు, 352, 356, 360 రాజ్యాంగ ప్రకరణల కింద జారీ అయ్యే ప్రకటనల ఆమోదం. ఉపరాష్ట్రపతి తొలగింపు. ఈ అంశాలన్నిటిపై లోక్‌సభ, రాజ్యసభ విడివడిగా తీర్మానాలు చెయ్యాలి.

తొమ్మిదో లోక్‌సభ ఎన్నికల క్రమం సాగుతున్న సమయాన, అసలు లోక్‌సభ మన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలో నిర్వహించగల పాత్రను, దాని అధికారాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండడం సహజమే. లోక్‌సభకు ఉన్న అధికారాలను వివరిస్తున్నారు సామాజిక శాస్త్రవేత్త, ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ సంచాలకుడు పి. సత్యనారాయణ

ఎందరినో కుబేరులుగా మార్చిన 'పార్లె'

రమేష్ చౌహాన్ తన వ్యాపార జీవిత రంగంలో ఎన్నో అద్భుత విజయాలను పొందించారు. తన సంస్థ 'పార్లె' అనేక మందిని కోట్ల్రీశ్వరులుగా మార్చివేసిందని ఆతను విజయ గర్వంగా చెప్పకుంటారు. నాలుగు దశాబ్దాల నుండి అంటే జయంతిలాల్ చౌహాన్ 'పార్లె ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థను ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు విజయ పరంపరలను వ్యాపారరంగంలో చవిచూస్తూ వస్తున్నది. అతని కలల మేరకు జయంతిలాల్ కుమారులైన ప్రకాష్, రమేష్ చౌహాన్‌లు సంస్థను ఎంతో ముందుకు తీసుకు వెళ్లారు.

ఇప్పటి వరకు దేశంలోనూ, బయట దేశాలలోను 60 బాటిలింగ్ కంపెనీలను ఏర్పాటు చేశారు. బయట దేశాలలో ఏర్పాటు చేసిన 8 బాటిలింగ్ కంపెనీలో 4 నైజీరియాలోను, మూడు గల్ఫ్ దేశాలలోను, ఒకటి అమెరికాలోను వున్నాయి.

'లిమ్కా'ను తయారుచేసే బాటిలింగ్ ప్లాంట్‌ను తాష్కెంట్‌లో ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రష్యాలో అరు, జెకోస్లావేకియాలో రెండు బాటిలింగ్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేయడానికి రమేష్ చౌహాన్ ప్రయత్నిస్తున్నాడు.

భారతదేశంలో తయారవుతున్న శీతల పానీయాల్లో 'పార్లె'సంస్థ నుండి ఉత్పత్తి అవుతున్న వాటికే ఎక్కువ డిమాండ్‌వుంది. ప్రస్తుత మార్కెట్‌లో రం సంస్థ 'పానియాల'కు 50 శాతం పైగా డిమాండ్ వుంది. ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన 'మహాకోలా' మార్కెట్‌లో

రమేష్‌చౌహాన్

వివరీత సంచలనం సృష్టించింది. కొత్త ఫార్ములాతో తయారయిన 'థమ్స్ అప్' మహాకోలా డిల్లీలో ఎదురెత్తు అమ్మకాలను ఎక్కువగా సాధించింది. ఈ విజయానికి కారణం, కొత్తరుచి, అదనంగా 50 మి.లీ. పానీయం సీసాలో వుండటం. రం విజయంతో, ఇదే ప్రయోగాన్ని గోల్డ్‌స్పాట్ పైన ప్రయోగిస్తున్నారు. 50 మి.లీ. పానీయాన్ని అదనంగానింపి "జంబో" అని మార్కెట్‌లోనికి ప్రవేశపెట్టారు. 'పార్లె' సంస్థ మొదట ప్రారంభించింది. 'గోల్డ్ స్పాట్'తోనే రం సంస్థ 1951లో ఏర్పడింది.

'మాజా' బ్రాండ్ పేరుతో వున్న పండ్లరసాలకు విదేశాలలో మంచి అమ్మకాలు వున్నాయి. మధ్య ఆసియాలో, మార్కెట్‌లో వున్న ప్రధాన పానీయాలలో ఇరికూడా పోటీ చేసుకున్నాయి. మాజా బ్రాండ్ పేరుతో తయారవుతున్న వాటిలో మామిడి, జామ, పొప్పాయి, అతిపండ్ల రసాలు వున్నాయి. ఇవన్నీ కంపెనీలను ఏర్పాటు చేశారు. బయటి దేశాలలో ఏర్పాటు చేసిన 8 బాటిలింగ్ కంపెనీలో 4 నైజీరియాలోను, మూడు గల్ఫ్ దేశాలలోను, ఒకటి అమెరికాలోను వున్నాయి.

'లిమ్కా'ను తయారుచేసే బాటిలింగ్ ప్లాంట్‌ను తాష్కెంట్‌లో ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రష్యాలో అరు, జెకోస్లావేకియాలో రెండు బాటిలింగ్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేయడానికి రమేష్ చౌహాన్ ప్రయత్నిస్తున్నాడు.

భారతదేశంలో తయారవుతున్న శీతల పానీయాల్లో 'పార్లె'సంస్థ నుండి ఉత్పత్తి అవుతున్న వాటికే ఎక్కువ డిమాండ్‌వుంది. ప్రస్తుత మార్కెట్‌లో

పార్లె ఉత్పత్తులు

హాలండ్‌లో బాటిలింగ్ అయి అమెరికా, కెనడా, బ్రిటన్, బెల్జియం, కర్‌బియన్ దీవులకు ఎగుమతి అవుతాయి. ఈ ప్రాంతాలన్నింటిలో కూడా బాటిలింగ్ యూనిట్లను నెలకొల్పాలనే ఆశతో పార్లె సంస్థ వున్నది.

రమేష్ చౌహాన్ నిజంగా అదృష్టవంతుడే. ఉంయున సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాడు. భారతీయ చట్టాలను అతిక్రమించడంతో 1977లో కోక్ (కోకోకోలా) భారతదేశాన్ని వదలాల్సి వచ్చింది. రం తరుణంలో 'థమ్స్‌అప్'ను ప్రారంభించాడు. అప్పటికే 'పార్లె' నుండి తయారయిన లిమ్కా, గోల్డ్‌స్పాట్‌లు మార్కెట్‌లో విస్తృత అమ్మకాల దిశలో ఉన్నాయి. దీనితో 'థమ్స్ అప్' కూడా అతితక్కువకాలంలో మార్కెట్‌లో స్థానాన్ని పొందింది. 1978లో పార్లె 8 మిలియన్ల కేసులను అమ్మింది. గత సంవత్సరం 50 మిలియన్ కేసులు అమ్మిందని అంచనా. గతంలో ప్రధానంగా థమ్స్‌అప్‌కు క్యాంపాకోలా పోటీగా వుండేది. అయితే అది కొద్దికాలం మాత్రమే వున్నది. కార్బొనేటెడ్ పానీయాలు ఏడాదికి సగటున భారతదేశంలో ఒక్కొక్కరు, మూడుసీసాలు త్రాగుతాడు. అదే అమెరికాలో 600 సీసాల పానీయాల్ని త్రాగుతారు.

భారతదేశంలో శీతలపానీయాలను మింగడంతో 1977లో కోక్ (కోకోకోలా) భారతదేశాన్ని వదలాల్సి వచ్చింది. రం తరుణంలో 'థమ్స్‌అప్'ను ప్రారంభించాడు. అప్పటికే 'పార్లె' నుండి తయారయిన లిమ్కా, గోల్డ్‌స్పాట్‌లు మార్కెట్‌లో విస్తృత అమ్మకాల దిశలో ఉన్నాయి. దీనితో 'థమ్స్ అప్' కూడా అతితక్కువకాల

కాంగ్రెస్ గెలిస్తే లోక్‌సభ రద్దు

న్యూఢిల్లీ, నవంబరు 22 : తాము ఎన్నికైన అనంతరం ఎనిమిదవ లోక్‌సభను రద్దు చేస్తామని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నేడు అన్నారు.

తన నివాసానికి సమీపంలోని పోలింగ్ కేంద్రంలో ఈ ఉదయం ఓటు వేసిన తర్వాత ఒక ప్రశ్నకు శ్రీ గాంధీ సమాధానం ఇస్తూ పైవిధంగా అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) వారి స్థితి ఏమిటని ఒక విలేకరి అడగగా "మేం గెలవబోతున్నా" మని సమాధానం చెప్పారు.

ప్రశ్న: లోక్‌సభను ఎప్పుడు రద్దు చేయబోతున్నారు?

గాంధీ: గెలిచిన తర్వాత.

ఎన్నికల ఫలితాల గురించి విలేకరులు అభిప్రాయ సేకరణ గురించి అడగగా అవన్నీ పాక్షికంగా, అసమంజసంగా ఉన్నాయని శ్రీ గాంధీ అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రావడం కష్టమని వస్తున్న వార్తలపై తమ అభిప్రాయం చెప్పమని అడగ్గా ఆ వార్తలు చదివానని అయితే వాటిని నమ్మడం లేదని శ్రీ గాంధీ చెప్పారు.

బీహార్‌లోని బక్సర్‌లో తాను పాల్గొన్న ఒక బహిరంగ సభకు సుమారు రెండున్నర లక్షల మంది వస్తే కేవలం 20 వేల మంది మాత్రమే వచ్చారని పత్రికలు రాశాయని, అయిన అన్నారు.

రం ఎన్నికలలో స్థిరత్వం, దేశసమగ్రత, సమైక్యత ప్రధాన అంశాలని మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు.

పాత్తిళ్ళలో బిడ్డలతో ఓట్లెయ్యడానికి వస్తున్న మహిళలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీశాఖ

లాగింగ్ మండలం, పాల్వంచ

సంక్షిప్త టెండరు నోటీసు

లేఖ నెం.1698/89/ హెచ్-3 తేది : 17-11-89

ఇందుమూలంగా తెలియవర్చునది ఏమనగా, పాల్వంచ లాగింగ్ మండలము నందలి ఈ దిగువ షెడ్యూలులో చూపిన కూపుల నుండి వెదురును ప్రభుత్వ కలప అడితి, జాలూరుపాడుకు రవాణా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. తరగతుల విభేదము లేకుండా 100 నంబర్లు వెదురు కూపునుండి డిపోకు రవాణా చేయుటకు టెండరు దాఖలు చేయవలెను. టెండర్లు ది. 5-12-89 మధ్యాహ్నం 3-00 గంటల వరకు ఈ కార్యాలయంలో స్వీకరించబడును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	కూపు పేరు	సుమారుగా రవాణా చేయవలసిన వెదురు	రవాణాచేయ వలసిన స్థలము
1.	వెదురు కూపు నెం.2 మారారం	2,00,000 నెంబర్లు	ప్రభుత్వకలపఅడితి, జాలూరుపాడు
2.	వెదురుకూపు నెం.2 లోకారం	3,00,000 నెంబర్లు	-డిటో-

టెండరు నోటీసు షరతుల గురించి రం కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవచ్చును. మరియు టెండరు షెడ్యూలు ఈ కార్యాలయము నుండి పొందవలయును.

(సం.) బి. ఎస్. గౌస్‌మొహిద్దీన్,
మండల అరణ్యాధికారి,
లాగింగ్ మండలం, పాల్వంచ.

తెలుగు సమాచారం R.O. No.941/Advt I/c1/89/20-11-89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

1923 భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించిన 1894 సం. భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1) క్రింద ముసాయిదా ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో విశిష్టపరిచిన తూర్పుగోదావరిజిల్లా, యేలేశ్వరం మండలం, జె.అన్నవరం గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అంటే యేలేరు రిజర్వాయరు ప్రాజెక్టు క్రింద అవసరమైవుందని భావించినందున భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 32వ చట్టంద్వారా సవరించిన విధంగా వుండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగం క్రింద పదరు భూములను స్వాధీనమునకు యిందుమూలంగా నంబంధించిన వారందరికీ నోటీసు యిస్తూ, పదరు చట్టం 4 (2) ఉపసెక్షన్‌ద్వారా సబ్బమైన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఏ.), యేలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు, యూనిట్-3, పెద్దాపురంవారికి ఆయన సిబ్బందికీ, సవివారికీ యిందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ సెక్షన్ 4వ విభాగంద్వారా, ఇది అత్యవసరమని భావించినందున, చట్టంలోని 5ఏ విభాగంలోని నిబంధనలు వర్తించవనికూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

గ్రామం: జె.అన్నవరం. మండలం: యేలేశ్వరం. జిల్లా: తూర్పుగోదావరి.

వ.నెం.	భూమి స్వభావం	భూమి యజమాని, అనుభవదారుల పేర్లు	విస్తీర్ణం యె.సెం.
476/1బి2	ప్ర.మెట్ట	శ్రీమతి కావరపు అర్జునలమ్మ భర్త సూర్యారావు	1-53
476/2బి	ప్ర.మెట్ట	శ్రీమతి కలారి లక్ష్మీదేవి భర్త మాణిక్యం	6-62
		మొత్తం:	8-15

(సం.) జయప్రకాష్‌నారాయణ,
కలెక్టరు, తూ.గోదావరిజిల్లా, కాకినాడ.

Lr No. L - 400/EG/Advt I/C1/88/17-11-89.

దక్షిణమధ్యరైల్వే

టెండరునోటీసు

No. B/C 596/S/246/2/89

గుంటూరు గూడ్సు షెడ్డు వద్ద నిల్వయున్న కోల్ స్క్రీలేజెస్ మరియు స్క్రీనింగ్స్‌ను యథాతథా స్థితిలో (సుమారు 221.8 టన్నులు) కొనుగోలు చేయుటకు సీల్డు టెండర్లను 27-12-89 రు. 12-00 గం.వరకు ఈ దిగువ సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

ప్రదేశంపేరు	ధరావతు	కనీస మొత్తం	తొలగించుటకు కాలపరిమితి
గుంటూరు M.G.షెడ్	రు.2773/-	రు. 110900	అంగీకరించిన తేది నుంచి 10దినములు

2. ధరావతు మొత్తమును డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికి 20-12-89 మ. 12-00 గం. లోపు చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.
3. నిర్ణీత టెండరు ఫారాలను, వాటి ఖరీదుకు రు. 11-60 (పది రూపాయలు+సేల్సు టాక్సు 1.60)లను డివిజనల్ క్యాషియర్ (పే) ద.మ. రైల్వే, విజయవాడ వారికి చెల్లించి (తిరిగి యివ్వబడదు) సదరు రసీదును దాఖలు చేసుకొని 4-12-89 నుంచి 13-12-89 వరకు రం దిగువ సంతకపు దారుని ఆఫీసులో పొందవలెను.
4. టెండర్లతోపాటు యిటీవల ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను జతపర్చవలెను. రిజిస్టర్డు లేబరు కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీలు డిప్యూటీ రిజిస్ట్రార్ నుంచి ఆ మేరకు సర్టిఫికేట్ దాఖలు చేసుకొనవలెను.
5. టెండర్లను 27-12-89 సా. 3-30 వి.లకు పాజరైన టెండర్లు లేదా వారి ప్రతి నిధుల సమక్షంలో తెరువబడును. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైననూ, లేగా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు ఈ క్రింది సంతకపుదారునికి గలదు.
6. రిజిస్టర్డు లేబరు కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీలు ధరావతు క్రింద 500/- (ఐదు వందల రూపాయలు మాత్రం) చెల్లించిన చాలును.
7. ధరావతు జతపర్చని టెండర్లు పరిశీలించబడవు.

డివిజనల్ రైల్వే మేనేజర్
కమర్షియల్, ద.మ.రైల్వే, విజయవాడ.

No. B/C 596/S/246/2/8920-11-89

భివానీలోహింసాకాండ: ఇద్దరిమృతి

భివానీ, నవంబరు 22 : కాంగ్రెస్ (ఐ), జనతాదళ్ మద్దతుదార్ల మధ్య నేటి ఉదయం ఇక్కడ సుమారు 28 కి.మీలోని జాహీ గ్రామంలో పోలింగ్ జరగటానికి కొంచె నిమిషాలముందు జరిగిన సంఘర్షణలలో, ఒక వ్యక్తి మృతి చెందటం మరో ఆరుగు గాయపడటం జరిగింది. గాయపడిన వారిలో నల్గురు స్త్రీలు వున్నారు.

ఈ సంఘర్షణ జనతాదళ్ కార్యకర్తల ప్రేరణపై జరిగిన వ్యవహారమే అని, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ బన్సీలాల్ కుమారుడు శ్రీ సురేంద్రసింగ్ ఎం.పి. ఆరోపించగా ,యీ ఆరోపణను ఒక జనతాదళ్ ప్రతినిధి ఖండించి, జనతాదళ్‌ను అపఖ్యాతిపాలు చేసేందుకే కాంగ్రెస్ కావాలని యీ అసత్య ప్రచారం సాగిస్తున్నదని, విమర్శించారు.

ఇక్కడ గతరాత్రి మరొక సంఘటనలో, కాంగ్రెస్ (ఐ) కార్యకర్తగా పేర్కొనబడుతున్న ఒక వ్యక్తి తుపాకీ కాల్పులకు బలిచేయబడ్డాడు. రాజమహాజన్ (20) అనే ఆ వ్యక్తి ఒక టీ స్టాల్‌లో కూర్చుని వుండగా, ఆదారిని పోయే కొంతమంది రాజకీయ కార్యకర్తలు కాల్పులు జరిపి, అక్కడికి అక్కడే అతనిని హతమార్చారు. మరొక వ్యక్తి గాయపడ్డాడు.

భివానీ పట్టణంలో పర్యటించిన యు. ఎస్. ఐ. విలేఖరికి, రైల్వే స్టేషన్‌వద్ద జనతాదళ్‌కు చెందిన రెండు మినీ ట్రక్కులు, ఒక వ్యాను తుక్కుతుక్కు అయిన స్థితిలోపడివుండటం కనిపించింది.

హర్యానాలో, ప్రధాన పోటీ పక్షాలైన జనతాదళ్ కాంగ్రెస్ (ఐ)ల మద్దతుదార్లు నేటి ఉదయం యీ పట్టణంలో, రైల్వే క్రాసింగ్ మీదుగా యుద్ధపూరిత తుపాకులు, పిస్తోళ్ళు ఉపయోగించారు. కాల్పులకు ముందు రాళ్ళు రువ్విన సంఘటనలలో ఇద్దరు గాయపడ్డారు. ఆ స్థలానికి అధికార్లు హుటాహుటిని బి. ఎస్. ఎఫ్. పికెట్‌లను తరలించారు.

బి. ఎస్. ఎఫ్. రైల్వే లెవెల్ క్రాసింగ్ ముందు జాగ్రత్తచర్యగా మూసివేసి పోరాటానికి దిగిన వర్గాలను చెల్లాచెదురు చేసేందుకు గాలిలోకి కాల్పులు చేశారు. మృతి చెందిన వ్యక్తి భౌతిక కాయాన్నీ, గాయపడిన వ్యక్తులను తరలించిన సివిల్ ఆస్పత్రి వద్ద అనేక వందలమంది జనం పోగయారు.

స్థానిక పబ్లిక్ స్కూల్‌లోని ఒక పోలింగ్ కేంద్రాన్ని, జనతాదళ్ మద్దతుదార్లు తమ స్వాధీనం చేసుకున్నారని, అక్కడ కాంగ్రెస్ (ఐ) ఏర్పాటు చేసిన ఒక గుడారాన్ని ధ్వంసం చేశారని, శ్రీ సింగ్ ఆరోపించారు. పోలింగ్ కేంద్రాలముందు వోటర్‌ల క్యూలు సమయం అవుతున్న కొద్దీ పెద్దవి కావటం కన్పించింది. ఉదయం 11 గంటల వరకు స్త్రీ వోటర్‌లు తక్కువగా కనిపించారు.

భారీఎత్తునపోలింగ్

(2వ పేజీ తరువాయి)

కార్యకర్తలు ఘర్షణ పడటమే.

పోలింగ్ తిరిగి కొనసాగించేందుకు సంప్రతింపులు జరుగుతున్నాయని పోలీసులు చెప్పారు.

శ్రీ నంబూద్రిపాద్, పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎ.కె. ఆంటోని, ముఖ్యమంత్రి శ్రీ నయనార్ కన్నూర్ జిల్లా, కల్యాస్సేరి పోలింగ్ కేంద్రంలో వోటు వేసారు. కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ కరుణాకరన్ త్రిసూర్ జిల్లా మాలా గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తమ వోటు వేశారు.

పాండిచేరి ప్రచారం సమాప్తం

శుక్రవారం పోలింగ్ జరుగనున్న ఒకే ఒక లోక్‌సభ సీటుకు ప్రచారం బుధవారం మధ్యాహ్నం ముగిసింది.

ఈ సీటుకు మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా యిద్దరు పోటీ నుంచి విరమించుకున్నారు. 9 మంది రంగంలో వున్నారు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ పి. షణ్ముగం, డి.ఎం.కె. అభ్యర్థి శ్రీ ఎన్. మణిమారన్ మధ్యే. శ్రీ షణ్ముగం ప్రస్తుత ఎం.పి. మూడవసారి పోటీ చేస్తున్నారు.

ఢిల్లీలో ముమ్మరం

న్యూఢిల్లీ, నవంబరు 22 : రాజధానిలోని ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలలోను ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

పోలింగ్ ప్రారంభ సమయంలో వోటర్ల 'క్యూ'లు పలుచగా కనిపించాయి. ఆయా పార్టీల కార్యకర్తలు ఓటర్ల జాబితాల కాగితాలతో ఉదయం 7 గంటలకే అందరికన్నా ముందు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. వారి తరువాత పోలింగ్ డ్యూటీలో వున్న అధికారులు వచ్చారు.

దేశ రాజధానిలో 6338 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఒక్కొక్క కేంద్రాన్ని కనీసం ఆరుగురు అధికారులు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలేవీ జరుగకుండా చూచేందుకు పోలీసులు, పారామిలిటరీ దళాలు విధి నిర్వహణకు నిలిచాయి. రాజధానిలో సుమారు 57 లక్షల మంది వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకుంటారని భావించబడుతోంది.

త్రిపుర

త్రిపురలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాలలో ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమయింది. మొదటి అరగంటలో పోలింగ్ ఒక మాదిరిగా జరిగింది. ఎక్కువ మంది యువకులు, మహిళలు క్యూలలో నిల్చున్నారు. అగర్తలలో ఒక మహిళ మొట్టమొదటి వోటు వేసింది.

ఉత్తరప్రదేశ్

వివరీతంగా చలివేస్తున్నప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. 42 పార్లమెంటరీ, 237 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 48152 పోలింగ్ కేంద్రాలలో 470 లక్షల మంది వోటర్లు వోటువేస్తారని, భావించబడుతోంది. లోక్‌సభకు 395 మంది అభ్యర్థులు, అసెంబ్లీ స్థానాలకు 3463 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు.

కొన్ని ప్రాంతాలలో స్త్రీలకు గాను 1743 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. బలహీనవర్గాలవారి కోసం కూడా 416 పోలింగ్ కేంద్రాలను విడిగా ఏర్పాటుచేశారు.

పోలింగ్ కేంద్రాలన్నిటి వద్ద గట్టి భద్రత ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్రంలో అతి సన్నిహితమైన అల్లర్లు జరిగే అవకాశమున్న 5170 కేంద్రాల వద్ద, మరో 4660 కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. బుధ, శుక్రవారాలు శలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింది.

ఇండిపెండెంట్ అభ్యర్థులు మరణించినందున ఖేఖ్రా, చాంద్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికలు రద్దు చేయబడినవి.

మధ్యప్రదేశ్‌లో చురుకుగా పోలింగ్

భోపాల్, నవంబరు 22 : మధ్యప్రదేశ్‌లో నేడు ప్రారంభమైన తొలి విడత పోలింగ్‌లో మొదటి రెండు గంటలు మందకొడిగా సాగిన తరువాత పోలింగ్ వేగం పుంజుకుంది.

మొదటి మూడు గంటల్లో ఖర్గోన్, బెటూల్‌లో 12 శాతం, రెవాలో 14 శాతం, సర్గుజాలో 9 శాతం వోట్లు పోలయాయిని భోపాల్‌లోని ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నవి.

సత్నాలో యువ వోటర్లు పోలింగ్ కేంద్రాల ముందు బారులు తీర్చినిలిచారు. చలిగాలులు వీస్తున్నా ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు అధిక సంఖ్యలో బారులు తీర్చి నిలబడడం కనిపించింది.

మహారాష్ట్రలో సిద్ధం

బొంబాయి, నవంబరు 22 : మహారాష్ట్రలోని 48 లోక్‌సభ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగియటంతో శుక్రవారం పోలింగ్‌లో పాల్గొనేందుకు 4,71,87,561 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు సిద్ధంగా వున్నారు.

ఎన్నికల సమరంలోవున్న593మంది అభ్యర్థులలో విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ వసంత్‌సాథే, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ శివరాజ్‌పాటిల్, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎన్. గాడ్గిల్, మాజీ రైల్వే మంత్రి శ్రీ మధుదండావతే, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎ. ఆర్. అంతులే సినిమా నటులు సునీల్‌దత్ తదితరులు వున్నారు.

మొత్తం 48 స్థానాలలో కాంగ్రెస్ (ఐ) పోటీ చేస్తుండగా భారతీయ జనతా పార్టీ 33 స్థానాలలో, దాని మిత్రపక్షమైన శివసేన ఆరు స్థానాలలో పోటీచేస్తున్నాయి. కాగా సి.పి.ఐ మూడుచోట్ల, సి.పి.ఎం. 3, పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఐదు స్థానాలలో తమ అభ్యర్థులను నిలబెట్టాయి.

రాష్ట్రంలో శివసేనకు గత పలు కుబడిని నిర్లక్ష్యంచేందుకు రం ఎన్నికలు అగ్నిపరీక్ష వంటివని భావిస్తున్నారు.

రాంటెక్ నుండి పోటీచేస్తున్న శ్రీ పి. వి. నరసింహారావు 21 మంది ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు. ఆయన ప్రధాన ప్రత్యర్థులలో జనతాదళ్‌కి చెందిన శ్రీ పాండురంగ్ పాజారే ఉన్నారు. ఇక్కడ పోటీకి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ (ఎస్.) నాయకుడు శ్రీ ఎస్. డబ్ల్యు. దాబే పోటీ నుండి విరమించి శ్రీ పాజారేకు తోడ్పాటును ప్రకటించారు.

కాగా శ్రీ వసంతసాథే వార్ధా నియోజకవర్గంలో సి.పి.ఎం. ప్రత్యర్థి శ్రీ రామచంద్రగంగారేతో బాటు 8 మంది ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు.

కాగా శ్రీ వి. ఎన్. గాడ్గిల్ పూనే నియోజకవర్గంలో బి.జె.పి., జనతాదళ్‌తోబాటు 18 మంది అభ్యర్థులను ఎదుర్కొంటున్నారు. ప్రాపేసరు మధుసూదనరావే (జనతాదళ్) రాజాపూర్ నియోజకవర్గంలో దాదావు ముళాముఖి పోటీని ఎదుర్కొంటున్నారు. శ్రీ అంతులే 1984లో ఎదురైన పరాజయాన్ని త్రిప్పికొట్టేందుకు కులాబా నియోజవర్గంలో తీవ్రంగా పోరాటం సాగిస్తున్నారు.

మద్రాసు, నవంబరు 22: మంగళవారం జరిగిన దాడిలో గాయపడిన కాంగ్రెస్ మద్దతుదారుడు శ్రీ ఆర్. ఎస్. సుబ్రమణ్యం బుధవారం మరణించారు. ఈయన న్యాయవాది.

బెంగాల్‌లో ముగిసిన ప్రచారం

కలకత్తా, నవంబరు 22 : ఎన్నికలు జరుగనున్న 41 లోక్‌సభ నియోజకవర్గాలలో శుక్రవారం జరగనున్న పోలింగ్‌కు సన్నాహాలుగా రం రోజు సాయంత్రం ప్రచార కార్యక్రమం ముగిసింది.

కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ మనోరంజన్ మృతి కారణంగా దుర్గాపూర్ నియోజకవర్గంలో పోలింగ్ వాయిదా పడింది.

41 నియోజకవర్గాలలో 3 కోట్ల 90 లక్షల మంది ఓటర్లు వున్నారు. 328 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. వీరిలో 11 మంది మహిళ అభ్యర్థులుకూడ వున్నారు.

కాళిగంజ్, శ్యాంపూర్ శాసనసభ స్థానాలకు లోక్‌సభతోబాటు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

గత మూడు ఎన్నికలతో పోల్చి చూస్తే ఈసారి లోక్‌సభ ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థుల సంఖ్య చాల హెచ్చుగా వున్నది. 1984లో 248 మంది, 1980లో 285 మంది, 1977లో 171 మంది పోటీ చేశారు.

ర్యాలీలు, ప్రదర్శనలు, వీధినాటకాలు, నాటకాలు, క్యాసెట్లద్వారా ప్రచారం ముగియటంతో అభ్యర్థులు, వారి మద్దతుదార్లు ఓటర్ల తోడ్పాటును పొందేందుకు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కొద్దిపాటి ఘర్షణలు మినహాయిస్తే మొత్తంమీద రాష్ట్రంలో ప్రచారం ప్రశాంతంగానే ముగిసింది.

సి.పి.యం., సి.పి.ఐ. ఆర్. యస్.పి., ఫార్వర్డు బ్లాక్ తదితర వామపక్ష పార్టీల ఫ్రంట్ ప్రచారాన్ని ముందుగా ప్రారంభించగా అతరి నిమిషంవరకు అభ్యర్థుల ఎంపికతో సతమతమైన కాంగ్రెసు (ఐ) ఆలస్యంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది.

వామపక్ష సంఘటన తరపున ప్రచారానికి ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నాయకత్వం వహించారు. కాంగ్రెసు (ఐ) ప్రచారానికి ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ నాయకత్వం వహించి రాష్ట్రంలో రెండుసార్లు పర్యటించారు.

ఈసారి అందరదృష్టి పది నియోజకవర్గాలపై వున్నది. కేంద్ర మంత్రులు శ్రీ అజిత్‌పంజా, శ్రీ ప్రియరంజన్‌దాస్‌మున్షీ, మాజీ కేంద్రమంత్రి, దళ్‌నాయకుడు అశోక్‌సేన్, రాష్ట్ర కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ గనిఖాన్‌చౌదరి సి.పి.ఐ. ఉప ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా, ఫార్వర్డు బ్లాక్ నాయకుడు శ్రీ చిత్తబాసు, కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ దేవిపాల్‌ను ఎదుర్కొంటున్నారు.

ఓటు వేయడానికి తోడు వెడితే మృత్యువు కాటేసింది

ఏలూరు, నవంబర్ 22 (నవవార్త) : ఓటు వేయటానికి తోడు వెళ్లిన ఒక బాలుడ్ని ఒక లారీ బలి తీసుకుంది. ఏలూరులోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఓటు వేసిన అని కెట్టి విజయలక్ష్మి (45) తన వెళ్లలు కొడుకు శ్రీనివాసు (7)ను తీసుకుని వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. వారిని ట్రంక్‌రోడ్‌మీద లారీ ఢీకొంది. ఏడేళ్ల బాలుడు శ్రీనివాసు అక్కడికక్కడే మృతి చెందగా, విజయలక్ష్మి తీవ్రంగా గాయపడింది. ప్రమాద పరిస్థితుల్లో ఉన్న విజయలక్ష్మికి కృష్ణ ప్రజాశక్తి అభిమానులు రక్తదానంచేశారు.

సినీ హీరో శ్రీకృష్ణ తమ్ముడు శ్రీ జి. హనుమంతరావు కొడుకు ఘట్టమనేని ప్రసాద్, ప్రసాద్ స్నేహితులు రవి, చక్రవర్తులు ప్రమాద పరిస్థితుల్లో ఉన్న విజయలక్ష్మి ప్రాణాలు కాపాడటంకోసం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకుల్ని ఎలువురు అభినందించారు. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

చీరాలలో గాలిలో కాల్పులు: ఘర్షణల్లో ఒక వ్యక్తి మృతి

చీరాల, నవంబరు 22 (నవవార్త) : చీరాల రాంనగర్ వద్ద ఊరేగ ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగగా పోలీసులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. అక్కడి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిలిపివేశారు. తర్వాత విజయనగర్ వాసులకు, న్యూ కాలనీ వాసులకు జరిగిన ఘర్షణల్లో మానుపాటి వెంకటేశ్వర్లు (42) అనే గిరిజనుడు బరిసె పోటుతో మరణించాడు. ఒక మహిళతో సహా మరో ముగ్గురు గాయపడ్డారు.

రామకృష్ణాపురంలో రిగ్గింగ్‌కు అవకాశం ఇవ్వలేదనే కోపంతో కొందరు టి.డి.పి. కార్యకర్తలు బ్యాలెట్ బాక్స్‌ను అపహరించడానికి ప్రయత్నించగా వారిని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డగించారు. దాంతో టి.డి.పి. వారు మిగిలిన బ్యాలెట్ పత్రాలను ఎత్తుకుపోయారు.

వల్లారెడ్డి పాలెంలో ఘర్షణలు జరగ్గా పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. కొందరు దుండగులు రెండు బ్యాలెట్ బాక్స్‌లను బావిలో పడేశారు. ఇక్కడ ఎన్నికల పర్యవేక్షకుడుగా కుమారస్వామి రెడ్డి ఐ.ఎ.ఎస్.ఉండగా స్పెషల్ ఐ.జి. శ్రీరాం కుమార్ కూడా ఉన్నారు. 55 శాతం పోలింగ్ జరిగింది.

ఇదిలా ఉండగా శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసు యంత్రాంగం విఫలమైందని కాంగ్రెస్ వారు ఆరోపించారు.

ఊసపాడులో గాలిలో కాల్పులు

విజయవాడ, నవంబరు 22 : ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఊసపాడు గ్రామంలో పోలింగ్ కేంద్రం దగ్గర కొట్టాడుకుంటున్న గుంపును చెదరగొట్టడానికి పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు.

అయితే అక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చిందని జిల్లా పోలీసు అధికారి యు. ఎస్. ఐ.కి టెలిఫోన్‌లో తెలిపారు.

లోతట్టు కేంద్రాల్లో కొందరు దుండగులు బ్యాలెట్ పత్రాలను చింపి అల్లర్లు సృష్టించారని, అయితే పోలీసులు వెంటనే రంగంలోకి దిగారని ఆయన తెలిపారు.

మంత్రిపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

అహమ్మదాబాద్, నవంబరు 22: సౌరాష్ట్ర ప్రాంతంలోని జామ్‌ఖాంభలియాలో గుజరాత్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వల్లభభాయ్ పటేల్‌ను కత్తితో పొడిచిన 21 సంవత్సరాల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.

'చెన్నా' వార్నింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22 : కాంగ్రెస్ కార్యకర్తల ఎముకలు విరగగొడతానని బెదిరించిన సనత్‌నగర్ ప్రాంతం ఎ. సి. పి. శ్రీ శ్యామసుందర్ తన ప్రవర్తనను మార్చుకొనకపోతే ఆయన ఎముకలను తమ కార్యకర్తలు విరగగొడతారని పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి హెచ్చరించారు.

శ్రీ శ్యామసుందర్ తమ నియోజకవర్గం ఎన్నికల ఏజెంట్ అయిన శ్రీమతి నరోజిని పుల్లారెడ్డి కారును అక్రమంగా స్వాధీనం చేసుకున్నారనీ, కార్యకర్తలను దూషించారనీ ఆయన విలేకరులతో చెప్పారు. శ్రీ శ్యామసుందర్ ప్రవర్తన గురించి డి. జి. పి. కి తాము ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు.

తెలుగుదేశం రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకాచౌదరి గతరాత్రి గూండాలను వెంటబెట్టుకొని వచ్చి, సనత్‌నగర్‌లో కాంగ్రెస్ శిబిరాలను తగులబెట్టించారని, కార్యకర్తలపై దాడిచేయించారని ఆయన తెలిపారు.

సస్పెండ్ అయిన డి. వి. జి. జానకిరామ్ అధికారపార్టీ మెప్పు కోసం కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరులో ఆ పార్టీ ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తున్నారని శ్రీ చెన్నారెడ్డి ఆరోపించారు.

రాష్ట్రంలో 9మందిమృతి

(1 వ పేజీ తరువాయి)

నిలిచిపోయింది. కాగా హైదరాబాద్ మలక్‌పేట నియోజకవర్గం పరిధిలో ఒక బూత్ నుండి కొందరు దుండగులు బాలెట్ పేపర్‌లను ఎత్తుకుపోయారు. ఎర్రగడ్డ ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో తెలుగుదేశం వారు ఒక కాంగ్రెస్ కార్యకర్తను గాయపరిచారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయంపై కాంగ్రెస్ వారు దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్త హత్య

నల్గొండ జిల్లా గరుడవల్లి గ్రామంలో జరిగిన ఘర్షణల్లో పి.పి.ఎం. కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తను హత్యచేశారు.

ఇదిలా ఉండగా కరీంనగర్‌జిల్లాలో ముందు జాగ్రత్త చర్య కింద 8 మంది టి.డి.పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. కాగా మెట్‌పల్లి నియోజకవర్గం పోతారం గ్రామంలో ఇద్దరు టి.డి.పి. కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి వారి నుండి రివాల్వర్ తవంచాని స్వాధీనం చేసుకున్నారు. కమలాపూర్‌నియోజకవర్గంలోని సిర్మేడు గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్‌ను కొందరు టి.డి.పి. వారు తీవ్రంగా గాయపరచారు. ఈ సంఘటనవల్ల అక్కడ కొద్దిసేపు పోలింగ్ నిలిపివేసారు.

నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో రెండుసార్లు పోలీసులు హెలికాప్టర్ల ద్వారా తనిఖీ చేశారు.

రాష్ట్రంలో పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

నియోజకవర్గాలలో పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమయ

కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తుంది

అహ్మదాబాద్, నవంబర్ 22:: ఎన్నికల ఫలితాలపై తమ పార్టీకి అవకాశాలు చాలా మెరుగ్గా ఉన్నాయని, కాంగ్రెస్ (ఐ) తగినంత మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ మంగళవారం నాడు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సాయంత్రం ఇక్కడ విమానాశ్రయంలో పత్రికల వారితో శ్రీ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ (ఐ) అనుకూల గాలి కనపడుతుండగా హిందీ ప్రాంతంలో గాలి విరిశేదని ఆయన అంగీకరించారు. గుజరాత్‌లో కూడా కాంగ్రెస్ (ఐ)కి మెజారిటీ లభిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు.

అయోధ్యలో రామశిల శంఖుస్థాపనపై కొన్ని మధ్యప్రాశ్యదేశాల ప్రతిస్పందనపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా అందుకు సంబంధించిన సమాచారం లేకపోవడంపై, తెలియక పోవటంపైన వారి ప్రతిస్పందన ఆధారపడి ఉన్నాయని ఆయన అన్నారు.

ఉగ్రవాద, మతతత్వాల నెదుర్కొంటాం

గుజరాత్‌లో ఈ రోజంతా జరిపిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ (ఐ) అధికారంలో కొచ్చిన క్షణంలో ఉగ్రవాదం-మతతత్వాలను గట్టిగా ఎదుర్కొంటుందన్నారు. బగోదరా, సూరత్, బారుత్, బరోడా, అహ్మదాబాద్‌లోని సభల్లో ఆయన ప్రసంగించారు.

తమ పార్టీ అధికారంలోకి వచ్చిన క్షణంలో షెడ్యూల్డు కులాలు, జాతుల వారికి మరొక పదేళ్లు పాటు ఉద్యోగాలు, విద్యారంగాలో రిజర్వేషన్‌లు పెంచుతుందన్నారు.

ప్రతిక్షాల సీట్ల నర్దుబాట్లపై విమర్శిస్తూ 1977లో ప్రతిక్షాలు కనీసం ఒకేగుర్తు ఒకే కార్యక్రమం ఒకే- ఎన్నికల ప్రణాళికపై పోరాడాయని, కాని ఈ ఎన్నికల్లో విభిన్న గుర్తులు, ప్రణాళికలపై వారు పోరాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వారు ఎన్నికయిన క్షణంలో ఈ స్థితి గందరగోళం సృష్టిస్తుందని ఆయన అన్నారు.

భిన్నఅభిప్రాయాలు, సిద్ధాంతాలతో ప్రతిక్షాలు ప్రభుత్వాన్ని ఒక వేళ ఏర్పాటు చేసినప్పటికీ సుస్థిర ప్రభుత్వాన్ని అందివ్వలేవని, రెండున్నర వారాల్లో ఆ ప్రభుత్వం పడిపోతుందని ఆయన అన్నారు.

కర్నాటక, హర్యానా ప్రభుత్వాలను ఉదహరిస్తూ, కర్నాటకలో జనతా పార్టీకి శాసితమైన మెజారిటీ లభించినా మూడేళ్లలోపు కూలిపోయిందని, అలాగే హర్యానాలో కూడా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ తాజాగా ఎన్నికలు జరపవన్నారని ఆయన చెప్పారు.

మహిళాయోజనపై కమిషన్ నిరీక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 22:: ఎన్నికల ప్రవర్తనానియమావళికి భంగం కలిగిస్తోందనే విమర్శలకు గురయిన ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ ఆదివారం ప్రకటించిన 'ఇందిరా మహిళా కల్యాణ యోజన' పథకం పై కాంగ్రెస్ (ఐ), మరి నాలుగు ప్రభుత్వ శాఖల నుండి రావలసిన వివరాల కోసం ఎన్నికల సంఘం ఇంకా ఎదురు చూస్తోంది.

కాంగ్రెస్ (ఐ) పార్టిని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, శిశు మహిళా అభివృద్ధి మంత్రిత్వ శాఖలను త్వరగా వివరాలు పంపవలసిందిగా కోరడం జరిగిందని డిప్యూటి ఎన్నికల కమిషనర్ శ్రీ భల్లా పత్రికల వారితో చెప్పారు.

ఒక వేళ ఏ విధమైన సమాధానం రాకపోయినప్పటికీ చర్యలుతీసుకోవడం సాధ్యంకాదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కట్ ఆఫ్ డేట్‌లను తొలగించడానికి కమిషన్ చర్యలు తీసుకోలేదనే కాంగ్రెస్ (ఐ) ఆరోపణను శ్రీ భల్లా ఖండిస్తూ వెంటనే ఆమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

క్యాబినెట్ కార్యదర్శిని వివరాల కోసం అడగకుండా ఎందుకు సంబంధిత శాఖను యోజన వివరాలకోసం అడగడం జరిగిందని అడగగా వివరాలు మంత్రిత్వ శాఖల నుండి త్వరగా అందుతాయని అలా అడగడం జరిగిందని శ్రీ భల్లా సమాధానం చెప్పారు.

ఈ యోజనపై ఉభయుల వాదనలు వినకుండా కమిషన్ ఏమి చేయలేదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నైతికమైనదేకాని చట్టపరమైనది కాదని శ్రీ భల్లా అన్నారు.

భాగల్పూర్‌లో సైన్యాన్ని పంపడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్న మాటకు ఆయన ఆ విషయం కమిషన్‌కి తెలియదని అన్నారు.

బూత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 22: : పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకోవడం వంటి చర్యలకు పాల్పడినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభ్యర్థులను, రాజకీయ పక్షాలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా హెచ్చరించింది.

ఇందిరా యోజన ప్రకటన సమంజసమే

న్యూఢిల్లీ, నవంబర్ 22: ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఇందిరా మహిళా యోజనను ప్రకటించి తమ పార్టీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించలేదని కాంగ్రెస్ (ఐ) ప్రతినిధి శ్రీ ఆనందశర్మ నేడు పేర్కొన్నారు.

ఇందిరా మహిళా యోజన కార్యక్రమంపై వివరణ ఇవ్వవలసిందిగా ఎన్నికల సంఘం నుండి ఇంతవరకు తమ పార్టీకి ఎటువంటి లేఖ అందలేదని ఆయన అన్నారు. ఆ లేఖ అందిన వెంటనే తమ పార్టీ వివరణ ఇస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంపై ప్రతిక్షం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంలో ఆ పార్టీల వ్యవహారం, మహిళలపట్ల ఆ పార్టీల వాయకుల దృక్పథం అర్థమవుతున్నదని ఆయన అన్నారు.

ఈ నెల 7వ తేదీన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తూ నవంబర్ 19 శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి రోజున ఈ కార్యక్రమం వివరాలను వెల్లడి చేస్తామని ప్రకటించారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం ప్రధానంగా సంబంధిత ప్రభుత్వ శాఖలు రూపొందిన కార్యక్రమమేనని వచ్చిన విమర్శకు శ్రీ శర్మ సమాధానం చెప్తూ దేశంలోనూ, ప్రభుత్వంలోను ఏమి జరుగుతున్నదో కాంగ్రెస్ (ఐ)కి తెలుసునని అన్నారు.

ఒక మంచి కార్యక్రమాన్ని రూపొందించడానికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకోవడం తప్పే ముందని ఆయన ప్రశ్నించారు.

దేవరహ బాబుతో శ్రీ రాజీవ్ గాంధీ సమావేశమయ్యారని వచ్చిన వార్త గురించి మాట్లాడుతూ తమకు నమ్మకమున్న మత నాయకులను కలిసే హక్కు రాజకీయ పార్టీల నాయకులకు కూడా ఉంటుందని శ్రీ శర్మ అన్నారు.

ఎనిమిదవ లోక్‌సభను తక్షణమే రద్దు చేయాలని నేషనల్ ఫ్రంట్, భారతీయ జనతాపార్టీ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయడం గురించి ప్రస్తావిస్తూ వారు ఈ విధంగా విజ్ఞప్తి చేయడం చివరి నిమిషంలో వారు వేసిన మరో ఎత్తుగా ఆయన అభివర్ణించారు.

ధనవర్షం కురిపిస్తున్న ముఖ్యమంత్రి: దాస్ ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22: కల్వకుర్తి నియోజకవర్గంలో ఓడిపోతానే భయంతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కోట్ల రూపాయలను వెంపారని, అక్కడి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చిత్తరంజన్ దాస్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇక్కడ శ్రీ రామారావు సభలకు జనం వచ్చగా రావడంతో ఇంగుతిని రిగ్గింగ్ గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శ్రీ ఉపేంద్ర, జనతాదళ్ నాయకుడు శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి పనాకారంతో ఆమనగల్లులో మకాం వేసి డబ్బును, సారాయిని మండలాల వారిగా పంపిణీచ్లు తెలిసిందని శ్రీ దాస్ పేర్కొన్నారు.

యునిసెఫ్‌కి ఇందిరాగాంధీ అవార్డు

న్యూఢిల్లీ, నవంబర్ 22: : ప్రపంచ బాలల రక్షణ అభివృద్ధి విషయంలో విశేష మయిన కృషి చేస్తున్నందుకుగాను 1989వ సంవత్సరం ఇందిరా గాంధీ బహుమతికి యునిసెఫ్‌ని (యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఎమర్జన్సీ ఫండ్) ఎంపిక చేశారు.

ఈ బహుమతి వల్ల సంస్థకు 15 లక్షల రూపాయల నగదుతోపాటు ఒక ప్రశంసాపత్రం కూడా లభిస్తుంది.

దళ్‌కే ముస్లింల మద్దతు

బొంబాయి, నవంబర్ 22: : లోక్‌సభ ఎన్నికలలో జనతాదళ్ బలపర్చిన ప్రతి అభ్యర్థికీ మద్దతు ఇవ్వవలసిందిగా ముస్లిం ఇంటిగ్రేషన్ కౌన్సిల్ ముస్లింలకు నేడు పిలుపు ఇచ్చింది.

భగల్‌పూర్, వారణాసి పట్టణాలను కుదిపివేసిన అల్లర్లలో వందలాది మంది ముస్లింలు చనిపోయినందుకు ప్రభావితమై జనతాదళ్‌కు మద్దతు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్లు కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ అస్లాం కిరత్పురి ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాస్పదమైన బాబ్రీ-రామజన్మభూమి సమస్యపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఇచ్చిన ప్రకటనను పురస్కరించుకుని కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులను లెక్క చేయకుండా బాబ్రీ మసీదుకు చెందిన వివాదాస్పదమైన స్థలంలో రామ శిలాన్యాసం నిర్వహించడంలో శ్రీ రాజీవ్‌గాంధీ విశ్వహిందూ పరిషత్‌తో కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ (ఐ) పోలీసు బలగాలను కూడా ఉపయోగించిందని ఆయన అన్నారు.

ఢిల్లీలోని జమామసీద్‌కు చెందిన షాహి ఇమామ్‌తో కుదుర్చుకున్న "ఒడంబడిక"ను ఒక ఒడంబడిక దేశ ప్రజల భవిష్యత్తును దెబ్బతీసే అవకాశం ఉన్నందున ఆ ఒడంబడిక పూర్తి పాఠాన్ని వెల్లడించవలసిన అవసరం జనతాదళ్‌కు ఉన్నదని అన్నారు.

బాంబుదాడిలోగాయపడ్డ వ్యక్తి మృతి మిస్టరీ

నరసరావుపేట, నవంబర్ 22: ఈనెల 16న నమిడిపాడులో బాంబు పేలుడులో గాయపడిన నకరికల్లు గ్రామ పర్చంచ్ కుమారుడు చాగం వెంకటేశ్వరరెడ్డి మృతి చెందాడు. పోలీసులకు ఈ వార్త తెలిసి ఇక్కడకు వచ్చినరికి వెంకటేశ్వరరెడ్డి భౌతికకాయానికి దహన సంస్కారాలు జరిగి పోయాయి. వెంకటేశ్వరెడ్డి ఎక్కడ చనిపోయింది, ఎలా చనిపోయాడన్న విషయం తెలియలేదు.

ఈ బాంబు పేలుడులో గాయాలు తగిలిన వెంకటేశ్వరరెడ్డి, షేక్ నబీషాతో సహా స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత 30 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణవాంగ్మూలం ఇచ్చారు. ఆ తర్వాత వారిద్దరు అదృశ్యమయ్యారు. షేక్ నబీషాతో సహా అదృశ్యమైన వెంకటేశ్వరరెడ్డి చనిపోగా, ఇక్కడ ఆ భౌతిక కాయానికి దహన సంస్కారాలు జరిగాయి.

స్థానిక మండలాధ్యక్షుడి ఆధ్వర్యంలో బాంబులు తయారు చేస్తుండగా 16వ తేదిన పేలుళ్లు సంభవించినట్లు పాఠకులకు తెలిసింది. ఈ పేలుళ్లలో దర్యావలి అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. రెడ్డికీ, షేకు నబీషాలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. పోలీసులు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ చినమస్తాన్, మరో పది మందిపై కేసులు పెట్టగా ముద్దాయిలు ముందస్తు బెయిలు పొందిన విషయం కూడా పాఠకులకు విదితమే.(ఐ)

ఏకైక పెద్ద పార్టీగా నెగ్గేది 'దళ్' ఒక్కటే

న్యూఢిల్లీ, నవంబర్ 22: 9వ లోక్‌సభలో జనతాదళ్ ఏకైక పెద్ద పార్టీగా వుంటుందని, నేషనల్ ఫ్రంట్‌కు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావలసిన స్పష్టమైన మెజారిటీ వస్తుందని 'దళ్' ప్రతినిధి శ్రీ యశ్వంత్ సిన్హా చెప్పారు.

వోటర్ల మనసులో 'అస్థిరత' భయాన్ని కల్పించేందుకు కాంగ్రెస్(ఐ) కావాలని తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు.

ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాదనే తప్పుడు ప్రచారాన్ని పట్టుకొని కాంగ్రెస్(ఐ) వేలాడుతోందని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంట్‌లో జనతాదళ్ భాగస్వామ్యపక్షం ఫ్రంట్ ఘనవిజయాన్ని సాధించే సావకాశాలు వున్నాయని శ్రీ సిన్హా అన్నారు.

ఇది యిలా వుండగా ఎ.ఐ.సి.సి.(ఐ) మైనారిటీ విభాగం జాయింట్ కన్వీనర్ శ్రీ మహమ్మద్ కాశిం కాంగ్రెస్‌కు రాజీనామా యిచ్చి జనతాదళ్‌లో చేరారు.

సి.ఐ.ఎ.తో సింగ్ పొత్తు:స్వామి

లెంగుటూరు, నవంబరీ 22: : సి.ఐ.ఎ.తో జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి.పి.సింగ్‌కి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్న సంగతిని జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి మంగళవారం పునరుద్ఘాటించారు.

తన ఆరోపణలను మాజీ అమెరికా రాయబారి శ్రీ పి.మొయినిహాన్ పోర్టరీ పత్రాలని అనడం సరయిన సమాధానం కాదని శ్రీ స్వామి అన్నారు.

అమెరికా రహస్య అంతరంగిక సంబంధాల పత్రాల నుండి తాను ఈ సమాచారాన్ని సంపాదించానని, ఇదే ప్రభుత్వానికి వాదనగా తయారయిందని, ఈ విషయం తనకు ఎంతమాత్రమూ ఆశ్చర్యం కలిగించడం లేదని శ్రీ స్వామి అన్నారు.

ఇంటెలిజెన్స్ బ్యూరో చేత గానీ, రిసెర్చ్ అండ్ ఎనాలిసిస్ విభాగం చేత గానీ ఈ పత్రాలపై పరిశోధన చేయించవలసిందిగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి భారతరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కి రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు.

ఒకవేళ ఈ ఎన్నికలలో ఫ్రంట్‌కి మెజారిటీ వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి శ్రీ వి. పి.సింగ్‌ని పిలవలసిన పరిస్థితి ఏర్పడితే ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి కలిగిన తరువాతే అలా చేయవలసిందిగా శ్రీ స్వామి రాష్ట్రపతిని కోరారు.

పంజాబ్‌లో 9 మంది వధ

చండీగఢ్, నవంబర్ 22: ఇద్దరు ఉగ్రవాదులు, ఒక సరిహద్దు రక్షక పటుడుతో సహా మొత్తం 9 మంది పంజాబ్‌లో మరణించారు. గత 24 గంటలలోనూ 5 బస్సులకు దుండగులు నిప్పు పెట్టారు.

కాంగ్రెస్‌పై ఎన్నికల కమీషన్‌కు దళ్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, నవంబర్ 22: ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ పోటీచేస్తున్న అమేఠి నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) వారు గుర్తింపు పిటీలను ఓటర్లకు పంచుతున్నారని, ఇది ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించడమని జనతాదళ్ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది.

దళ్ ప్రతినిధి శ్రీ యశ్వంత్ సిన్హా ఒక గుర్తింపు పిటీని విలేకరులకు చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పిటీపై ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, హస్తం గుర్తులు కలిగి వున్నాయని అన్నారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఓటర్లకు ఇచ్చే పిటీలపై పార్టీ గుర్తు పేరు, అభ్యర్థి చిత్రం వుండకూడదు. సెక్షన్ 130(1) ప్రకారం పోలింగ్ కేంద్రం వద్ద పార్టీ ప్రచారం చేయకూడదని శ్రీ సిన్హా అన్నారు.

పంజాబ్‌కు 250కంపెనీల పారామిలటరీ బలగాలు

అమృత్‌సర్, నవంబర్ 22:: పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి 250 కంపెనీల పారా మిలిటరీ బలగాలు రాష్ట్రంలో కేంద్రీకృతమవుతాయి.

వీటికి తోడు ఇప్పటికే 50,000మంది రాష్ట్ర పోలీసులు, 282 కంపెనీల పారా మిలిటరీ బలగాలు కేంద్రీకృతమయ్యాయని రాష్ట్ర డి.జి.పి. కె.పి.ఎస్. గిల్ విలేకరులకు తెలిపారు.

ఎన్నికల్లో గొడవలు రేపడానికి ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నట్లు ఖచ్చితమైన సమాచారం అందిందని ఆయన అన్నారు.

ఎన్నికల్లో భారీ ఎత్తున మోహరణలు జరపాలని పాకిస్తాన్ ఆధారితంగా ఉన్న పాంథిక్ కమిటీ సభ్యుడు గురుబచ్చన్‌సింగ్ తన అనుచరుడు సంతమ్‌సింగ్ పత్రాకు వ్రాసిన లేఖను కనుగొన్నట్లు శ్రీ గిల్ తెలిపారు.

జనాభా విద్యపై గోష్ఠి

రావులపాలెం,నవంబర్ 22:(నవవార్త): నమీపంలోని ర్యాలిలో ఈనెల 18న కేంద్రోపాధ్యాయసంఘం కార్యదర్శి శ్రీ కె. అబ్రహాం ఆధ్వర్యంలో జనాభా విద్యపై గోష్ఠి జరిగింది. జనాభా విద్య ఆవశ్యకతపై ఉపాధ్యాయులు కుమారి ఎం. సువర్ణ, డి. సత్యనారాయణమూర్తి, జి. డి. ప్రసాదరావు, కె. వి. సుబ్బారాయుడు, పసలపూడి శ్రీరామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. సభకు శ్రీ డి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. వచ్చే నెలలో ఆరోగ్య విద్యపై గోష్ఠి జరపడానికి సంఘం నిర్ణయించింది.

సోమశిలలో నీరు

వెంకటగిరి, నవంబర్ 22: (నవవార్త): సోమశిల రిజర్వాయర్‌లో 22.50 టి.ఎం.సి.ల నీరు నిల్వవుంది. 3970 క్యూసెక్కుల వరదనీరు రిజర్వాయరులోకి వస్తుండగా పెన్నారు డెల్టాకు 650 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. ఉత్తర కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు.

గనిలో అగ్నిప్రమాదం : 92 మంది మృతి

బెల్‌గ్రేడ్, నవంబర్ 22: : తూర్పు సెర్బియాలోని ఒక గనిలో సంభవించిన ప్రమాదంలో 92 మంది గని కార్మికులు దుర్మరణం పాలయ్యారని అధికారులు తెలిపారు.

బొగ్గు గనిలో ఒక పిట్‌లో అగ్ని ప్రమాదం సంభవించిందని, ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారెవ్వరూ బ్రతికి బయటపడే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ ప్రమాదం 620 మీటర్ల లోతున సంభవించిందని, చుట్టుప్రక్కల ప్రాంతం అంతా వ్యాపించి ఈ ఘోర దురంతం జరిగిందని అధికారులు తెలిపారు.

యుగోస్లావియాలో సంభవించిన దురంతాలలో ఇది మూడవ అతి పెద్ద ప్రమాదం.

కడప జిల్లాలో బాంబుల స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 22: : కడపజిల్లా గుడుగుంటపల్లికి చెందిన ఒక కాంగ్రెస్ (ఐ) తెభ్యర్థికి మామిడి తోటలోనుండి పోలీసులు, కొన్ని నాటు బాంబులు, మరికొంత పేలుడు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మాజీమంత్రి శ్రీ ఆర్.రాజగోపాలరెడ్డి తోటలో బాంబులు తయారు చేస్తున్న వ్యక్తులు 6గురు పోలీసుల్ని చూడడంతోనే బాంబుల్ని వదిలి పలాయనం చిత్తగించారని అధికారులు తెలిపారు.

పోలీసులు 126 నాటు బాంబులు, నాలుగుకిలోల రెడ్ ఆక్సైడ్, వది కిలోల పోటాషియం క్లోరైడ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

శ్రీ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా పని చేసారు. ప్రస్తుతం ఆయన లక్కిరెడ్డి పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు.

తెలుగుదేశం, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగటంతో టి.డి.పి. అభ్యర్థి శ్రీ సి.హెచ్.రామకృష్ణారెడ్డి అంగరక్షకులు జలదుర్గంలో గాలిలోకి కాల్పులు జరిపారు.

'దేవీలాల్'కు వ్యతిరేకంగా 36మంది ఎం.ఎల్.ఎ.లు

చండీఘర్, నవంబర్ 22: దేవీలాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తనకు 36మంది శాసనసభ్యులు మద్దతునిస్తున్నారని హర్యానా పరిశ్రమల మంత్రి శ్రీ కె.ఆర్. పునియా తెలిపారు.

సోమవారం శ్రీ పునియా విలేకరులతో మాట్లాడుతూ, స్వతంత్ర శాసనసభ్యులు శ్రీ రావ్‌ధరమ్ పాల్, శ్రీ జైసింగ్ రాణా తనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు.

శ్రీ దేవీలాల్ నిరంకుశత్వానికి, బంధుప్రీతికి నిరసనగా ముగ్గురు మంత్రులు రాజీనామా చేసిన విషయం విదితమే.

జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ వాసుదేవ్ శర్మకూడా శ్రీపునియాకు మద్దతుగా ఇంతకు ముందే రాజీనామా చేశారు.

గ్రీకు ప్రధానిగా జెనోఫాంటస్

ఆథెన్స్, నవంబర్ 22:: ,ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ జెనోఫాంటస్ కోలోనిస్‌ను గ్రీకు నూతన ప్రధానిగా నియమిస్తారు. దేశంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు నేడు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ నియామకం జరుగనున్నది. అసంపూర్ణంగా జరిగిన ఎన్నికల అనంతరం 16 రోజులపాటు తర్జనభర్జనలు జరిగిన తర్వాత ఈ ఒప్పందం కుదిరింది.

దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలైన పాపాలినిక్ సోషలిస్టు మూమెంట్ (పాసోక్), కమ్యూనిస్టుల ఆధీనంలోని వామపక్ష పార్టీల ఫ్రంట్ నాయకులతో ఈ ఒప్పందం కుదిరిందని న్యూడెమోక్రటిక్ పార్టీ (ఎన్.డి.పి.) నాయకుడు జాన్ స్టాంటునోస్ మిట్సోటకిస్ తెలిపారు.

సారా కాంట్రాక్టర్ హత్య

గార్ల-బయ్యారం, నవంబర్ 22: (నవవార్త): బయ్యారం మండలానికి అమలాపురం లైన్స్‌క్లబ్ బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన విచిత్ర వేషధారణ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వివేకానంద కాన్వెంట్ విద్యార్థి యస్. వి. సురేష్.

15 కి.మీ. దూరంలో బలపాల గ్రామానికి చెందిన ఉడుముల రాములు (35) మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పీపుల్స్ గ్రూపు వారు వచ్చి తిమికొనిపోయి గురువారం ఉదయం శవాన్ని గుట్టలమర్య వేశారని రాములుకు సంబంధించినవారు తెలిపారు. గత పదిరోజుల క్రిందట బలపాల చుట్టుప్రక్కల గ్రామాలలోని లంబాడి, గిరిజన ప్రజలు బట్టీ సారాయిని తయారుచేసి అమ్ముచుండగా ఉడుము-రాములు (సారా కాంట్రాక్టర్) దౌర్జన్యం చేసి సారా బట్టీలను పగల కొట్టారని దీనిని దృష్టిలో ఉంచుకొని పీపుల్స్‌గ్రూప్ వారు ఈ హత్య చేసి వుండవచ్చునని అనుమంటున్నారు.

తునిలో విద్యా వైజ్ఞానిక క్రీడోత్సవాలు

తుని, నవంబర్ 22:(నవవార్త) : తుని పురపాలక సంఘం ఆధ్వర్యమున నెహ్రూ శత జయంతి సందర్భంగా అంతర పాఠశాల విద్యావైజ్ఞానిక క్రీడోత్సవాలు మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుని మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ బసవరాజు, పెద్దాపురం ఆర్.డి.ఓ. శ్రీ ఆదినారాయణ విచ్చేశారు.

శ్రీ ఆదినారాయణ ప్రసంగిస్తూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఉత్సాహాన్ని కలిగించిందని కార్యక్రమాలు నిర్వహించిన కమీషనర్ శ్రీ కె. శివప్రసాద్‌ను అభినందించారు.

ఇదే పద్ధతిలో మిగిలిన మున్సిపాలిటీలు కూడా నడవాలని శ్రీ బసవరాజు కోరారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్‌చైర్పర్సన్ శ్రీమతి బొండా రత్నావతి కమీషనర్ శ్రీ కె. శివప్రసాద్‌ని ప్రశంసించారు. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు 7, 10 తరగతుల పరీక్షలలో అత్యధిక మార్కులు పంపాందించిన విద్యార్థులకు, అంతర పాఠశాల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విజేతలకు ఆరోగ్యవంతమైన అందాల బాలబాలికల పోటీలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

ఒక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజం వారు ఇటీవల జాతీయ స్థాయిలో "జాతీయ సమైక్యతలో ఇందిరాగాంధి పాత్ర" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన శ్రీయుతులు యం. ఉమామహేశ్వరరావు (తెలుగు), వి. గౌరీశంకర్ (ఇంగ్లీషు), ఆర్. తిరుమలరావు (హింది).

ధ్యానం పట్టివేత

వెంకటగిరి, నవంబర్ 22: (నవవార్త): నెల్లూరు జిల్లా నుండి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా 119 బస్తాల బియ్యం రవాణా చేయుచున్న లారీని నెల్లూరు జిల్లా వినిపెన్సు అధికారి విత్తూరు జిల్లా చినపాండూరు వద్ద పట్టుకొన్నారు.

కొవ్వూరు కాంగ్రెస్‌అభ్యర్థి ఇంటింటికి తిరిగి ప్రచారంచేస్తున్న సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త లైన్స్ జిల్లా మాజీగవర్నర్ శ్రీకొత్తపల్లి రామారావు ఆయనకు విజయాశీస్సులు అందిస్తున్నప్పటిఫొటో

తునిలో విద్యా వైజ్ఞానిక క్రీడోత్సవాలు

తుని, నవంబర్ 22:(నవవార్త) : తుని పురపాలక సంఘం ఆధ్వర్యమున నెహ్రూ శత జయంతి సందర్భంగా అంతర పాఠశాల విద్యావైజ్ఞానిక క్రీడోత్సవాలు మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుని మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ బసవరాజు, పెద్దాపురం ఆర్.డి.ఓ. శ్రీ ఆదినారాయణ విచ్చేశారు.

శ్రీ ఆదినారాయణ ప్రసంగిస్తూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఉత్సాహాన్ని కలిగించిందని కార్యక్రమాలు నిర్వహించిన కమీషనర్ శ్రీ కె. శివప్రసాద్‌ను అభినందించారు.

ఇదే పద్ధతిలో మిగిలిన మున్సిపాలిటీలు కూడా నడవాలని శ్రీ బసవరాజు కోరారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్‌చైర్పర్సన్ శ్రీమతి బొండా రత్నావతి కమీషనర్ శ్రీ కె. శివప్రసాద్‌ని ప్రశంసించారు. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు 7, 10 తరగతుల పరీక్షలలో అత్యధిక మార్కులు పంపాందించిన విద్యార్థులకు, అంతర పాఠశాల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విజేతలకు ఆరోగ్యవంతమైన అందాల బాలబాలికల పోటీలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

ధ్యానం పట్టివేత

వెంకటగిరి, నవంబర్ 22: (నవవార్త): నెల్లూరు జిల్లా నుండి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా 119 బస

నవంబరు 24న "నాకూ మొగుడు కావాలి!"

కన్నడంలో సూపర్‌డూపర్ హిట్ అయిన "నంజుండ కళ్యాణ"కు తెలుగులో రూపం అయిన "నాకూ మొగుడు కావాలి" నవంబర్ 24న విడుదలవుతుందని సౌదామిని పిక్చర్స్ అధినేత కె.వి.వి. సత్యనారాయణ చెప్పారు.

సినిమా

కన్నడంలో లాగే తెలుగులో కూడా ఈ చిత్రం ఆల్‌టైమ్ రికార్డ్స్ సృష్టిస్తుందన్న నమ్మకం ఉందని కె.వి.వి. అన్నారు. బయ్యర్స్ పోటీలుపడి హక్కులు కొనుకున్న ఈ క్రేజీ చిత్రంలో కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ కుమారుడు రాఘవేంద్ర రాజ్‌కుమార్ హీరోగా మాలశ్రీ నాయికగా నటించింది. మహిళలకోసం విశేషంగా ఆకట్టుకొనే చక్కని కథాంశంతో తయారయిన ఈ చిత్రం సౌండ్స్ క్యాసెట్స్ సేల్స్‌లో రికార్డ్స్ సృష్టిస్తున్నాయి. ఈ చిత్రంలోని అన్ని పాటలూ సూపర్ హిట్ సాంగ్స్‌గా జనాదరణ పొందుతాయి. మాలశ్రీపై చిత్రీకరించిన డ్రింకింగ్ సాంగ్ ఈ చిత్రానికి హైలైట్.

ఈ చిత్రానికి రచన : రాజశ్రీ, సంగీతం : ఉపేంద్రకుమార్, కెమెరా : వి.కె. కన్నన్, ప్రొడక్షన్ : వేగు, నిర్వహణ : పి. వి. రాజు, దర్శకత్వం : ఎం. ఎస్. రాజశేఖర్, నిర్మాత : కె. నాగేశ్వరరావు సమర్పణ : కె. వి. వి. సత్యనారాయణ.

-బి. ఎ. రాజు

సరలక్ష్మి, అన్నపూర్ణ, సుమన్

"ఖైదీ దాదా" కోసం రాధ వానపాట

సుమన్ హీరోగా తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ అందిస్తున్న భారీ చిత్రం "ఖైదీ దాదా" కోసం అందాల రాధతో ఒక వర్షం పాటను చిత్రీకరించారు.

ఇలా మూడు సెట్‌లూనూ ఒక జత సెట్‌ను ప్రత్యేకంగా కర్పగం స్టూడియోలో ఈ పాట చిత్రీకరణ కోసం నేత్రపర్వంగా నిర్మించారు. ఈ సెట్ లో...

హోరు వర్షంలో జోరుగా తారా నృత్యదర్శకత్వంలో అందాల రాధతో....

"తక దిమి తడిగాలిలో నా అందం..
తహ తహలాడిందిరా నీకోసం
ఉరికిపడే ఊపిర్లో ఊసేదో చెప్పాలా
మెరిసపడే కౌగిట్లో ముళ్ళన్నీ విప్పాలా"

అనే వేటూరి పాటను రసరమ్యంగా చిత్రీకరించారు. ఇది చిత్రంలో నాయిక రాధ కలల పాటగా వస్తుంది. ఈ పాటలో మధ్య మధ్యలో సుమన్ కూడా పాల్గొంటారు.

సుమన్- రాధ- వాణిశ్రీ- సత్యనారాయణ- గొల్లపూడి-మురళీమోహన్- సుధాకర్-మాడా-ప్రదీప్‌శక్తి- కోట శ్రీనివాసరావు- బ్రహ్మానందం-శ్రీలక్ష్మి- బేబీ దివ్య- శ్రీనివాస్ ఈ చిత్ర ప్రధాన తారాగణం.

కథ: రాజ్ ఇలంగో, మాటలు: సాయినాథ్, మధు, పాటలు: వేటూరి, సంగీతం: రాజ్-కోటి, కెమెరా: కబీర్‌లాల్, కళ: కె.రామలింగేశ్వరరావు, స్టిల్స్: కె. ప్రభాకర్, సహకార దర్శకులు: అట్టూరి నాగేశ్వరరావు, దేవి సేన రవికుమార్, కూర్పు: నాయిని మహేశ్వరరావు, ప్రొడక్షన్: మల్లి, ఉదయ్, శ్రీనివాస్, స్టంట్స్: రాజు, నృత్యాలు: తార, సహాయదర్శకులు: అలపాటి, నాయుడు.

నిర్వహణ: ఎస్.వి.వి. సత్యనారాయణ, నిర్మాతలు: వి.వి.శేఖర్‌రెడ్డి, శ్రీమతి టి.స్వరూప, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని ప్రసాద్.

-కె. ఉమామహేశ్వరరావు

కాంగ్రెస్ రిగ్గింగ్‌కి పాల్పడింది : రాజేశ్వర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22 : నవనత్‌నగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టికి చెందిన కార్యకర్తలు రిగ్గింగ్‌కి పాల్పడ్డారని, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్‌వారు ఓడిపోతామన్న భయంతో గూండాయిజానికి దిగి, తెలుగుదేశం కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.

తమ పార్టికి చెందిన పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారని కూడా ఆయన చెప్పారు. సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో పోలింగ్ అధికారులే రిగ్గింగ్‌కు ప్రోత్సహిస్తున్నారని శ్రీ రాజేశ్వర్ ఆరోపించారు. రిగ్గింగ్ కోసం ప్రత్యేకంగా కాంగ్రెస్ వారు కరీంనగర్ నుండి గూండాలను పిలుపుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎన్ని చేసినా వారు ఓడిపోవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌వారిని పోలీసులు వేధిస్తున్నారు

జంటనగరాల్లో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అనవసరంగా వేధిస్తూ, పలువురిని అరెస్టు చేయడం గర్హనీయమని ఎన్. ఎస్. యు. ఐ. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ పి. సుధాకరరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు చెందిన వాహనాలను కూడా పోలీసులు అక్రమంగా స్వాధీనపరచుకుంటున్నారని, పోలీస్ స్టేషన్ల వద్ద కాంగ్రెస్ జెండాలను తీసి, తెలుగుదేశం జెండాలను మాత్రం అలాగే ఉంచుతున్నారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా మారటం విచారకరమని, తమ పార్టికి చెందిన కార్యకర్తల నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలను వెంటనే విడిచిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 520 003, Editorial Adviser S. Radhakrishna, Editor G. Sreeramamurthy, (Vijayawada), Phones: Business: 61247, 61248, Editorial: 75667.



విజయవాడ పశ్చిమంలో తేలప్రోలు రాజా హైస్కూలులో బారులుతీరిన ఓటర్లు.

బీహారులో ఏడుగురు మృతి

పాట్నా, నవంబరు 22 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బీహార్‌లో గత నాలుగు రోజులుగా జరిగిన అల్లర్లలో ఒక పోలింగ్ అధికారితో సహా ఏడుగురు మరణించారు.

నలంద నియోజకవర్గంలోని హిరానా పోలింగ్ కేంద్రానికి ఇన్‌ఛార్జి అయిన శ్రీ రమేష్ ప్రసాద్ మంగళవారం రాత్రి విధి నిర్వహణకు వెడుతుండగా గుర్తు తెలియని కొందరు దుండగులు దారికాచి కాల్చి చంపారు.

అదివారంనాడు కదలంగ గ్రామంలో ప్రతిపక్ష వర్గానికి చెందిన కార్యకర్తలు దాడి చేయడంతో బి. జె. పి. కార్యకర్త చనిపోగా, అతని సహచరుడు గాయపడ్డారు. సోమవారంనాడు ముజఫర్‌పూర్‌కు సమీపాన ఒక కాంగ్రెస్ (ఐ) కార్యకర్తను చంపినట్లు తెలిసింది.

ఇది ఇలా ఉండగా ఇక్కడకు వంద కి. మీ. దూరంలోని కుమైత గ్రామంలో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు మంగళవారం రాత్రి నలుగురిని హతమార్చారు.

చనిపోయినవారు జనతాదల్ ఎం. ఎల్. ఏ. శ్రీ కృష్ణచంద్రప్రసాద్ సింగ్ పాలంలో పనిచేసేవారని పోలీసులు తెలిపారు.

పాత కక్షలే ఈ హత్యలకు కారణమని భావిస్తున్నారు.

కాల్పులకు గురైన వ్యక్తి మృతి

బెంగుళూరు, నవంబరు 22 : దుండగుల కాల్పులకు గురై అసుపత్రిలో చికిత్స పొందుతున్న న్యాయవాది వర్ధ మనయ్య మంగళవారం సాయంత్రం మృతి చెందారు.

మంగళవారం ఉదయం, జయనగర్‌నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం. పి. జయరాజ్ కాల్పులకు గురై మరణించిన విషయం తెలిసినదే. ఈ కాల్పుల్లో వర్ధ మనయ్య గాయపడ్డారు.

గాయపడిన జయరాజ్ తమ్ముడు అసుపత్రిలో కోలుకుంటున్నాడని పోలీసులు తెలిపారు.

గురువారం 23-11-89

ఉదయం:
7-00: నుండి 8-45వరకు ఉదయం ప్రసారాలు
9-00: టెలిస్కూల్
12-45: యు.జి.సి.

మధ్యాహ్నం:
1-45: మధ్యాహ్న ప్రసారాలు
4-00: నెహ్రూ పోకీ (సెమీన్)

సాయంత్రం:
5-35: శాస్త్రీయ సంగీతం
6-10: ఉద్యోగ వార్తలు
6-30: కుటుంబ సంక్షేమం
6-45: వ్యవసాయదారుల కార్యక్రమం
7-00: సమర్పిత కార్యక్రమం
7-30: వార్తలు
7-45: అంజుమన్
8-10: సాహిత్య కార్యక్రమం
8.40: హిందీలో వార్తలు
9.00: ముత్రిమ్‌హోజర్
9.30: ఆంగ్లంలో వార్తలు
9-50: నెహ్రూ (పార్లమెంట్ క్వీజ్)
10.20: బాలల పలన చిత్రోత్సవం ముగింపుసభ
11.25: వార్తల్లో ముఖ్యాంశాలు

ఆకాశవాణి గురువారం 23.11.89

ఉదయం:
6.10: భక్తిరంజని
7.00: సూక్తిసుధ
7.15: జానపద సంగీతం
8.30: వి. నాగరత్నం: వీణ
11.40: ఉన్నతపాఠశాలలకి

మధ్యాహ్నం:
12.05: ఎన్. కౌసల్య రామస్వామి: గాత్రకచేరి
12.40: కార్మికుల కార్యక్రమం
1.30: గ్రామలక్ష్మి

సాయంత్రం:
6.25: పల్లెసీమలు
7.15: పంటసీమలు
7.45: కాంతిరేఖలు
8.00: లలిత సంగీతం
8.15: సంస్కృత పరిచయం
9.15: "కిట్స్ ఇండియా ఉద్యమం"
10.00: శ్రీ నేదునూరి కృష్ణమూర్తి: వయోలిన్

దినఫలం

23-11-198గురువారం
గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. కార్తీకమాసం. బ. ఏకాదశి : గురువారం.

1989వ సం. నవంబరు 23, గురువారం. గురు: బ. ఏకాదశి: తె. 5-38, ఉ.ప.: వ. 9-26. వర్జ్యం : సా. 6-53 మొదలు 8-41 వరకు.

1989వ సం. నవంబరు 24, శుక్రవారం. శుక్ర: బ. ద్వాదశి: వ. 24-00, వాస్త: వ. 12-27. వర్జ్యం: రా. 9-29 మొదలు 11-17 వరకు.

మేషం: రాజకీయరంగాన చేసినయత్నం అనుకూలంకాదని గ్రహించ గలుగుతారు, బంధుమిత్ర సహాయం ధనవసతి, యత్న కార్యానుకూలం. గ్రహించండి.

వృషభం: రాజకీయరంగాన మీకు మేలే జరిగిందని గ్రహిస్తారు. ఇష్టబంధు సహాయం, మిత్రసహాయం, అధికారుల సహాయమున్నది, ఆనందదాయకదినం.

మిధునం : రాజకీయమందు దిగులు న్యాయంకాదేమో! అని గ్రహిస్తారు. గురుగ్రహపోషణలు లేని సమయం. చేయు గలగిందిలేదు, బంధుసహాయం ఆశించరాదు.

కర్కాటకం: రాజకీయమందు అనుకూలమున్నది. చేసిన యత్నం సఫలమవుతుంది. 'కష్టేఫలి' అనుట మేలే అని గ్రహిస్తారు, ధనలోపంలేదు.

సింహం: అభివృద్ధికరమైన మార్పులు రానున్నవి. క్రితంవడ్డ కష్టంచాలు. కేతుగ్రహంకూడ అనుకూలుడే అయినాడు. సభాగౌరవం, ప్రయాణమూలక లాభంచేకూరుట సిద్ధమం.

కన్య: దూరప్రయాణాలు మానండి. చేసిన రాజకీయయత్నాలు లాభప్రదం కాకపోవటంకూడ గ్రహించగలరు. ఉద్యోగులకు అభివృద్ధికరమైన దినం.

తుల: మీ రాజకీయ జీవితం మూడు పూలు ఆరుకాయలుగా విస్తరిస్తుంది. ఆదాయవృద్ధి, వ్యాపారలాభం, గ్రహించి, శ్రమించండి.

వృశ్చికం: అభిమానించే వారున్నారు. అయినవారి సంబంధంపై చర్చలు, సుఖశాంతులు, ఆనందం, కుటుంబ గౌరవాభివృద్ధియగాన దినం.

ధనుస్సు: మీ మాటకు యింతాదయుటా గౌరవమనుంటుంది. రాజకీయాలందు మీ ప్రవేశం అనుమానాస్పదం. అనవసర ప్రయత్నానికి దిగినామన బాధపడుతారు.

మకరం: రాజకీయరంగియత్నం సఫలంకాగలదని ఆనందిస్తారు, అంతమాత్రమే సరా? ప్రజాసేవయందు సమగ్రులుకావలె, యత్నకార్యసిద్ధి.

కుంభం: రాజకీయంగా మీరు నాచించిన యత్నం సఫలంకాగలదు. మీ ఆశయం సిద్ధింపనున్నది. 'శని' 'గురు' గ్రహాలు అనుకూలం. ఇంకేం కావాలి?

మీనం: రాజకీయంగాఅనుకూలసమయం. ఉత్తముల సహాయంలాభదాయకం. సుఖశాంతులున్నాయి. అదాయమందు వృద్ధి యున్నది. వ్యాపారమా? సుఖరంగా సాగిపోతోంది, గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

కత్తిపోట్లకు గుజరాత్ మంత్రిబలి

రాజ్‌కోట్, నవంబరు 22: కాంగ్రెసు (ఐ) ఎన్నికల ప్రచార సభ సందర్భంగా మంగళవారం రాత్రి కత్తిపోట్లకు గురై గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వల్లభాయ్ పటేల్ తెల్లవారుఝామున ఐదుగంటలకు రాజ్‌కోట్ సివిల్ ఆస్పత్రిలో చనిపోయారు.

ఇక్కడకు 30 కిలోమీటర్ల దూరంలోగల హిత్యతియానా గ్రామంవద్ద ఈ ఘటన జరిగింది. ఎన్నికల సభలో ప్రసంగాన్ని పూర్తి చేసుకొని కారు ఎక్కబోతుండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కత్తితో పొడిచాడు. రాత్రికి 8-30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఆ తర్వాత దాడిచేసిన అగంతకుడు పారిపోయాడు.

కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడిన మంత్రిని రాజ్‌కోట్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రముఖ సర్జన్ శ్రీ సి.ఎ. ధక్కర్ అత్యవసర ఆపరేషన్ చేశారు. శ్రీ పటేల్ ప్రాణాలు కాపాడేందుకు డాక్టర్లు శత విధాలుగా ప్రయత్నించినా ఫలితంగా లేకపోయింది.

దాడి చేసిన వ్యక్తికి సంబంధించి పోలీసులు కొంత సమాచారం సేకరించి అతనిని పట్టుకునేందుకు వలవన్నినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ రామచౌదరి అన్నారు. ఈ ఘటన అనంతరం జిల్లాలో శాంతి, భద్రతలుకాపాడేందుకు సకల చర్యలను తీసుకుంటున్నట్లు రాజ్‌కోట్ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. యన్. భట్టాచార్య చెప్పారు.

శ్రీ వల్లభాయ్‌పటేల్ రైతుల నాయకునిగా పేరు సంపాదించారు. సహకార ఉద్యమంలో మంచికార్యకర్తగా వున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఆయన తుది శ్వాసవదిలే సమయంలో భార్య శ్రీమతి సుశీల భార్యా, కుమార్తె జయశ్రీలు అస్పత్రిలోనే వున్నారు.

ముఖ్యమంత్రి ఖండన

ఈ ఘటనను గుజరాత్ ముఖ్యమంత్రి అమర్‌సింగ్ చౌదరి, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ ప్రబోధ్ రావల్‌లు ఖండించారు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల నిమిత్తం శాంతికి విఘాతం కల్పించాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని వారు అన్నారు.

ఈ హింసాయుత ఘటనలను ఒక పథకం ప్రకారం దుర్బుద్ధితో ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నాయని శ్రీ చౌదరి రావల్‌లు విమర్శించారు.

ఇంతకుముందు బరోడాకు చెందిన కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ రంజిత్ సింగ్ గైక్వాడ్‌పై దాడి జరిగిందని వారు తమ ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికలలో గెలుపొందేందుకు ఈ హింసాయుత పద్ధతులకు ప్రతిపక్షాలు పాల్పడుతున్నాయని వారు అన్నారు.

కాగా జనతాదల్ అధ్యక్షులు శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ఒక ప్రకటన చేస్తూ బరోడా హింసాయుత ఘటనలకు నగర పోలీసు కమీషనర్ బాధ్యత వహించాలని, ఇది పథకం ప్రకారం జరిగిందని ఆరోపించారు.

కాంగ్రెస్‌కార్యకర్తను కొట్టిచంపారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22: రాజీవ్‌గాంధీ జిందాబాద్ అని నినాదాలుచేసిన పాపానికి తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ వారు కొట్టి చంపారని మాజీ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ఆరోపించారు.

ముఖ్యమంత్రి శ్రీరామారావు విన్న తాండూరులో జరిపిన సభకు తెలుగుదేశం పార్టీ వారు లారీలో మనుషులను తీసుకొని పోతున్నప్పుడు 'జీపన్‌గి' గ్రామంవద్ద ఏశప్ప అనే కాంగ్రెస్ కార్యకర్త ఈ నినాదాలు చేస్తే కార్యకర్తలు దిగి అతనిని చితకబాదారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నలుగురైదుగురు కలిసి ఏశప్పను కొట్టారని, ఆ దెబ్బల వల్ల అతడు ఈరోజు చనిపోయాడని ఆయన చెప్పారు.

ఏశప్ప వయస్సు 25 సంవత్సరాలని సంవత్సరం క్రింద పెళ్లయిందని ఓడిపోతామనే భయంతో తెలుగుదేశం వారు ఇటువంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

తుఫాను బాధితులకు "ఇంద్రుడు- చంద్రుడు" ఉడతాభక్తి

24-11-89వ తేదీన "ఇంద్రుడు- చంద్రుడు" ఉదయం ఆటకు వసూలైన కలెక్షనంతటినీ యిటీవల ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తుఫాను బాధితులకు సురేష్ ప్రొడక్షన్ సంస్థ విరాళంగా ప్రకటిస్తోంది.



*అన్నపూర్ణ వి.సి.-విజయవాడ *రేష్మమహల్ వి.సి.-విజయవాడ *రామకృష్ణ-మచిలిపట్నం *శరత్-గుడివాడ *అంబికా (70 ఎం.ఎం.) విజయవాడ *విజయలక్ష్మి వి.సి.-భీమవరం * వెంకటేశ్వర-తణుకు *రేంగి చిత్రమందిర్-తాడేపల్లిగూడెం *వెంకటకృష్ణ-గుంటూరు *స్వామి-గుంటూరు *స్వరాజ్-చీరాల * బి.వి.ఎన్ మహల్-ఒంగోలు *సురేష్‌మహల్-చీరాల *శ్రీనివాస-ఖమ్మం *నాగదేవి వి.సి.-రాజమండ్రి *రంభ వి.సి.- రాజమండ్రి *తిరుమల వి.సి.-కాకినాడ *పద్మప్రియ వి.సి.-కాకినాడ *శరత్ వి.సి.-వైజాగ్ *చిత్రాలయ-వైజాగ్ (మధ్యాహ్నం ఆటలు) లక్ష్మీనరసింహ-104 విరియా *శ్రీకన్య-గాజువాక *కృష్ణ సినిమా- విజయనగరం *రంజని-విజయనగరం (మధ్యాహ్నం ఆటలు) *రామలక్ష్మణ్- శ్రీకాకుళం *?-శ్రీకాకుళం *?-అనకాపల్లి *శ్రీనివాస-ఖమ్మం *రామ్‌రాజ్-తిరుపతి *రామకృష్ణ-తిరుపతి *రాజరాజేశ్వరి-బల్లారి *శ్రీనివాస్-చిత్తూరు *అర్చన (70 ఎం.ఎం.)-నెల్లూరు.